ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com    WWW.VAARTHA.COM    విజయవాడ    : fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-3-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 42 పేజీలు: 10+4 వెల: 6.50

పార్టీ అంగీకరిస్తే రాజ్యసభకు వెళతా: యనమల 2లో

కక్ష్యలో క్షేమంగా స్పేడెక్స్ ఉపగ్రహాలు 5లో





## ఏప్రిల్ 15 లేదా 20న

# నవనగర నిర్మాణం

### శంకుస్థాపనకు హాజరుకానున్న ప్రధాని మోడీ

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల్ని మిషన్ మోడ్ లో చేపట్టేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. సాంకేతిక అవాంతరాల అనంతరం ఇటీవలే టెండర్లను తెరిచిన ప్రభుత్వం వాటిని దక్కించుకున్న కాంట్రాక్టు ఏజెన్సీలకు లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ చేయనుంది. ఈ నెల 17వ తేదీన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఈ పనులు చేపట్టేందుకు ఆమోదం ఇచ్చిన అనంతరం ఆయా కాంట్రాక్టు ఏజెన్సీలకు లెటర్ >>2

## 'సూర్యఘర్'లో బిసిలకు

# అదనపు రాయితీ



### సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేస్తే రూ.20 వేల అదనపు సబ్సిడీ

### పిఎం కుసుమ్ కింద 4 లక్షల పంపుసెట్లు

### రాష్ట్రంలో 5వేల ఇవి స్టేషన్లు

### 160 గిగావాట్ల గ్రీన్‌ఎనర్జీ లక్ష్యం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు కేంద్రం ఇచ్చే రాయితీకి అదనంగా రూ.20 వేలు సబ్సిడీ రూపంలో అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు"ఎక్స్" వేదికగా ప్రకటించారు. 2 కిలో వాట్ల సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుకు రూ.1.20 లక్షలు వరకు ఖర్చవుతుండగా కేంద్ర ప్రభుత్వం రూ.60 వేలు రాయితీగా అందిస్తుంది. అయితే బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మరో రూ.20 వేలు అదనంగా రాయితీ అందించనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. దీని ప్రకారం 2 కిలో వాట్ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రాష్ట్రం కూడా ఇచ్చే రాయితీతో కలిపి రూ.80 వేల వరకు సబ్సిడీ అందుతుంది. బీసీ వర్గాలకు అండగా ఉండాలనే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ, హైడల్, రెన్యూవబుల్, బ్యాటరీ విద్యుత్ వినియోగించుకునేందుకు కసరత్తు చేస్తున్నాం. కరెంట్‌ను ఇళ్లు, పరిశ్రమలు, వాహనాలకు వాడుతున్నాం. సస్టెయినబుల్ ఎకానమీ ఉండాలంటే గ్రీన్ ఎనర్జీ వినియోగం తప్ప మరో మార్గం లేదు. రాబోయే రోజుల్లో విమానాలు, ఓడలు కూడా గ్రీన్ ఎనర్జీతో నడిచేలా రాబోతున్నాయి. ఎనర్జీని ఎగుమతికి ఉపయోగించుకోబోతున్నాం. 500 గిగా వాట్లు గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేస్తామని ప్రధాని మోదీ అన్నారు అందులో మనం 160 గిగావాట్లు టార్గెట్ పెట్టుకున్నాం. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన్ కింద ప్రతి ఒక్కరి ఇంట్లో కరెంట్ ఉత్పత్తి చేసుకోవచ్చు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సూర్యఘర్ కింద 2 కిలో వాట్‌ల విద్యుత్ ఉత్పత్తికి రాయితీ అందిస్తాం. ఎమ్మెల్యేలు కూడా బాధ్యత తీసుకోవాలి. ఒక్కో నియోజకవర్గానికి 10 వేల ఇండ్లపై సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసే బాధ్యత తీసుకోవాలి. ఉదాహరణకు 240 యూనిట్లు సూర్యఘన్ ద్వారా ఉత్పత్తి చేస్తే, అందులో 100 యూనిట్లు వినియోగదారులు వాడుకుంటే మరో 140 యూనిట్లు వారి వద్ద ఉంటుంది. 9 ఏళ్ల పేబ్యాక్ పీరియడ్ అయిన తర్వాత సోలార్ రూఫ్‌టాప్ నుంచి గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం వస్తుంది. ఉదాహరణకు 140యూనిట్లు గ్రిడ్‌కు విక్రయిస్తే ఒక్కో కుటుంబానికి రూ.300ఆదాయం వస్తుంది. నిర్వహణకు కూడా ఏజెన్సీని పెడతాం. 3కిలో వాట్స్‌కు రూ.78 వేలు సబ్సీడీ వస్తుంది. మిగతా 70 వేలకు అవసరమైతే పెట్టుబడి ప్రభుత్వమే పెడుతుంది, లేదంటే బ్యాంకు ద్వారా రుణం అందిస్తాం.ఈ పథకం ద్వారా 1,559 మెగా వాట్ల ఉత్పత్తికి ఆస్కారం ఉంది. రూ.8,937కోట్లు ఖర్చు అయ్యే ఈ ప్రాజెక్టులో కేంద్రం రూ.4,663కోట్లు, రాష్ట్రం >>2



## ఉచిత గ్యాస్‌కు కీలక సూచనలు

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో దీపం-2పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ ఇప్పటికీ తీసుకోని వారికి పౌరసరఫరాలశాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ కీలక సూచనలు చేశారు. ఈ నెలాఖరులోగా మొదటి సిలిండర్ను బుక్ చేసుకోవాలని, లేదంటే మూడు సిలిండర్లలో మొదటికి కోల్పోతారని తెలిపారు. ఏప్రిల్ నుంచి రెండో సిలిండర్ బుకింగ్లు ప్రారంభం అవుతాయని చెప్పారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 97లక్షల మంది లబ్ధిదారులు ఉచిత గ్యాస్ బుక్ చేసుకున్నట్లు వెల్లడించారు. దీపం2 పథకంకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు పాటించి తీరాలన్నారు.



తెరలో

## చిరంజీవికి యుకె ప్రతిష్టాత్మక అవార్డు

# జనంలోకి వెళ్లండి

### ప్రభుత్వ పథకాలు, లక్ష్యాల గురించి ప్రజలకు వివరించండి

### వైఎస్సార్సీ నేతలతో సంబంధాలొద్దు

### త్వరలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ

### ఇన్‌ఛార్జి మంత్రులు వారి జిల్లాలపై ఫోకస్ పెట్టాలి

### టిడిపి శ్రేణులకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశాలను,లక్ష్యాలను,సంక్షేమ పథకాలను ప్రజల్లో బలీయంగా తీసుకుని వెళ్ళాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు.పార్టీ ఆలోచనా విధానాలకు అనుగుణంగా ప్రజాప్రతినిధులు,మంత్రులు పనిచేయాలన్నారు.ఈ విషయంలో నిర్లక్ష్యం సరికాదన్నారు. తెలుగుదేశం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని అన్నా రు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కోఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలని అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని.. పర్యటనల సంఖ్య పెరగాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని సూచించారు. ఏ స్థాయిలో కూడా వైకాంగ్రెస్‌పార్టీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని చెప్పారు. తాను ఈ విషయాన్ని చెబితే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వవద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని తేల్చి చెప్పారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరని అన్నారు. వైసీపీ వారిని దరిచేరనివ్వద్దని చెప్పారు. నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నామని అన్నారు. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదువుల కోసం అందించాలని కోరారు. నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నామని అన్నారు. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదువుల కోసం అందించాలని కోరారు. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తామని మాటిచ్చారు. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమిస్తామని తెలిపారు. నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి, అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. అంతమాత్రం చేత పదవుల్లోకి తీసుకున్నట్లు కాదన్నారు. రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తాం. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలి అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఎన్డీఏ కూటమి పక్షాలన్ని సమన్వయంతో ఉండాలన్నారు.వైఎస్ జగన్,వైకాంగ్రెస్‌పార్టీ నేతలు,కార్యకర్తలు ప్రభుత్వంపై చేసే దుష్ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టాలన్నారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో పర్యటనల సంఖ్య పెంచాలని ఆదేశించారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. ఇన్ఛార్జ్ మంత్రులు జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కోఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మం >>2

## నేటి నుంచి ఒంటి పూట బడులు

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పాఠశాలలకు ఈ నెల 15నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నారు. ఉదయం 7:45 గంటల నుంచి 12:30 గంటల వరకు విద్యాసంస్థలు కొనసాగుతాయి. పదోతరగతి పరీక్ష కేంద్రాలున్న బడుల్లో మధ్యాహ్నం 1:15 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారికోసం ప్రత్యేక తరగతులు ఉంటాయని అధికారులు వెల్లడించారు. ఒంటిపూట బడుల ఆదేశాలను అన్ని పాఠశాలలు పాటించాలని విద్యాశాఖ ఆదేశించింది.వేసవి దృష్ట్యా ప్రతిపాఠశాల వద్ద మంచినీరు అందుబాటులో ఉంచాలని సూచన చేసింది.విధిగా ఆకోగ్య కార్యకర్తలు పాఠశాలలను తనిఖీ చేయాలని కోరింది. మరోవైపు ఫిబ్రవరి మొదటి >>2

## బహుభాషా విధానమే దేశానికి మంచిది..





### జనసేన జన్మస్థలం తెలంగాణ, కర్మస్థలం ఆంధ్ర: డి.సిఎం పవన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,మార్చి 14 ప్రభాతవార్త:** గుండె ధైర్యమే కవచంగా ధరించిన వాడిని కనుక అన్నీ ఒక్కడినే అయి 2014లో జనసేన పార్టీని స్థాపించానని, జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం పిఠాపురం మండలం చిత్రాడ గ్రామ సమీపంలో ఉన్న ఎస్వీ వెంచర్ లో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 2018లో పోరాట యాత్ర చేసా,ఓటమి భయం లేదు కాబట్టే 2019లో పోటీ చేశానన్నారు.ఎన్నికల్లో ఓడినప్పటికి అడుగు ముందుకే వేసానని,పార్టీ నిలదొక్కుకోవడమే కాకుండా నాలుగు దశాబ్దాల తేదేపా పార్టీని కూడా నిలబెట్టడం జరిగిందన్నారు.జనసేన 2019లో ఓడినప్పుడు జబ్బలు చరిచి, మీసాలు మెలేసి, తొడలు >>2

## కాంగ్రెస్ ఎమ్మెల్యేపై ఆగంతకుల కాల్పులు

**సిమ్లా, మార్చి 14:** కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేపై గుర్తుతెలీని వ్యక్తులు కాల్పులుజరిపారు. ఈసంఘటనలో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించి ప్రస్తుతం చికిత్స చేస్తున్నారు. నిందితులను గుర్తించి అరెస్టుచేసే క్రమంలో పోలీసులు గాలింపు చర్యలు >>2

# వైఎస్సార్సీకి భారీ షాక్

### రాయదుర్గంలో 29మంది ప్రజాప్రతినిధులు రాజీనామా

### మెట్టు గోవిందరెడ్డి వైఖరిపై పలువురి వ్యతిరేకత

**రాయదుర్గం, మార్చి 14 ప్రభాతవార్త:** రాయదుర్గం వైయస్ఆర్‌సిపి పార్టీకి భారీ షాక్ తగిలింది. ఏకంగా 29మంది ప్రజా ప్రతినిధులతోపాటు మండల నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నట్లు ప్రక టించారు. అందులో 12మంది రాయదుర్గం మున్సిపాలిటి కౌన్సిలర్లు, హీరేహాళ్, బొమ్మనహాళ్ మండలాల్లో వైసీపీ పార్టీకి చెందిన 15మంది సర్పంచులు, ఇద్దరు ఎంపిటిసిలు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం రాయదుర్గం పట్టణంలో ఓ నాయకుడి ఇంట్లో విలేఖర్ల సమావేశం నిర్వహించి తమ ఆవేదన రాజీనామాకు దారితీసిన కారాణాలపై వివరించారు. ఈ సందర్భంగా మాజీ మండలాధ్యక్షుడు వన్నూరుస్వామి మాట్లాడుతూ 2009' నుండి ఇప్పటి వరకు పార్టీనే ప్రాణంగా పార్టీ అభివృద్ధి కోసం పనిచేశామని, అయితే ఏమి కారణాలు లేకుండా సస్పెండ్ చేసినట్లు ఓ పత్రికలో రావడం దురదృష్టకరమన్నారు. 2024 ఎన్నికల్లో మెట్టు అసమర్థతతోనే భారీ మెజార్టీతో ఓడిపోయినట్లు అన్నారు. ప్రస్తుతం రాజీనామా చేస్తున్న ప్రజాప్రతినిధులంతా నిజమైనకార్యకర్తలేనని, మెట్టుకి భజన చేస్తున్నవారంతా అసలైన వైసీపీ కార్యకర్తలు కాదన్నారు. 2019లో మెట్టు గోవిందరెడ్డి టిడిపి నుండి వైసిపిలోకి వచ్చి ఏనాడు పార్టీ కోసం పనిచేసింది లేదన్నారు. మెట్టును తొలగిస్తేనే పార్టీకి భవిష్యత్తు అని అన్నారు. తాము వైసీపీ పార్టీకి వ్యతిరేకం కాదని, ఎప్పుడు జగన్ వెంటే ఉంటామని, అయితే రాయదుర్గంలో సమన్వయకర్తగాఉన్న మెట్టు గోవిందరెడ్డిని తప్పిం >>2



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్సీ నాయకులు

## ఘోర ప్రమాదం

# రెండు లారీలు ఢీ

### ఇద్దరు డ్రైవర్లు మృతి

### ఒకరికి తీవ్ర గాయాలు



**మదనపల్లెక్రైమ్, మార్చి 14 ప్రభాతవార్త:** కురబలకోట మండలంలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు లారీ డ్రైవర్లు మృతి చెందగా, ఓ లారీ యజమాని తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాదకర సంఘటన కురబలకోట మండలం తానా మిట్ట వద్ద చోటు చేసుకుంది. ప్రమాద స్థలిలో డ్రైవర్లు ఇద్దరు వాహనాల్లో ఇరుక్కుపోవడంతో అతి కష్టం మీద వెలికి తీశారు. డి.ఎస్.పి కొండయ్య నాయుడు, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించి జెసిబీల సాయంతో మృతదేహాలను వెలికి తీయించారు. సీఐ సత్య నారాయణ తెలిపిన వివరాల మేరకు రాయచోటి పట్టణం, పెట్రోల్ బంకు వీధిలో ఉన్న అమీర్ భాష కుమారుడు సయ్యద్ హుస్సేన్ (27) గాలీవీడు కు చెందిన నాగేశ్వర్ రావు(43) లారీకి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. డ్రైవర్, ఓనర్ ఇద్దరూ కలిసి గ్రానైట్‌లోడ్‌తో బెంగళూరు నుంచి రాజమం >>2

# 'నోఫ్లయింగ్‌జోన్'కు ఏవీ ఆదేశాలు?



### తిరుమలేశుని ఆలయంమీదుగా ఇంకా వెళుతున్న విమానాలు

### కేంద్రమంత్రికి రాసిన లేఖకు స్పందన కరవు

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: తిరుమలక్షేత్రంపై విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లు ఎరగడాన్ని నిషేధిస్తూ తీసుకోవాల్సిన ఆదేశాలపై కేంద్రవిమానయానశాఖ,టిటిడి ప్రేక్షకపాత్ర వహిస్తున్నాయని ఆలయ అర్చకులు, భక్తులు ఆగ్రహం వెలిబుస్తున్నారు. ఎంతో పవిత్రమైన ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆలయంపై వైఖానస ఆగమం ప్రకారం ఎటువంటి విమానాలు రాకపోకలు సాగించకూడదు. అలాంటిది ఈ మధ్యకాలంలో వరుసగా విమానాలు ఆలయం మీదుగానే ప్రయాణిస్తున్నా కనీసం పట్టించుకునే వారేగానీ?రేణిగుంట విమానాశ్రయ ఏటిసి అధికారులుగానీ టిటిడి ప్రశ్నిస్తున్న సందర్భాలు లేవని భక్తుల్లో అసహనం వ్యక్తమవుతోంది. పదేపదే తిరుమలేశుని ఆలయంపై విమానాలు, హెలికాప్టర్లు వెళుతూ అపచారం చేస్తున్నారనేది ఆలయ అర్చకుల ఆవేదన. ప్రపంచప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మికసంస్థ,పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం భద్రత, పవిత్రతను కాపాడటంలో హిందూ సంఘాలు, కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అనేక రకాల చర్యలు తీసుకుంటోంది. ఇదే సమయంలో ఆలయంపై విమానాలు ప్రయాణించడం మరీ ఎక్కువైపోయాయి. తిరుమలను నోఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలనే డిమాండ్ నాలుగైదుదశాబ్దాలుగా ఉంది. గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం, పాలకమండలి పెద్దలు కూడా ఆలయంపై విమానాల రాకపోకల గురించి పట్టించుకోలేదు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంనుండి ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీకాకుళం జిల్లా ఎంపి కింజరపు రామ్మోహన్‌నాయుడు కేంద్రవిమానయానశాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో తిరుమల ఆలయంపై విమానాలు ప్రయాణించకుండా, నోఫ్లయింగ్ జోన్‌గా ఆదేశాలివ్వాలని ప్రస్తుత టిటిడి పాలకమండలి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు ప్రత్యేకంగా లేఖ కూడా రాశారు. ఈ లేఖకు స్పందనగా కేంద్రమంత్రి నుండి సానుకూలంగా సమాధానం వచ్చినా ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. తిరుమలను నోఫ్లయింగ్ జోన్‌గా చేయడమే తొలిప్రాధాన్యత అం శంగా టిటిడి ఆలయవర్గాలు చెబుతున్నాయి. తిరుపతి >>2



శుక్రవారం న్యూఢిల్లీలో హోలీవేడుకల్లో పాల్గొన్న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

## ఏప్రిల్ 15 లేదా 20న నవనగర నిర్మాణం

>> ఆఫ్ ఇంటెంట్‌లను జారీ చేయనున్నారు. రూ. 37,702 కోట్ల విలువైన టెండర్లను తెరిచిన ప్రభుత్వం ఆయా కాంట్రాక్టు సంస్థలకు ఎల్‌ఓఏను జారీ చేయనుంది. రాజధాని అమరావతిలో నవనగరాల నిర్మాణాలను చేపట్టేందుకు ప్రధాని నరేంద్రమోదీ కూడా రాష్ట్రానికి రానున్నారు. ఏప్రిల్ 15 లేదా 20 తేదీన ప్రధాని మోదీ చేతుల మీదుగా నవనగరాల నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టే అవకాశముంది. 2024 డిసెంబరు 15వ నుంచి టెండర్ల ప్రక్రియను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం పనుల్ని కూడా ఈ నెల 20 నుంచి ప్రారంభించనుంది. 2019 వరకూ దాదాపు సగానికి పైగా పూర్తైన వివిధ నివాస భవనాలతో పాటు రాజధాని పరిధిలో రహదారులు, డక్టులు, వరదనీటి కాలువలు, సీవరేజ్ డ్రైయిన్స్, రహదారికి ఇరువైపులా సైకిలింగ్ ట్రాక్‌లు, ఎల్పీఎస్ లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన, రాజధాని నగరంలో ప్రధాన ట్రంక్ రోడ్లను పూర్తి చేసేలా 9 కాంట్రాక్టు సంస్థలు టెండర్లు దక్కించు కున్నాయి. కేబినెట్ ఆమోదం అనంతరం ఆయా కాంట్రాక్టు సంస్థలకు వర్క్ ఆర్డర్లు జారీ చేయనున్నారు. రాజధానిలో దాదాపు 85 శాతం పూర్తైన అఖిల భారత సర్వీసు అధికారుల నివాసాలకు సంబంధించి మిగిలిన 15 శాతం పనులు, గెజిటెడ్ అధికారుల గృహ నిర్మాణాలు, ప్రీమియం రెసిడెన్షియల్ ప్రాజెక్టు హ్యాపీనెస్ట్‌ను కూడా పూర్తి చేసేందుకు నాగార్జునా కన్‌స్ట్రక్షన్స్ సంస్థ కాంట్రాక్టు దక్కిం చుకుంది.రాజధాని ప్రాంతంలో చేపడుతున్న గృహ నిర్మాణ ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం గతంతో పోలిస్తే దాదాపు రూ.1132 కోట్ల రూపాయలు మేర పెరిగింది. డిసెంబరు 15 తర్వాత మొత్తం 73 పనులకు గానూ రూ.48,012 కోట్లతో సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలియచేసింది. ప్రస్తుతం తెరిచిన టెండర్ల మేరకు పనుల విలువ రూ.37,702కోట్లుగా తేలింది. ఇందులో సీఆర్డీఏ చేపడుతున్న 22 పనుల విలువ రూ.22,607 కోట్లు, అలాగే అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏడీసీ చేపడుతున్న 37 పనుల విలువ రూ.15,081 కోట్లకు ప్రస్తుతం ఆమోదం ఇచ్చారు. త్వరలోనే రూ.16,871 విలువైన 19 పనులకు కూడా త్వరలోనే ఆమోదం ఇవ్వనున్నారు. మొత్తంగా అమరావతి రాజధాని పరిధిలో తొలిదశలో మౌలికమైన సదుపాయాల కల్పన కోసం రూ.64,721 కోట్లు ఖర్చు చేయనున్నారు. నాన్ గెజిటెడ్ అధికారుల గృహ నిర్మాణ ప్రాజెక్టును ఎల్ అండ్ టీ సంస్థ దక్కించుకుంది. రూ.1872 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టును రెండు ప్యాకేజీలుగా విడగొట్టి అప్పగించారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నిధులతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును హైరైస్ కేటగిరీ కింద రెండు ప్యాకేజీలుగా విభజించి ఎల్ అండ్ టీ సంస్థ టెండర్లు దక్కించుకుంది. మరోవైపు సీనియర్ ఐఎఎస్ అధికారులకు సంబంధించిన బంగ్లాలను నిర్మించే ప్రాజెక్టును కెఎంవీ సంస్థకు, న్యాయమూర్తులు, మంత్రులకు సంబంధించిన బంగ్లాల నిర్మాణం ప్రాజెక్టును బీఎస్ఆర్ ఇన్ఫ్రా ఎంపికైంది. వీటి నిర్మాణాన్ని 9 నెలల్లోగా పూర్తి చేయాలని సీఆర్డీఏ గడువు విధించింది.

## 'నోఫ్లయింగ్‌జోన్'కు ఏవీ ఆదేశాలు?

>> యాత్రాస్థలం కూడా కావడంతో ప్రస్తుతం రోజుకు 20వరకు విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అంతర్జాతీయ విమానాశ్రయంగా కూడా హోదా ఉండటంతో దేశంలోని ఢిల్లీ, హైదరాబాద్, విశాఖపట్నం,విజయవాడ, బెంగ ళూరువంటినగరాలనుండి విమానాలు వస్తున్నాయి.

**ఆలయంమీదుగానే ఎందుకు వెళ్ళాలి!:** సాక్షాత్తు వైకుంఠంలో శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించారని, వైఖానస ఆగమోక్తం ప్రకారం ఆలయం మీదుగా ఎలాంటి విమానాలు, హెలికాప్టర్లుగానీ ప్రయాణించరాదని శాస్త్రాల కథనం. గతంలో ఎన్నడూ లేనివిధంగా గత ఏడాది కాలంగా తిరుమలమీదూగా వెళుతున్న విమానాలు ఎక్కువయ్యాయి. ఏడుకొండల వేంకటేశ్వరుడు విమానవేంకటేశ్వరుడుగా ఆనందనిలయంపై కొలువై ఉన్నాడు. ఆగమనిబంధనల మేరకు ఆలయంపై విమానాలు వెళ్ళరాదు.అయితే నిబంధనలకు విరుద్దంగా రాకపోకలు సాగిస్తుండటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల ఆలయం కాబట్టి విమానాలు, హెలికాప్టర్లువెళ్లకుండా చూడాలనేది భక్తుల అభిప్రాయం. ఇదిలా ఉండగా గురువారం ఒక్క రోజే ఆలయంమీదుగా ఎనిమిదివరకు విమానాలు ప్రయాణించడం భక్తుల్లో మరింత ఆవేదనకు గురిచేసింది. తిరుమల ఆలయ పవిత్రత, పుణ్యక్షేత్రం ప్రాధాన్యత దృష్ట్యా తిరుమలను నోఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలనేది ఇప్పుడు అన్ని వర్గాల్లోనూ వ్యక్తమవుతున్న డిమాండ్. ఆ దిశగా టిటిడి పాలకమండలి పెద్దలు, టిటిడి అధికారులు మరింత చొరవతీసుకుని కేంద్ర విమానయానశాఖ, హోంశాఖతో సంప్రదించి చర్యలు తీసుకోవాల్సి ఉందని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే రేణిగుంట విమానాశ్రయం ఏటిసి అధికారులు, నావిగేషన్ అధికారులు విమానాల పైలెట్లకు దిశినిర్ధేశం చేసి ఆలయం మీదుగా విమానాలు నడపకుండా చూడాల్సిన అవసరం కూడా ఉంది.

## బహుభాషా విధానమే దేశానికి మంచిది..

>>కొట్టారని,ఆడపడుచులను అవమా నించారని,ప్రజల్ని నిరంతరం హింసించారన్నారు. జన సైనికులు,వీర మహిళలు అందరూ ఇదేమి న్యాయమని అడిగితే గొంతు ఎత్తితే అందరి పైన కేసులు పెట్టి, జైల్లో నిర్బంధించారన్నారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని అక్రమ కేసుల్లో బంధించారని,వారి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను సీనియర్ నాయకులు రోడ్డుమీదకు రావాలంటేనే భయపడేలా చేశారన్నారు.ఈ ఎన్నికల్లో అసెంబ్లీ గేటును కూడా తాకలేవు అని మనల్ని చాలెంజ్ చేసినవారికి సరైన సమాధానం చెప్పడం జరిగిందన్నారు.ఆంధ్రప్రదేశ్ లోని అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్లో రెండు ఎంపీ సీట్లతో అడుగుపెట్టామని,వంద శాతం స్ట్రైక్ రేట్ తో విజయం సాధించి,కూటమిలో కీలకమైయ్యామన్నారు.జనసేన జన్మస్థలం తెలంగాణ అయితే, కర్మస్థలం ఆంధ్ర అయిందన్నారు.2024 ఎన్నికలో ప్రజలు దాష్టీక ప్రభుత్వాన్ని దించి,కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు.జనసేన వీర మహిళలు, ఆడపడుచుల పోరాట స్ఫూర్తిని మర్చిపోలేనని, వారికి రుణపడి ఉంటానన్నారు.ఆవిర్భావ దినోత్సవం, హోలీ రోజున రావడం యాదృచ్ఛికం కాదని ,భగవత్ నిర్ణయమాన్నారు.ఎన్డీఏ కూటమి కోసం ప్రచారం చేశానని, తాను ప్రచారం చేసిన 95 శాతం సీట్లు గెలిచానన్నారు.దేశంలో తమిళ నాడు, కర్ణాటక,మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వచ్చిన జనసైనికులకు అభిమానులకు వారి వారి ప్రాంతీయ భాషలో నమస్కారాలు కూడా తెలిపారు.బహుభాషే భారతదేశానికి మంచిదన్నారు.సుమారు 450 మంది జన సైనికులు సిద్ధాంతాలను ప్రాణాలు కోల్పోయారని, సినిమాల కోసం సభలో మాట్లాడకూడదన్నారు.తన మాట విననందుకే 150 సీట్లున్న పార్టీ పోయిందని, చమత్కరించా రు.అందరు తనను గుండెల్లో పెట్టుకున్నారని, జనసైనికులకు మించిన కుటుంబం తనకి లేదన్నారు. తాను రాజకీయాల్లోకి వెళ్ళడం తల్లిదండ్రులకు పెద్దగా నచ్చలేదన్నారు.సినిమాలను దృష్టిలో పెట్టుకుని ఎదగలేదని, సమాజాన్ని దేశాన్ని దృష్టిలో పెట్టుకొని ఎదిగానని సినిమా ఒక ఉపకరణం మాత్రమే అన్నారు.2006లో పుస్తకాల చదువుతూ వాటి మధ్యలో తన సినిమాలో చేశానని, అందుకే బహుశా తన సినిమాలు నచ్చలేక ఉండొచ్చని అన్నారు.2006లో బహుజన సిద్ధాంతాల కోసం అంబేద్కర్ ఆశయాల కోసం ఆలోచించే ప్రస్తుత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతిరాముడు రాజకీయాల్లోకి రావాలని కోరారన్నారు. ఆయనను పవన్ శాలువతో సత్కరించారు.తొలిత పారిశుధ్య కార్మికుల్ని సన్మానించి అనంతరం సభ ప్రారంభిద్దామానుకున్నారు. సంఖ్య ఎక్కువగా ఉండడంతో ఇప్పుడు సాధ్యం కాలేదన్నారు.ఎమ్మెల్సీ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ప్రతి పారిశుధ్య కార్మికుడిని సన్మానించాలన్నారు. .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేపై ఆగంతకుల కాల్పులు

>> ముమ్మరంచేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో ఈసంఘటన జరిగింది. శుక్రవారం మధానయహ్నం కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే బాంబర్‌ఠాకూర్ నివాసప్రాంగణంలో కూర్చుని ఉన్న సమయంలోస ఆయుధులైన నలుగురు వ్యక్తులు కాంగ్రెస్‌నేత ఠాకూర్‌నివాసంలోకి చొరబడ్డారు. ఆయనతోపాటు వ్యక్తిగత భద్రతా సిబ్బందిపై 12 రౌండ్లు కాల్పులుజరిపారు. ఆ తర్వాత అక్కడినుంచి పారిపోయారు. కాలికి బుల్లెట్ గాయమైన ఠాకూర్‌ను సిమ్లాలోని ఐజిఎంసికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్‌వీందర్‌సింగ్ సుఖు ఈ కాల్పుల సంఘటనపై స్పందించారు. గాయపడిన మాజీ ఎమ్మెల్యే బాంబర్‌ఠాకూర్‌తోమాట్లాడినట్లు చెప్పారు. ఆయనకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. కాల్పులుజరిపిన నిందితులను అరెస్టుచేసేందుకు చర్యలుచేపట్టాలనిపోలీస్‌లకు ఆదేశాలిచ్చారు. పోలీసులు సంఘటనాస్థలానికిచేరుకుని కేసునమోదుచేసినట్లుచెప్పారు. ఎమ్మెల్యే ఠాకూర్ అధికార నివాసప్రాంగణంలోని సిసిటివిలో రికార్డు అయిన ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ఈ విడియెక్లిప్ ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది.

## అదనపు రాయితీ

>> రూ.4,274 కోట్లు ఖర్చు చేస్తుందని వివరించారు. ్లపీఎం కుసుమ్ కింద లక్ష వ్యవసాయ పంపుసెట్లను ఎమ్ఎన్ఆర్ఈ(మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ) కేటాయించింది. మనం మరో 4 లక్షల సోలార్ పంపుసెట్లు రాష్ట్రానికి కేటాయించాలని కోరాం. మొదటి దశ కింద రాష్ట్రంలో 3.85 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఏర్పాటు ద్వారా 1,327 మెగావాట్లు ఉత్పత్తి అవుతుంది. 220 మెగా వాట్ల 49,533 సోలార్ అగ్రికల్చర్ పంపు సెట్లకు, 751 మెగావాట్ల 1,67,452 సోలార్ అగ్రికల్చర్ పంపుసెట్లకు విడివిడిగా టెండర్లు పిలిచాం. సబ్ స్టేషన్ దగ్గర పవర్ జనరేషన్ జరుగు తుంది. రెన్యూవబుల్ ఎనర్జీలో 47.82 గిగావాట్లు రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి ఉంటుంది. ఇందులో 13.79 గిగావాట్ల సోలార్, 9.93 గిగావాట్ల విండ్, 24.10 గిగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తి ఉంటుంది. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్‌ను కేంద్రం ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించింది. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కేంద్రం ఇస్తోంది. 1000 మెగావాట్లకు రూ.270 కోట్లు వీజీఎఫ్ కేంద్రం ఇస్తోంది. జమ్మలమడుగు, ఘనిలో 225450 మెగావాట్లు చొప్పున, కుప్పంలో 50100 మెగావాట్ల సామర్థం కలిగిన బ్యాటరీ స్టోరేజీ సిస్టమ్ కోసం ఎంపిక చేశాం. పంప్డ్ ఎనర్జీ కంటే బ్యాటరీ స్టోరేజీ ఖర్చు ఎక్కువ అవుతుంది. కరెంట్ చార్జీలు ఎందుకు పెరుగుతున్నాయనుకున్నందుకు 2014 నుంచి 2018 వరకు రూ.4.40 సగటు యూనిట్ కాస్ట్ అవుతోంది. 2019 నుంచి 24 వరకు సగటున యూనిట్ కొనుగోలుకు రూ.6.90 అయింది. ఈ భారం ప్రజలే మోస్తున్నారు.రాష్ట్రంలో 5వేల ఈవీ స్టేషన్‌లు ఎలక్ట్రిటిక్ వాహనాల వినియోగంలో వెనకబడి ఉన్నాం. గ్రీన్ ఎన ర్జీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి 30 కి.మీ ఒక ఛార్జింగ్ స్టేషన్ చొప్పున మొత్తం 5 వేల స్టేషన్లు ఏర్పాటు చేయబోతున్నాం.

ఇవి కాకుండా 26.26 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి చేసేం దుకు రూ.1.12 లక్షల కోట్ల పెట్టుబడులకు ప్రతి పాదనలు వచ్చాయి. పోలవరం హైడ్రో పవర్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. రాబోయే ఐదేళ్లలో జెన్‌కో ద్వారా రూ.1.07 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి చేసి మనకు కావాల్సిన విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునేందుకు ముందు ్ కళ్తున్నాం. ట్రాన్స్ మిషన్ కెపాసిటీని 16,507 మెగావాట్లకు పెంచుతాం. దీనికి రూ.6 వేల కోట్లు ఖర్చు చేస్తాం అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

## జనంలోకి వెళ్లండి

>>త్రులు సమాచారం అందించాలన్నారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడం తో పాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలన్నారు. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో తమ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. పదవులు తీసుకున్నవారు ఎన్నికల్లో ప్రభావం చూపించాలని స్పష్టం చేశారు. తెలుగుదేశం నాయకులు ఏ స్థాయిలో కూడా వైఎస్సార్సీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదనే విషయాన్ని తాను చెప్తుంటే, వైఎస్సార్సీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరు అని వివరించిన సీఎం, వైఎస్సార్సీపీ వారిని దరిచేర నివ్వొద్దని తేల్చిచెప్పారు.

నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నందున, మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దని, రెండేళ్ల పద వీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవ కాశాలు కల్పిస్తామని భరోసానిచ్చారు. ఇప్పటికే పదవులుతీసుకున్న వారి ప్రతిభను పర్యవే క్షిస్తు న్నట్లు తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో, ఇప్పుడూ అంతే హుం దాగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు.

## నేటి నుంచి ఒంటి పూట బడులు

>> వారం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి. వేసవి తాపం పెరగడంతో డీహైడ్రేషన్ భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రాబోయే నెలలో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని, చిన్న పిల్లలు, వృద్ధులు సాధ్యమైనంత వరకు వేడి గాలులకు తిరగక పోవడం మంచిదని సూచిస్తున్నారు.

## వైఎస్సార్సీకి భారీ షాక్

>> చాలని వారు అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. రాబోవు రోజుల్లో మెట్టుకు వ్యతిరేకంగా ప్రతి గ్రామంలోను ప్రచారం నిర్వహిస్తామన్నారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఏనాడు పరామర్శించలేదని, అందకు ఉదాహరణ మెచ్చిరి, కళ్యం గ్రామాల కార్యకర్తల పరిస్థితే నిదర్శనమన్నారు. మెట్టు గోవిందరెడ్డి ఈ మధ్యనే తరుచు తెలుగుదేశం ముఖ్య నాయకులతో సమావేశం కావడం అనుమానాలు వ్యక్తమౌతున్నాయని అన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వలీబాష, శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్లు శ్రీనివాసురెడ్డి, డిష్ గోవిందు, బండి అజయ్‌లు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుండి ఛైర్మెన్ పదవిలో ఉన్న పోరాళ్ల శిల్పను తప్పించి ముస్లీం మైనార్టీలకు అవకాశం ఇవ్వాలని మెట్టు గోవిందరెడ్డిని సంప్రదిస్తే దుర్భాషలాడినట్లు వలీబాష పేర్కొన్నారు. ఛైర్మెన్‌పైన అవిశ్వాసతీర్మాణం పెడతామని వారు పేర్కొన్నారు. మాతోపాటు 12మంది పట్టణ కౌన్సిలర్లు వైసీపీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు. ఛైర్మెన్‌కు వ్యతిరేకంగా ఉన్న మా వార్డుల్లో నాలుగు సంవత్సరాలుగా ఎలాంటి పనులు జరగలేదని, మున్సిపల్ సమావేశ యజెండాలు కూడా ఛైర్మెన్ ఇంట్లో జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. బొమ్మనహాళ్ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీని బ్రతికించాలంటే మెట్టు గోవిందరెడ్డిని తప్పించాలని, అధిష్టానాన్ని కోరు తున్నట్లు ప్రకటించారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కౌన్సిలర్లను, నాయకులను సస్పెండ్ పై మెట్టు గోవిందరెడ్డి ఆత్మవిమర్శ చేసుకోవాలని వారు కోరారు. ఇప్పటికైనా అధిష్టానం నిజా నిజాలు తెలుసుకొని రాయదుర్గంలో పార్టీని బ్రతికిం చాలని వారు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,ముఖ్యనాయకులతోపాటు రాజీనామాకు సిద్ధపడ్డ సర్పంచులు, ఎంపిటిసిలతోపాటు 50 మందిదాక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన: మాజీ మంత్రి బొత్స

**విజయవాడ,మార్చి 14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రంలో కూటమి పాలన సాగుతోందని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ . సిఎం చంద్రబాబు మాట్లాడుతున్న మాటలు సమాజంలో వివక్షను పెంచేవిగా ఉన్నాయన్నారు. వాటిపై గరవ్నర్‌ను కలిసి నిన్న వినతిపత్రం సమర్పించామని ఆయన తెలిపారు. సిఎం వ్యాఖ్యలపై తక్షణం జోక్యం చేసుకోవాలనీ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందుకునే లబ్ధిదారులకు పార్టీలు ఉండవని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా వాటిని అందించాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ రాజకీయ నాయకుడూ చంద్రబాబులా మాట్లాడలేదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ మేలు చేయాలన దే ప్రతి రాజకీయ పార్టీ సిద్ధాంతంగా ఉండాలని అన్నారు. సామాన్యుల అవసరాలకు రాజకీయ రంగు పులమడం మంచిది కాదని అన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల తరుపున పోరాడుతామని తెలిపారు. ఇటీవల గంగాధర నెల్లూరులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ అన్ని పనులూ తెలుగుదేశం వారికే చేయాలని, వైసిపి వారికి ఏ పనీ ఏయకూడదని అలా చేస్తే పాముకు పాలుపోసినట్లేఅని చేసిన తీవ్ర వ్యాఖ్యలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే సమయం లో అందరికీ న్యాయం చేస్తానని చెబుతారని, దానికి విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరామని బొత్స వివరించారు. రాష్ట్రంలో సంక్షేమ



పథకాలు అందుకునే లబ్ధిదారులకు పార్టీలు ఉండవని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా వాటిని అందించాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ రాజకీయ నాయకుడూ చంద్రబాబులా మాట్లాడలేదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ మేలు చేయాలన దే ప్రతి రాజకీయ పార్టీ సిద్ధాంతంగా ఉండాలని అన్నారు. సామాన్యుల అవసరాలకు రాజకీయ రంగు పులమడం మంచిది కాదని అన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల తరుపున పోరాడుతామని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివిస్టులు, జర్నలిస్టులపైనా తప్పుడు కేసులు పెడుతున్నారని వివరించారు. ఈ విషయాన్ని కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. తనతో పాటు గవర్నర్‌ను మాజీ మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేరుగు నాగార్జున, విడదల రజనీ, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, విజయవాడ మేయర్ రాయన భాగ్య లక్ష్మి, గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు ఉన్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో సిబ్బందితో కలిసి హోలీవేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిరణ్‌రిజిజు

## సిఎం చంద్రబాబు హోలీ శుభాకాంక్షలు

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ హోలీ అని రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని కోరుకుంటూ తెలుగు ప్రజలందరికీ మంత్రి లోకేష్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ప్రజలంతా రంగులు చల్లుకుని, ఆనందం పంచుకుని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని హోలీ పండుగ సందర్భంగా అందరికీ మరొక్కమారు శుకాంక్షలు తెలుపుతున్నానని సిఎం అన్నారు.

హోలీ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజలకు శుభాకాంక్షలు తెలి యజేశారు. దేశ వ్యాప్తంగా అందరూ జరుపుకునే హోలీ పండుగ మన జీవితాల్లో కొత్త రంగులునింపాలని కోరుకుంటున్నానని అన్నారు. వసంత కాలంలో మన ఆరోగ్యం కోసం నిర్వహించుకునే హోలీ పండుగను రసా యనాలు ఉపయోగించి కలుషితం చేయవద్దని ఈ సందర్భంగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. కామదహనం చేసి రంగులు చల్లుకుని, ఆనందం పంచుకుని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాం క్షిస్తున్నానని హోలీ పండుగ సందర్భంగా అందరికీ మరొక్కమారు శుభాకాంక్షలు తెలుపుతున్నానని లోకేష్ అన్నారు.

## రెండు లారీలు ఢీ

>> డ్రికి బయలుదేరారు. కర్ణాటక రాష్ట్రం హసన్ హళ్లి పంచాయతీ అలె హళ్లి కి చెందిన భాస్కర్ (35) లారీ డ్రైవర్ గా పనిచేస్తూ సోలార్ విడి పరికరాలను ఆర్డర్ ఇచ్చిన చోట అన్లోడ్ చేసుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఎన్ పి కుంటలో కొన్ని సామాన్లు అన్లోడ్ చేసి, అటు నుంచి కడపకు వెళ్లి అక్కడ కొన్ని సామాన్లు అన్లోడ్ చేసి బెంగళూరుకు ప్రయాణమయ్యాడు. ఈ రెండు లారీలు మార్గమధ్యంలోని కురబల కోట మండలం, ముదివేడు క్రాస్ సమీపంలోని తానామిట్ట వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్లు సయ్యద్ హుస్సేన్, భాస్కర్ ఇద్దరూ వారి వారి లారీల క్యాబిన్లో ఇరుక్కుపోయి దుర్మరణం చెందారు. లారీ ఓనర్ నాగేశ్వరరావు సైతం తీవ్రంగా గాయపడి లారీలోనే ఇరుక్కుపోవడంతో జె సి బి సాయం తో బాధితున్ని వెలికి తీసి 108 లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం తిరుపతికి రెఫర్ చేశారు. లారీ డ్రైవర్ల మృతదేహాలను మదనపల్లి ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కొండయ్యనాయుడు మాట్లాడుతూ నిద్ర మత్తు కారణంగానే రెండు వాహనాలు ఢీకొన్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. కేసు నమోదు చేసి మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పీ వివరించారు. ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకుని స్థంబించిన ట్రాఫిక్ ను పునరుద్ధరించారు.

## పార్టీ అంగీకరిస్తే రాజ్యసభకు వెళతా, లేకపోతే విశ్రాంతి: యనమల

**ఇజయవాడ మార్చి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** భవిష్యత్తులో పార్టీ అవకాశమిస్తే రాజ్యసభకు వెళతామని లేకపోతే విశ్రాంత జీవితం గడుపుతానని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు తెలిపారు. శాసనమండలి సభ్యుడిగా ఈ నెలాఖరున యనమల పదవీ విరమణ చేయనున్నారు. తనను ఆ తర్వాత ఏం చేస్తారని అడుగుతున్న సన్నిహితులు శ్రేయోభిలాషులకు ఇదే సమాధానం చెబుతున్నానని పేర్కొన్నారు. ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల్ని ప్రకటించిన రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు తనతో ఫోన్‌లో మాట్లాడారని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఫలానా వారిని ఎంపిక చేశామని ఆయన చెబితే స్వాగతించానని చెప్పారు. తనకు రెండుసార్లు శాసనమండలి సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పానన్నారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందించానని తెలిపారు. ఇప్పుడు రాజకీయాలు ఖరీదైనవిగా మారిపోయాయని ప్రజాస్వామ్యానికి ఇది మంచి పరిణామం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.టీడీపి తనకు అన్ని విధాలుగా సముచిత స్థానం ఇచ్చిందన్నారు.ప్రతి విషయం టీడీపీ అధినేత తన దృష్టిలో పెట్టేవారన్నారు.అధిష్టానం నుంచి తనకు ఇంత కన్నా ప్రాధాన్యత చాలా అన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 15-03-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
పాడ్యమి మ.2.34
ఉత్తర ఉ.8.53
వర్జ్యం సా.6.17-8.04
దు.ఉ.6.25-8.01
శుభసమయం : ఉ.8.00-8.30
సా.5.00-6.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## మద్యం మత్తులో కారుడ్రైవింగ్

## స్కూటీని ఢీకొని మహిళ మృతి, మరో నలుగురికి గాయాలు

**అహ్మదాబాద్, మార్చి 14:** మద్యంమత్తులో కారు డ్రైవ్‌చేసి వేగంగా ఒక స్కూటీని ఢీకొట్టడంతో ఒక మహిళ మృతిచెందింది.మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆ ప్రాంతంలోని సిసిటివిలో రికార్డయిన విడియోక్లిప్స్ సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. గుజరాత్‌లోని వడోదరలో ఈ సంఘటన జరిగింది. గురువారం రాత్రి కరేలిబాగ్ ప్రాంతంలో వేగంగా దూసుకెళ్లిన కారు స్కూటీని ఢీకొట్టింది. స్కూటీపై ప్రయాణించిన ఇద్దరు మహిళల్లో ఒకరు మృతిచెందారు. మృతురాలిని హేమాలిబెన్‌పటేల్‌గా గుర్తించారు. 12 ఏళ్ల జైని, 35 ఏళ్ల నిషాబెన్‌తోపాటు పదేళ్ల మరోబాలిక, 40 ఏళ్ల వ్యక్తి ఈప్రమాదంలో గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈప్రమాదంలో ఆకారు ముందుభాగం ధ్వంసం అయింది. ఈసంఘటన తర్వాత మద్యం మత్తులో ఉన్న కారుడ్రైవర్‌కిందకు దిగాడు. మరోరౌండ్ మరోరౌండ్ ఓం నమశ్శివాయ అని రోడ్డుపై అరిచాడు. కొందరు వ్యక్తులు ఆతడిని పట్టుకుని దేహశుద్ధిచేసారు. అక్కడకుచేరుకున్న పోలీసులకు ఆ వ్యక్తిని అప్పగించారు. కారుడ్రైవ్‌చేసిన వ్యక్తిని రక్షిత్‌రవీష్ చౌరాసియాగా గుర్తించారు. ఎంఎస్ యూనివర్సిటీలో లా విద్యార్థి అని గుర్తించారు. ఈప్రమాదంపై కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కారుడ్రైవర్ అందులోని మరో వ్యక్తిమద్యంతోపాటు డ్రగ్స్ ఏమైనా సేవించారా అన్నది దర్యాప్తుచేస్తున్నట్లు చెప్పారు. ఆప్రాంతంలోని సిసిటివిలో రికార్డు అయిన విడియోక్లిప్స్ సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

### వార్తాఫలం

**మేషం :** పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృషభం:** కుటుంబ సమస్యలు ఎదురైన జీవితభాగస్వామి సలహాలతో పరిష్కరించుకుంటారు. వస్తు సేకరణ.

**మిథునం:**అనుకోని ఖర్చులు ఎదురైన సమర్థవంతంగా నిర్వహిస్తారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కర్కాటకం :** రుణవత్తిడులు తొలగుతాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. వాహనయోగం.

**సింహం:** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కన్య :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**తుల :** కుటుంబ సభ్యుల నుండి ఆదరణ లభిస్తుంది.సంఘంలో గౌరవం పొందుతారు. వస్త్రాలాభాలు.

**వృశ్చికం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ఇంటా బయట అనుకూలంగా వుండును.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి. నూతన వస్తుసేకరణ.

**కుంభం:**బంధువులతో ఏర్పడిన వివాదాలు చికాకుపెడతాయి. రుణబాధలు ఎదురైన అధిగమిస్తారు.

**మీనం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన సమర్థవంతంగా నిర్వహిస్తారు. విలువైన వస్తువులు జాగ్రత్త.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జిల్లాల్లో శిక్షణకు ప్రొబెషనరీ ఐఎఎస్‌లు

**విజయవాడ మార్చి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర కేడర్‌కు చెందిన 2024 బ్యాచ్ ప్రొబెషనరీ ఐఎఎస్ అధికారులు ఏడుగురిని క్షేత్రస్థాయి శిక్షణ నిమిత్తం జిల్లాలలకు కేటాయిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. వారంతా మొదట రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో ఐదు వారాలు శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత, రాష్ట్రంలో పరిస్థితులపై అవగాహన తెచ్చుకునేందుకు ఏపీ దర్శన్‌లో భాగంగా రెండు వారాలపాటు వివిధ ప్రాంతాల్ని సందర్శిస్తారు. అనంతరం 43 వారాల శిక్షణ నిమిత్తం వారికి కేటాయించిన జిల్లాలకు వెళతారు. 2025 మే 2 నుంచి జిల్లాల్లో వారి శిక్షణ ప్రారంభమవుతుంది. వారిని శిక్షణలో ఉన్న ట్రైనీ కలెక్టర్లుగా వ్యవహరిస్తారు.



లూరు సుభాష్ బాబుకు 'విద్యా ఉద్యోగ ప్రదాత "జాతీయ పురస్కారం అందజేస్తున్న దృశ్యం

## ఆలూరు సుభాష్ బాబుకు 'విద్యా ఉద్యోగ ప్రదాత ' జాతీయ పురస్కారం!

**విజయవాడ,మార్చి 14,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ విద్యావేత్త.సీనియర్ పాత్రికేయుడు ఆలూరు సుభాష్ బాబుకు భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ "విద్యా ఉద్యోగ ప్రదాత" పేరుతో జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేసింది.అంతర్జాతీయ మహిళా దినోత్సవాలలో భాగంగా మన్ మోహన్ సింగ్ తో కలసి ఆయన మహిళా చట్టాల రూపకల్పనలో చేసిన సేవలను పురస్కరించుకొని ఈ అవార్డు ఇటీవల ప్రదానం చేశామని ఫౌండేషన్ అధ్యక్షులు కళారత్న డా.బిక్కి కృష్ణ విజయవాడ ఐలాపురం హోటల్‌లో శుక్రవారం తెలిపారు.సుభాష్ బాబు, పలు విద్యా సంస్థలు స్థాపించి లక్షలాది మందికి విద్యాదానం చేయడంతో పాటు ఉద్యోగ విజయాలు పత్రిక నడిపి వేలాది మంది నిరుద్యోగులకు దేశ విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కొనియాడారు. ఆంధ్రప్రాంత ప్రముఖులందరిని ఉగాది నాటికి ఘనంగా సత్కరించాలని భావిస్తున్నామని తెలిపారు.



ముఖ్యమంత్రి చంద్రబాబుతో డీఆర్‌డీవో మాజీ చైర్మన్ డాక్టర్ జి సతీష్ రెడ్డి

# సిఎం చంద్రబాబును కలిసిన డిఆర్‌డిఒ మాజీ చైర్మన్ డాక్టర్ జి సతీష్ రెడ్డి

**- రక్షణ రంగంలో పెట్టుబడులకు విస్తారంగా అవకాశాలు**
**ముఖ్యమంత్రికి సతీష్ రెడ్డి ప్రజెంటేషన్**
**- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సిద్ధంగా ఉన్నారని వెల్లడి**

**విజయవాడ,మార్చి 14,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పెద్దఎత్తున పరిశ్రమలు స్థాపించేలా కృషి చేస్తున్న డీఆర్‌డీవో మాజీ చైర్మన్, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ జి సతీష్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పారిశ్రామిక అభివృద్ధికి ఉన్న అవకాశాలను, ముఖ్యంగా డిఫెన్స్ రంగంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు సంబంధించి ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం 50 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేలా సహకారం అందిస్తానని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటు కావాలని కోరగా... దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరు ముందుకు వచ్చినా స్వాగతం పలుకుతామని, సత్వర అనుమతులతో సహా అవసరమైన మౌలిక సదుపాయాలు, భూకేటాయింపులు చేస్తామని డాక్టర్ జి సతీష్ రెడ్డికి ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమావేశంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్, అమలాపురం లోక్‌సభ సభ్యుడు హరీష్ ఉన్నారు.

# శ్రీనివాస కళ్యాణంతో అమరావతి పునర్నిర్మాణం

## టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

### వెంకటపాలెంలో నేడు శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం

**విజయవాడ,మార్చి 14,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రాజధాని వెంకటపాలెం గ్రామంలోని శ్రీ వేంటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న శ్రీనివాస కళ్యాణానికి అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టిటిడి చైర్మన్ బ్రీఆర్ నాయుడు చెప్పారు. వెంకటపాలెంలోని శ్రీవారి ఆలయ ప్రాంగణంలో టిటిడి చైర్మన్ ఈవో జె.శ్యామల రావుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు శ్రీనివాస కళ్యాణం అనంతరం స్వామి వారి దివ్య ఆశీస్సులతో అమరావతి పునర్నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. సాయంత్రం 6:30 నుండి 8:30 గంటల వరకు కల్యాణ ఉత్సవం జరుగుతుందని తెలిపారు. అమరావతి పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. శ్రీవారి కల్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు, మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు , ఎంపీలు ఇతర ప్రజా ప్రతినిధులు , రాజధాని రైతులు , వివిధ గ్రామాలు, ప్రాంతాల నుండి ప్రజలు పాల్గొంటారని తెలిపారు టిటిడి ఈవో శ్రీ జె.శ్యామలరావు మాట్లాడుతూ, శ్రీనివాస కళ్యాణానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడి జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. టిటిడి చేపట్టిన ఏర్పాట్లను ఈవో వివరిస్తూ.... శ్రీవారి ఆలయం నుంచి శ్రీనివాస కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తిరుమల నుండి అర్చక స్వాములు, వేద పండితులు, వారితోపాటు మంగళ ధ్వని, అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు విచ్చేస్తున్నారు. కళ్యాణ వేదిక నిర్మాణంతో పాటు 27 వేల మంది భక్తులు కళ్యాణాన్ని తిలకించేందుకు వీలుగా సదుపాయాలు కల్పిస్తున్నాం. గుంటూరు, విజయవాడ తదితర ముఖ్యమైన ప్రాంతాలలో ఫ్లెక్సీ బోర్డులు, హోర్డింగులు ఏర్పాటు చేశాం. శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంతో పాటు, కళ్యాణ వేదిక పరిసర ప్రాంతాలలో విద్యుత్ దీపాలంకరణలు ఏర్పాటు చేశాం. వేదిక చుట్టూ భక్తులు కళ్యాణాన్ని తిలకించేందుకు ఎల్ఈడి టీవీలు ఏర్పాటు చేశాం. నిరంతరాయంగా



జనరేటర్స్ ద్వారా విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నాం. టిటిడి నిఘా మరియు భద్రతా విభాగం నుండి 160 మంది, గుంటూరు జిల్లా పోలీస్ యంత్రాంగం నుండి 600 మందితో పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేస్తున్నాం. పోలీస్ వారి సహకారంతో ఐదు డ్రోన్లు, 70 సీసీ కెమెరాలు భద్రత , పర్యవేక్షణ కొరకు ఏర్పాటు చేశాం. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నాం. ఆలయం వెనుక వివిఐపీల కొరకు 400 వాహనాలకు , ఆలయం కాంపౌండ్ వాల్ వెనుక 1000 వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించాం. అదేవిధంగా సీడ్ యాక్సిస్ రోడ్డు దక్షిణం వైపు 1500 వాహనాలకు పార్కింగ్ స్థలం కేటాయించాం. శ్రీనివాస కళ్యాణంలో పాల్గొనే భక్తులందరికీ శ్రీవారి సేవకుల సహకారంతో మంచినీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేశాం. ప్రచార రథాల ద్వారా శ్రీవారి ఆలయం సమీపంలోని 27 గ్రామాలలో ఇంటింటికి కరపత్రాలు, వాల్ పోస్టర్స్ పంపడం జరిగింది.

# తిరుమల సమాచారం

## ప్రభుత్వానికి శ్రీవారి ఆశీస్సులుండాలి

### - అమరావతిలో శ్రీనివాసకల్యాణానికి ఏర్పాట్లు :మంత్రి కొల్లురవీంద్ర



**తిరుమల,మార్చి 14ప్రభాతవార ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి, మంచి పరిపాలనకు ఏడు కొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు కావాలని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తిరుమల పవిత్రతను కాపాడేందుకు పెద్దపీటవేస్తున్నామన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు, వీలైనంత త్వరగా స్వామివారి దర్శనం చేయించేలా పాలకమండలి, టిటిడి అధికారులు చూస్తున్నారన్నారు. రాష్ట్రరాజధాని నగరం అమరావతి వెంకటపాళెంలో రాజధాని నిర్మాణపనులు పునఃప్రారంభమవుతున్న శుభతరుణంలో శ్రీనివాస కల్యాణాన్ని ఘనంగా జరిపిస్తున్నామని, ఇందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. అమరావతి పరిసర గ్రామాల ప్రజలకు ఆహ్వానాలు పలికామని, ఇప్పటికే టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇతర అధికారులు అమరావతిలోనే ఉండి కల్యాణాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని, ఆర్థికంగా అభివృద్ధిచెందాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతోందన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన మంత్రి కొల్లు విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. పవిత్రమైన పౌర్ణమిరోజు ఏడుకొండలస్వామిని దర్శించుకోవడం మనసు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన

### -తెలంగాణ విప్ ఆదిశ్రీనివాస్



**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని, ప్రజలకు అన్ని పథకాలు అమలుచేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ తెలిపారు. నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలకు అంతా మంచి జరగాలని ,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివృద్ధి విషయంలో అవిశ్రాంతంగా పనిచేస్తున్నారన్నారు. అన్ని విధాలా ప్రజలకు మంచి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరిదని అన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆదిశ్రీనివాస్ విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలేశుని ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి : ప్రముఖులు



**తిరుమల,మార్చి 14ప్రభాతవార ప్రతినిధి:** కలియుగప్రత్య క్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటనారాయణభట్టి దంపతులు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు, మణిపూర్ హైకోర్టు సిజె జస్టిస్ కృష్ణకుమార్, ఎంఎల్ఏ యరపతినేని ,తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ వేణుగోపాల్‌కుటుంబంతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకటపాళెంలో శ్రీనివాసకల్యాణానికి రండి

**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని వెంకటపాళెంలో శనివారం జరిగే శ్రీనివాసకల్యాణానికి విచ్చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును టిటిడి పాలకమండలి ఆహ్వానించింది. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం వెలగపూడిలో సిఎంను కలసిన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి బోర్డుసభ్యులు ఆహ్వానపత్రికను అందజేశారు.

## చాలా సంతోషంగా ఉంది : ఐఎఎస్ అధికారిణి సదాభార్గవి



**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** పౌర్ణమిరోజు ,హోలీపండుగనాడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం మనసు అనందంగా ఉందని టిటిడి మాజీ జెఇఒ, ఐఎఎస్ అధికారిణి సదాభార్గవి తెలిపారు.

టిటిడి నుండి వెళ్ళిన తరువాత ఆమె తొలిసారిగా శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

## అందరి జీవితాల్లో ఆనందం నింపాలి - వేడుకగా హోలీ సంబరాలు

**తిరుపతి,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** హోలీ పండుగ పౌర్ణమిరోజు జరుపుకోవడం ముఖ్యమని, ఈ రంగుల పండుగ అందరి జీవితాల్లో ఆనందం నింపాలని తిరుపతి జిల్లా బిజెపి సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథరెడ్డి ఆకాంక్షించారు. ఒకరిపైనొకరు రంగులు చల్లుకోవడంమాత్రమే కాదని ఆప్యాయత అనురాగాలకు ఇది నిదర్శనమన్నారు. హోలీ పండుగ జరుపుకోవడం అందరూ అనావాయితీగా వస్తోందన్నారు.ఈ హోలీ స ందర్భంగా తిరుపతిలోని బండ్లవీధిలో యువకులతో కలసి ఉత్సాహంగా రంగులు చల్లుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక విభాగం ,బిజెపి నాయకులు సుబ్రమణ్యంయాదవ్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, మల్లారపు రవిప్రసాద్, లోకప్రభాకర్‌నాయుడు, సుధాకర్, జయరాం, దిలీప్, నూర్తుల్లా ,. ప్రసాద్,నాగరాజు తదితరులు రంగులు జల్లుకుని హోలీ జరుపుకున్నారు.

# మెమ్ఫిస్ కాల్పులలో శ్రీకాళహస్తికి చెందిన యువకునికి గాయాలు

## బాధిత యువకుడిని ఆదుకుంటాం: ఎమ్మెల్యే



అమెరికాలో దుండగుల కాల్పుల్లో గాయపడ్డ శ్రీకాళహస్తి యువకుడు

**శ్రీకాళహస్తి,మార్చి 14 ప్రభాతవార్త** అమెరికా సంయుక్త రాష్ట్రంలోని మెమ్ఫిస్ వద్ద గురువారం రాత్రి జరిగిన కాల్పుల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం గోవిందవరం గ్రామానికి చెందిన పోతుగుంట మోహన్ సాయి గాయ పడి ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారని ఆతన్ని కాపాడుకోవటానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గురువారం రాత్రి 11.30గంటలకు మోహన్ సాయి తన మిత్రుని కారులో దాడికి గురయ్యాడని సుధీర్‌రెడ్డి తెలిపారు. తనకు అందిన మెమ్ఫిస్ పోలీసుల సమాచారం మేరకు మోహన్ సాయి తన మిత్రునితో ముందు సీట్లో కూర్చొని ఉండగా దుండగుడు కార్ వద్దకు చేరుకొనొ కారు విండో ద్వారా రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం అందిందన్నారు. ఈ కాల్పుల్లో మోహన్‌సాయి భుజం,చేతికి బుల్లెట్లు తగిలినట్లు వివరించారు.గాయాలతో ఉన్న మోహన్ కారును నడిపి హైలాండ్‌లోని వాలేరో గ్యాస్ స్టేషన్‌కు చేరుకొని 911కు కాల్ చేసినట్లు వివరించారు. అత్యవసర సేవలు చేరుకొని మోహన్‌ను ఆసుపత్రికి తలరించి చికిత్స అందించినట్లు సమాచారం అందించారని ఎంఎల్ఏ పేర్కొన్నారు. ఆతని పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు వివరించారు. ఈ సంఘటనను వివరించిన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాట్లాడుతూ బాధితునికి వారి కుటుంబానికి అమెరికాలోని పలు సంస్థల ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. గోఫండ్‌మీ,కామ్ ద్వారా సుజనా ఫారం ప్రారంభించిన నిధుల సేకరణలో మోహన్‌కు భారీ ఎత్తున సహాయం అందుతోందన్నారు.ఇలాంటి అనూహ్య సంఘటనను తనను తన కుటుంబాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఇప్పటి వరకు 15,000 నిధులు సేకరించబడినట్లు పేర్కొన్నారు.

# జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు



**విజయవాడ,మార్చి 14,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటొన్న వేళ ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో జయకేతనం సభ ఈ రో జరగనుంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. పవన్ కల్యాణ్ కు, ఆ పార్టీ శ్రేణులకు విషెస్ తెలిపారు.జన సేవా నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా కొనసాగుతున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కు, ముఖ్య నేతలకు, జనసైనికులందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ చంద్రబాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు తాను, పవన్ కల్యాణ్ కలిసి అభివాదం చేస్తున్న ఫొటోను కూడా పంచుకున్నారు.

# ఇంటర్ విద్యలో కీలక మార్పులు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎం.బైపిసి కోర్సుకు అనుమతి

**ప్రభాతవార్త ప్రతినిది -విజయాడ :** ఇంటర్ మీడియట్ విద్యలో ప్రభుత్వం కీలకమార్పులు తీసుకువచ్చింది. ఈమేరకు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ అధ్యక్షతన గురువారం ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్ 77వ సమావేశం అసెంబ్లీలోని పేషీలో నిర్వహించారు. ప్రవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను తయారు చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వచ్చేవిద్యాసంవత్సరం నుండి క్యాలండర్‌లో మార్పులు తెచ్చారు. జూన్ 1వతేదీకి బదులుగా ఏప్రిల్ 1వతేదీనుండి జూనియర్ కళాశాలలు ప్రారంభం అవుతాయి. ఏప్రిల్ 7వతేదీ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అడ్మిషన్‌ల ప్రక్రియ చేపడతారు. ఇంటర్ విద్యార్థులకు వచ్చే ఏడాది నుండి వార్షిక పరీక్షలను ముందుకు జరిపి ఫిబ్రవరి చివరివారంలో నిర్వహిస్తారు. ప్రజల డిమాండ్ మేరకు ఈఏడాది నుండి యం.బైపిసి కోర్సును ప్రవేశపెడుతున్నారు. ఇందులో గణితం, బైయాలజీలతోపాటు మొత్తం 6 సబ్జెక్టులతో యం.బైపిసి కోర్సును ప్రవేశపెట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు 14సబ్జెక్టులకు సవరించిన సిలబస్‌తో కొత్త పాఠ్యపుస్తకాలు ఈసంవత్సరం నుండి అమలులోకి వస్తాయి.

ఇంటర్‌లో రెండు సబ్జెక్టులుగా పరిగణిస్తున్న మాథ్స్ ఏ,బిలకు ఒకేసబ్జెక్టుగా విలీనం చేసారు. బైపిసి విద్యా ర్థులకు జంతుశాస్త్రం, వృక్షశాస్త్రంలను ఒకేసబ్జెక్టుగా మార్పు చేసారు. ట్రిపుల్‌ఐటి, నీట్ వంటి పోటీపరీక్షలకు విద్యార్థులను తయారు చేసేందుకు గానూ కోచింగ్ మెటీరియల్‌ను ఇంటర్‌మీడియట్ బోర్డు రూపొందించి ప్రభుత్వ కళావాల విద్యార్థులకు ఉచితంగా అందచేస్తారు.

# అంగరంగ వైభవంగా గిరిప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, మార్చి 14, ప్రభాత'వార్త' :** ప్రతి పౌర్ణమి పర్వదినాన వేడుకగా నిర్వహించే గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం పాల్గుణమాసం పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆదిదంపతుల ముందు భజనలు, కోలాట ప్రదర్శనలు, నృత్యాలు ప్రదర్శిస్తూ ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షణ చేశారు. ముందుగా ఇంద్రకీలాద్రి పాత గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత, శ్రీ గణపతి స్వామివార్లకు పూజాదికాలు జరిపిన అనంతరం టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తబృందాలు ప్రదర్శించిన గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, పలు దేవతా మూర్తులతో కూడిన ప్రదర్శనలు ఆద్యంతం భక్తిపారవశ్యాన్ని నింపుతూ గిరి ప్రదక్షణ వైభవంగా జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా ఆయా ప్రాంత ప్రజలు మంగళహారతుల స్వాగతం పలుకుతూ టెంకాయలు, పూలు పలు పూజా ద్రవ్యాలను సమర్పించి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా రథం ముందు ప్రదర్శనలతో అలరించిన కళాకారులను అధికారులు అభినందించి వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, చిత్రపటం అందించారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన మెరుగు గోపాల్ రు.1లక్ష విరాళాన్ని ఆలయాధికారులకు అందించారు. అలాగే విశాఖపట్నానికి చెందిన దాతలు సోపల్లి నారాయణ రు.1,00111 ల విరాళాన్ని నిత్యాన్నదాన పథకానికి అందించారు. ఈ సందర్భంగా దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.



ప్రత్యేక రథంపై ఆశీనులై నగర వీధుల్లో భక్తులననుగ్రహిస్తూ ఆలయానికి చేరుకున్న శ్రీ స్వామి అమ్మవార్లు

# హోలీ సంబరాల్లో ఎమ్మెల్యేలు నేతలు

**అనంతపురం, మార్చి 14 ప్రభాతవార్తబ్యూరో** అనంతపూర్ జిల్లాలో శుక్రవారం హోలీ పండుగ సంబరాల్లో ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు పాల్గొనడం విశేషం. సంతోషంగా కుటుంబ సభ్యులతో, తమ అభిమానుల నడుమ హోలీ సంబరాలు జరుపుకున్నారు. తాడపత్రి ఎమ్మెల్యే జె.సి.అశ్విత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డి తాడపత్రి పట్టణంలో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఒకే వాహనంలో జేసీ అస్మిత్‌రెడ్డి, జేసీ ప్రభాకర్‌రెడ్డి కూర్చుని రంగు బట్టలతో పట్టణంలో కలితిరగడం విశేషం. అదేవిధంగా జెసి ప్రభాకర్ రెడ్డి,జెసి అశ్విత్‌రెడ్డిలు తమ అభిమానులతో కలిసి డాన్సులు చేశారు. అలాగే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత, ధర్మారం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లు ప్రత్యేకం.

# టిడిపి నేతలపై 2007లో పెట్టిన కేసు కొట్టివేస్తూ ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం తీర్పు

**విజయవాడ,మార్చి 14,ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురం జిల్లా ఓబుళాపురంలో అక్రమ మైనింగ్‌ను పరిశీలించేందుకు వెళ్లిన నాటి టీడీపీ నేతలపై 2007లో పోలీసులు పెట్టిన కేసును కొట్టివేస్తూ విజయవాడలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. 2007 జులై 21న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు నేతలు ఓబుళాపురం గనుల్లో జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను పరిశీలించేందుకు వెళ్లారు. విజయవాడలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. న్యాయవాదుల సంఘం ప్రతినిధులు ఈ విషయాన్ని నేడు వివరంగా వెల్లడించారు. 2007 జులై 21న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు నేతలు ఓబుళాపురం గనుల్లో జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను పరిశీలించేందుకు వెళ్లారు.అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ పోలీస్‌స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద అచ్చెన్నాయుడు, దేవినేని ఉమామహేశ్వరరావు, నిమ్మకాయల చినరాజప్ప, ఎర్రబెల్లి దయాకరరావు, నాగం జనార్దనరెడ్డి, వేం నరేందర్‌రెడ్డి, పినిశెట్టి రంగనాయకులు, బీసీ గోవిందప్ప, మెట్టు గోవిందరెడ్డి, కొప్పుల హరీశ్వర్‌రెడ్డి, చిన్నం బాబూరమేశ్, పడాల అరుణ, లలితకుమారి, బొమ్మిడి నారాయణరావు, ఎ.అమర్‌నాథ్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, మసాల పద్మజ, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొలకర్ల రామన్న, పూల నాగరాజు, గురుమూర్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు.: మొత్తం 21 మందిలో విచారణ కాలంలో కొప్పుల హరీశ్వర్‌రెడ్డి, కొలకర్ల రామన్న, పినిశెట్టి రంగనాయకులు మృతిచెందారు. మిగిలిన నేతలు విజయవాడలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానంలో విచారణకు హాజరవుతున్నారు. గురువారం కేసు విచారణకు రాగా, అభియోగాలు ఎదుర్కొంటున్న 18 మంది నుంచి వాంగ్మూలాలు రికార్డు చేశారు. తమపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించారని, ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నట్లుగా తాము ఎక్కడా, ఎలాంటి నేరానికి పాల్పడలేదని న్యాయాధికారి ప్రశ్నలకు నేతలు వివరణ ఇచ్చారు. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి శ్రీదేవి కేసును కొట్టివేశారు. నేతల తరఫున న్యాయవాదులు గూడపాటి లక్ష్మీనారాయణ, గొట్టిపాటి రామకృష్ణప్రసాద్ తదితరులు వాదించారు.

వార్త

ప్రశంసిస్తున్నప్పుడు హృదయపూర్వకంగా ధారాళంగా ప్రశంసించండి. అంతేగాని, ఎవర్నీ ఎప్పుడూ ఊరకే అలా పొగడకండి!

-ఛార్డాన్

# కిడ్నీలు జాగ్రత్త!


రోగాలలోకెల్ల ఏ రోగం గొప్పదంటే ఏం చెప్పగలం. కేన్సర్, హృద్రోగం, కిడ్నీ రోగాలు, డయాబెటిస్, శ్వాసకోస వ్యాధి. పేరు ఏదైనా వ్యాధి లక్షణాలు తీవ్రమైతే అది చికిత్సలకు లొంగని రుగ్మత అయితే దేనికదే గొప్పవ్యాధిగా భయపెడుతుంది. ఇప్పుడు తాజాగా కిడ్నీరోగాల ఉధృతి నేపథ్యంలో కిడ్నీమార్పిడి కోసం అవసరమైన మానవ మూత్రపిడాల ధర బాగా పెరిగిపోయింది. భర్తకోసం భార్యో, భార్యకోసం భర్తో కిడ్నీలనిచ్చి తమ ప్రేమ, త్యాగాలను నిరూపించుకునే స్థాయి నుంచి కిడ్నీలదానం వక్రమార్గంలో పరిగెడుతోంది. దాదాపు ఇరవైయేళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెంటచింతల గ్రామంలో తమరుణాలను తీర్చుకునేందుకు రైతులు కిడ్నీలు అమ్ముకున్న ఘటన బయటపడడంతో 'కిడ్నీ'లు కాపాడే విషయంలో ప్రభుత్వాలు మరింత అప్రమత్తమైనాయి. కాగా కిడ్నీలు దానమివ్వాలంటే రక్తసంబంధీకులే అయి ఉండాలన్న నిబంధనల తొలిరోజుల్లో ఉండేది. రానురాను రక్తగ్రూపులు సరిపోతే దానమివ్వొచ్చనే నిబంధనకు సడలింపు రావడంతో కిడ్నీదాతలు విరివిగా పెరిగారు. ఈ సడలింపులు వలన ఎంతోమంది తమ ఆర్థికావసరాలు తీర్చేందుకో అప్పుల బాధ నుండి బయటపడేందుకో 'కిడ్నీ'లు అమ్ముకునేందుకు సిద్ధపడ్తున్నారు. ఈ ప్రక్రియ ఆలోచన రానురాను జనంలో వెర్రితలలు వేయగా కొన్ని నర్సింగ్ హోమ్‌లలో డాక్టర్లు కిడ్నీఅమ్మిపెట్టే ప్రక్రియలో లబ్ధిపొందాలని చూసిన సందర్భాలున్నాయి. ఈ మధ్య జంటనగరాల్లో ఓ క్లినిక్ ఇలాంటి వ్యాపారంలో దొరికిపోయి ఊచలు లెక్కడుతోంది. చిక్కుడు గింజ ఆకారంలో ఉండే ప్రాణావసరమైన కిడ్నీని కాపాడుకోవడానికి నిత్యం దయాలిసిస్ మాత్రమే కాకుండా కిడ్నీమార్పిడికి కూడా రోగి వెనుకాడడం లేదు. ఎంత ఖర్చయినా వెనుకాడడంలేదు. ఇలా కిడ్నీ విక్రయాలు దళారులకు పుష్కలంగా ఆర్థికలబ్ధి చేకూర్చడం మనం వింటున్న విషయాలు. ఎన్ని వైద్య చికిత్సలున్నా కిడ్నీని కాపాడుకోవడం ఎంతోప్రయాసతో కూడినదే. ఇప్పటికే భారత్‌లో మూత్రపిండాల పనితీరు లోపం వలన కలిగిన రుగ్మత వలన మరణాల సంఖ్య పెరుగుతోంది. 2001 నుండి 2023 వరకు 38 శాతం మంది కిడ్నీరోగులకు మరణంప్రాప్తించింది. ఆంధ్ర ప్రదేశ్‌లో కిడ్నీబాధితుల సంఖ్య 29.6శాతం ఉండగా తెలంగాణలో 19.2 శాతం మంది రోగులున్నారు. ప్రధా నంగా ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్దానం ప్రాంతంలో 40 వేల కిడ్నీ రోగగస్తుల నమోదు కాగా ఐదువేలమందిమృతి చెందారు. ఉద్దానంలో గత పదేళ్లలోనూ కిడ్నీరోగుల కష్టాలు తప్పించేందుకు ప్రభుత్వం ఎన్నోప్రయత్నాలుచేసింది. అయినా ఉద్దానం రోగులకు చెప్పుకోదగిన ఉపశమనం దొరకలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రోగ లక్షణాలుంటేనే ఫలానా రుగ్మత దరిచేరినట్లు డాక్టర్ గుర్తించడం సహజం. కానీ ఉద్దానంకిడ్నీ వ్యాధిస్వరూపం మరోలా ఉంది. సాధారణంగా చక్కెర వ్యాధి, రక్తపోటులను అదుపులో ఉంచుకుంటే 60శాతం కిడ్నీవ్యాధులు లేనట్లే! పెయిన్‌కిల్లర్స్, యాంటీబయాటిక్స్ ఎక్కువగా వాడితే కిడ్నీ వ్యాధిగ్రస్తులౌతారని వైద్యనిపుణులు హెచ్చరిస్తుంటారు. కానీ ఉద్దానం కిడ్నీ రోగులను పరిశీలిస్తే వారిలో ఎవరికీ కిడ్నీవ్యాధి లక్షణాలు ఏమీలేవు. కాలివాపులు, అలసట తదితర లక్షణాలేవీ కనపడలేదు. అందుచే లక్షణాలు లేనంత మాత్రాన కిడ్నీ వ్యాధి లేదని ధ్రువీకరించలేము. అనుమానంతో పరీక్షచేస్తే క్రియాటినైన్ స్థాయులను బట్టి మూత్రపిండాల వ్యాధిని కనిపెట్టగలం. ఆవిధంగానే దాంతోనే ఇప్పుడు ఆప్రాంతంలో పలాస కిడ్నీ వ్యాధి నిరోధక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మానవ ప్రధాన అవయవంగా ఉండే మూత్రపిండాల భద్రతకోసం దేశమంతటా డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కిడ్నీల పనితీరును పాడు చేసే మధుమేహం, అధిక రక్తపోటు, జన్యుసంబంధ వ్యాధులుంటే రీనల్ 'ఫెయిల్యూర్'వంటి దుష్ఫలితాలు సంభవించవచ్చు. ఈ వ్యాధుల కారణంగా యాభైయేళ్లు దాటాక వస్తుందనుకున్న కిడ్నీవ్యాధి ఇప్పుడు పాతికేళ్లలోపు వారికే సోకుతోంది. గతపదేళ్లలో భారత్‌లో రెండు లక్షల మంది క్రానిక్ డయాలసిస్ కేసులున్నాయి. నిమ్స్ రీసెర్చ్‌సెంటర్ చేసిన తాజా అధ్యయనంలో యేటా డయాలసిస్ అవసరమయ్యే వారిసంఖ్య 3500 వరకు ఉంటోంది. కేవలం పని ఒత్తిడుల వల్లనేసవాలక్ష రోగాలు, వాటిని అనుసరిస్తూ కిడ్నీవ్యాధులు వస్తున్నాయని అనుకున్నా వీటన్నిటికీ జీవనశైలి, సకాలంలో ఔషధాల సేవనం చేయని వారికే ఇలాంటి కిడ్నీలు పాడవుతాయని వైద్యనిపుణులు గర్తించారు. 20-30యేళ్లమధ్య పురుషుల్లో ఇటీవల ఐజిఏ నెఫ్రోపతి వ్యాధి సోకుతోందని 'నిమ్స్' వారిఅధ్యయనం చెబుతోంది. పిల్లల్లోనూ కిడ్నీ పనిచేయకపోవడమనే రోగాల్లో కిడ్నీ ఆకారంలో తేడావంటి లక్షణాలు కనపడుతాయి. ఈ రకమైన నెఫ్రోపతి వల్ల కిడ్నీల్లో యాంటీబాడీలు ఏర్పడి మూత్రపిండాల్లో ఉండే ఫిల్టర్‌ల మీద దాడి చేస్తాయి. ఈ ఫిల్టర్‌లో రక్తంలోని వ్యర్థాలను, నీటిని వడపోసి మూత్రాశయానికి పంపుతుంది. ఐజిఏ ప్రొటీన్ ఈ విధమైన వడపోతను స్వీకరించకపోతే కిడ్నీ ఫెయిలూర్స్ జరుగుతాయి. మహిళల్లో కూడా లూపస్ నెఫ్రోసిస్ అనే ఆటో ఇమ్యూనో వ్యాధి కాలక్రమేణా పెరిగిపోతోంది. మూత్రంలో ప్రొటీన్ బయటకు వెళ్లిపోవడంతో ఆడవారిలో జుట్టు ఊడిపోతుంది. ప్రపంచంలో నూటికి పది మంది కిడ్నీ వ్యాధులకు గురవుతున్నారంటే ప్రభుత్వాలు ఈ రోగ తీవ్రతను, కిడ్నీ వ్యాధులను తొలిదశలోనే గుర్తిస్తే వ్యాధి ముదరదు. కిడ్నీని మనం రక్షించుకుంటే కిడ్నీ మనల్ని రక్షిస్తుందనే సిద్ధాంతంపై ముందుకు కదులుదాం.

ఏ రాయిని విసిరాం అని కాదు చూడాల్సింది. యుద్ధానికి అది తనవంతు సాయం చేసిందా లేదా అనేది చూడాలి.



విండ్సర్

పంచుకోబడిన సంతోషం రెండింతలవుతుంది. అదే పంచుకోబడిన దుఃఖం సగం అవుతుంది.



ఖలీల్ జిబ్రాన్

## ప్రజావాక్కు



### ఊబకాయం దేహానికీ, దేశానికీ భారం

**దేశంలో** పెరుగుతున్న ఊబకాయం సమస్యపై ప్రధాని మాట్లాడడం ముదావహం. ఊబకాయం సమస్య వ్యక్తికీ, ఆ కుటుంబానికీ మాత్రమే పరిమితమైనది కాదు, దేశ ప్రగతి, ప్రజారోగ్యాలపై ప్రభావంచూపేది గనుకనే ప్రధాని మాట్లాడాల్సి వచ్చింది. దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో పది శాతం మేరకు అదనంగా హరింపజేసే సమస్య ఇది. కాబట్టి ప్రభుత్వం, పౌరసమాజం, మీడియా పరిస్థితి దిగజారకుండా తమవంతు ప్రయత్నాలు చేయాల్సిన సందర్భం. ఊబకాయం, అధిక బరువు అన్నవి జీవన శైలిలో మార్పుల వల్ల వస్తున్న శారీరక పరిణామాలు. ఇది చాలా ఇతర వ్యాధులు మధుమేహం, గుండెజబ్బు, క్యాన్సర్ లాంటివి ఎక్కువ కావడానికి కారణం కాబట్టి దీనిని కింగ్ ఆఫ్‌డిసీజెస్ అంటారు. ఇప్పటికే మధుమేహంలో ప్రపంచ రాజధానిగా మారిన మన దేశం ఊబకాయం లో కూడా శరవేగంగా అలాంటి రికార్డు వైపు పరుగులెడుతోంది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### ఎమ్మెల్సీ ఎన్నికలు

**ఇటీవల** ముగిసిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికలను రాజకీయ పార్టీలవారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికలను తలదన్నేలా ప్రచారం చేశారు. ఇందుకోసం కేంద్రమంత్రులు రంగంలోకి దిగారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలేదని ప్రజలకు ప్రభుత్వంపై వ్యతి రేకత వచ్చేసిందని ఈ ఎన్నికలు ప్రభుత్వ పాలనకు రెఫరెండం అని ఎన్నికల తరువాత రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పులు సంభవిస్తాయని తమ పార్టీ అధికారంలోకి వస్తుందని ఇలాఎన్నోకబుర్లు చెప్పారు. అయితే ఈ ఎన్నికల్లో ఓటు వేసింది ఉపాధ్యాయులు, పట్టభద్రులే కానిరాష్ట్ర ప్రజలు కాదు. ఈ ఎన్నికలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం లేదు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య

**సంచలనం** సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జడ్జి రోజారమణి ఒకరికి మరణశిక్ష, ఆరుగురికి యావజ్జీవ శిక్షనువిధించారు. ఇదిచట్టప్రకారం ఇచ్చినతీర్పు. ప్రణయ్ కులం ఎస్సీ, అమృత కులం ఆర్యవైశ్య కారణంగా అమృత తండ్రికి ఇష్టంలేక ప్రణయ్‌ను హత్య చేయించాడని అభియోగం. ఇరుకుటుంబాలవారికిమానసికక్షోభ మిగిలింది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఇంటర్ బోర్డు ప్రక్షాళన

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఇంటర్మీడియట్ బోర్డును ప్రక్షాళన చేయాలని సంకల్పం తీసుకున్నారు. ఇంటర్మీడియట్ బోర్డు కార్పొరేట్ వాళ్ల కబంధహస్తాల్లో ఉంది. ఇంటర్మీడియట్‌లో ప్రాక్టికల్ నామమాత్రంగా చేయిస్తారు. ఫుల్ మార్కులు వేస్తారు. పదవతరగతి వరకు ఏమాత్రంపరిచయం లేని సంస్కృత భాషను తీసుకోమని చెబుతారు. నూటికి 95 మార్కులు వచ్చేలాచూస్తారు. ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలో టీచింగ్ జరగడం లేదు. కోచింగ్ ఇస్తూ ఉన్నారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలోరిక్రూట్మెంట్ ఆగిపోయి 20సంవత్సరాలు దాటిపోయింది. స్కూల్ టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వకూడదని చక్రపాణి నిర్ణయం తీసుకున్నారు. సీ గ్రేడు డీ గ్రేడు స్టూడెంట్లు ఉన్నట్లే సి గ్రేడ్ డి గ్రేడ్ లెక్చరర్స్ తో పార్ట్ టైం కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ లెక్చరర్స్‌తో బోధన జరుగుతూ ఉంది.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### పార్టీలపై ప్రజావ్యతిరేకత

**ఎపిలో** మూడ పార్టీల కూటమి ప్రభుత్వంపై అప్పుడే ప్రజావ్యతిరేకత మొదలైందని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం చేతకాక తమపార్టీ వారిని వేధిస్తున్నారని అరెస్టు చేస్తున్నారనిరాష్ట్రంలో అరాచకాలుఅధికమయ్యాయని రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని వీరి నిరంకుశత్వం ఇలానే కొనసాగితే తమకే మంచిదనిప్రజలు తమపట్ల ఆదరణ చూపుతారని వైసిపి నాయకులు ధీమాలో ఉన్నారు. అక్కడ వైసిపిలానే ఇక్కడ బిజెపి కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని పదేపదే అంటున్నారు.

-మిథునం, హైదరాబాద్

### బియ్యం ఎగుమతులు చేపట్టాలి!

**రాష్ట్రంలో** రేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకు తరలిపోతున్న నేపథ్యంలో బియ్యం ఎగుమతులను రాష్ట్ర ప్రభుత్వ సంస్థ మార్క్‌ఫెడ్ ద్వారాచేపట్టాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం బియ్యం ఎగుమతులపై ఉన్న ఆంక్షలను తొలగించడం, వరి దిగుబడులు గణనీయంగా పెరగడంతో మార్కెట్‌లో రైతులకు మద్దతు ధర లభించాలన్నా, ప్రభుత్వంపై భారం తగ్గాలంటే ఎగుమతులు తప్పనిసరి. అలాగేబియ్యం రవాణాద్వారా వేలాదిమంది ఉపాధి పొందుతున్నారు. బియ్యంఎగుమతులకు ప్రైవేట్ వ్యాపారులను అనుమతించకుండా, సరఫరాపై గట్టి నిఘాఏర్పాటు చేయాలి.

-ఎమ్.రామకృష్ణ, విశాఖపట్నం

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మూసీ పునరుజ్జీవనమే విశ్వనగర కేతనం

*స్వాతంత్ర్యానంతరం ముఖ్యంగా గత ముప్పై, నలభై యేళ్లుగా పాలకుల నిర్వాహకం ఫలితంగా మూసీతోపాటు ఎన్నో చిన్ననీటి వనరులు కాలుష్య కాసారాలుగా మారాయి. మూసీ కాలుష్యం విస్తరించే కొద్దీ ముందుగా జలచరాలు, పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారుతున్నది. ప్రస్తుతం మూసీలో కానీ, ఆ కుంటల్లో కానీ చెరువుల్లో కానీ ఆ నీటిని పశువులు కూడా ముట్టలేని పరిస్థితి. బట్టలు ఉతకడానికి కూడా పనికిరావడం లేదు. పొలాలకు ఆ నీరు పారిస్తే పంటలు తాళ్లుగా మారిపోతున్నాయి. ఈ నీరు సోకిన తాటి చెట్ల నుండి వచ్చే కల్లులో కూడా రసాయనాలు చేరుకుంటున్నాయి. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉన్నా పాలకులు ఆ వైపు దృష్టిపెట్టకపోవడం దురదృష్టకరం.*

**దామెర్ల సాయిబాబ**

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో గుర్తింపు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పాలకులు చెబుతుంటే మరోకపక్క భాగ్యనగర వాసుల పరిస్థితి రానురాను దారుణంగా తయారవుతున్నది. సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. తాజాగా హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండిఎ) స్థానంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజన్ (హెచ్ఎమ్ ఆర్)ను ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. హైదరాబాద్ చుట్టూ ప్రస్తుతం ఉన్న రింగ్ రోడ్డుకు ఆవల వైపున రీజనల్ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం జరుగుతుండడంతో భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని మెట్రోపాలిటన్ రీజియన్ ఏర్పాటు చేస్తున్నట్లు మొన్న బుధవారం పురపాలక ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతుంది. ప్రస్తుతం హెచ్ఎండిఏ విస్తీర్ణం ఏడువేల రెండు వందల యాభైయేడు చదరపు కిలోమీటర్లు కాగా రాబోయే హెచ్ఎంఆర్ పరిధి ఏకంగా 10వేల472.72 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించనున్నది. దీనికి అదనంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ ఆథారిటీ కూడా ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగంసిద్ధం చేసింది. ఇంకొక పక్క మూసీ నదిని సర్వాంగసుందరంగా పునరుజ్జీవింప చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తునే పథకాలకు రూపకల్పన చేసింది. ఇందుకోసం విదేశాల్లో నదుల సమీపంలో ఉన్న నగరాలను అధ్యయనం చేసేందుకు మంత్రులు, అధికార బృందాలు కూడా పర్యటించి వచ్చాయి. వాస్తవంగా చూస్తే తారాస్థాయికి చేరిన మూసీలోని నీటి కాలుష్యాన్ని కొంతవరకైనా నివారించేందుకు గత మూడు, నాలుగు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కోట్లాది రూపాయలు వెచ్చించారు. కానీ పాలకుల్లో త్రికరణశుద్ధి లేకపోవడం, అధికారుల్లో అంకితభావం లోపించడంతో సమస్య రోజురోజుకు జటిలంగా మారిపోయింది. ఐదారు దశాబ్దాల క్రితం మూసీ పరిస్థితి ఇలా లేదు. ఈ పరివాహక ప్రాంతాల్లోని చెరువుల్లోని నీరు తాగేవారు. అంతకుముందు చరిత్ర చూసినా ఇక్కడి చెరువుల నుండి కాకతీయరాజులు మంచి నీటిని వరంగల్‌కు తీసుకుపోయేవారని చెబుతారు. రంగారెడ్డి జిల్లా ఘట్కేసర్ మండలం, ఎదులాబాద్‌లో ఉన్న చెరువును ఇందుకు ఉదహరించవచ్చు. మంచినీటికేకాక వందలాది మత్స్యకారుల కుటుంబాలకు ఇది జీవనాధారంగా ఉండేది. ఆ చెరువే కాదు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఎన్నో చెరువులు, కుంటలు, చేపల పెంపకానికి వనరులుగా ఉండేది. 'శకవర్షంబుల్ 1515 (క్రీ.శ 1593) శ్రీముఖనామ సంవత్సరమందు మాఘమాసంలో శుక్లపక్ష పౌర్ణమాస, గురువారం నాడు సర్వజనుల శ్రేయస్సు అభివృద్ధిని గాంచి వేదవిజ్ఞులు పౌరాణికులు పండితుల సమక్షంలో సముద్రమును తలపించని తటాకమును నిర్మించెను. ఈ ప్రాంతమంతా స్వచ్ఛమైన చల్లుల గాలులతో పుష్పవాసనలతో సాక్షాత్తు లక్ష్మీనారాయణుల నివాసమేనన్న తలంపు తెచ్చుకున్నారు' వాఖ్యలు నేటికీ ఎదులాబాద్‌లో ఉన్న శిలాశాసనంపై దర్శనమిస్తాయి. స్వాతంత్ర్యానంతరం ముఖ్యంగా గత ముప్పై, నలభై యేళ్లుగా పాలకుల నిర్వాహకం ఫలితంగా మూసీతో పాటు ఎన్నో చిన్ననీటి వనరులు కాలుష్య కాసారాలుగా మారాయి. మూసీకాలుష్యం విస్తరించే కొద్దీ ముందుగా జలచరాలు, పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనాన్ని కూడా ప్రశ్నార్థకంగా మారుతున్నది. ప్రస్తుతం మూసీలో కానీ, ఆ కుంటల్లో కానీ చెరువుల్లో కానీ ఆనీటిని పశువులు కూడా ముట్టలేని పరిస్థితి. బట్టలు ఉతకడానికి కూడా పనికి రావడం లేదు. పొలాలకు ఆ నీరుపారిస్తే పంటలు తాళ్లుగా

**ఒక్క మాట**

మారిపోతున్నాయి. ఈ నీరు సోకిన తాటిచెట్ల నుండి వచ్చే కల్లులో కూడా రసాయనాలు చేరుకుంటున్నాయి. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉన్నా పాలకులు ఆ వైపు దృష్టిపెట్టకపోవడం దురదృష్టకరం. అయితే అప్పుడప్పుడు జరగరాని సంఘటనలు జరిగి ప్రాణనష్టం జరిగినప్పుడు అధికారులు చేసే హడావిడి అంతా ఇంతా కాదు. ఆ తర్వాత మరచిపోవడం సాధారణమైపోయింది. 2009 మే నెలలో ఒకసారి హైదరాబాద్ నడిబొడ్డులో కలుషిత నీరుతాగి ఎనిమిదిమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. మరో రెండువందల మందికిపైగా ఆస్పత్రి పాలయ్యారు. నీటి కాలుష్యం కంటే రాజకీయ కాలుష్యం అంతకంటే మించి అధికారుల అసమర్థత, అవినీతి, నిర్లక్ష్యం ఆ అమాయకులను బలితీసుకుందని చెప్పొచ్చు. పాలకులు అందరితోపాటు ఉన్నతాధికారులు ఉండే హైదరా బాద్‌లోనే ఈ పరిస్థితి దాపురించిందంటే ఏమాత్రం శ్రద్ధ వహిస్తున్నారో అద్దంపడుతున్నది. అసలు సమస్య ఎక్కడున్నదో స్పష్టంగా తెలిసినా మూలాల్లోకి వెళ్లడం లేదు. కలుషిత నీటితో ఉత్పత్తిఅయ్యే కోట్లాది క్రిమికీటకాలు నిత్యం వేలాదిమంది అనారోగ్యాల పాలుచేస్తున్నాయి. జంటనగరాల్లో కానీ, పరిసరప్రాంతాల్లో ఏ ఆస్పత్రిని చూసినా నిత్యం కిటకిటలాడుతుంటాయి. ఒక్కసారి మాంసం, చేపలు, కూరగాయల మార్కెట్లకు వెళ్లిచూస్తే పరిస్థితి అర్థమవుతుంది. సంబంధిత సీనియర్ అధికారులుకానీ, మంత్రులు కానీ, అటువైపు వెళ్లరు. వెళ్లినా అటుచూడరు. చూసినా మాట్లాడరు. మాట్లాడినా చర్యలు తీసుకోరు. గొర్రెలు, మేకలు, తదితర జంతువులను కోయగా మిగిలిన మాంసం ఖండికలు, ఎముకలు, రక్తం వీటన్నింటి మంచి పేగులరాశులు కుప్పలుకుప్పలుగా కన్పిస్తుంటాయి. కొందరు అవి తీసుకువెళ్లి మురికి కాలువల్లో వేస్తుంటారు. అక్కడ కుళ్లి, కోట్లాది సూక్ష్మజీవరాశులతోపాటు కుప్పలు తెప్పలుగా ఈగలు, దోమలు తదితర క్రిమికీటకాలు ఆశ్రయం పొందుతున్నాయి. క్రిమికీటకాదుల ఉత్పత్తికి శక్తిమేరకు కృషి చేస్తున్నట్లే చెప్పొచ్చు. అప్పుడప్పుడు మాంసం, చేపల మార్కెట్లల్లో శుద్ధిచేసే కార్యక్రమం చేపట్టినా అది నామమాత్రమనే చెప్పొచ్చు. జంటనగరాల్లోని పేరుగాంచిన సికింద్రాబాద్ మోండా మార్కెట్ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. మిగిలిపోయిన కూరగాయలు, తీసివేసిన చెత్త అంతా కుప్పలు కుప్పలుగా కన్పిస్తుంటుంది. ముక్కు పగిలే దుర్వాసన, ఎంత అసహ్యం అనిపించినా, ఎంత రోతపుట్టించినా మరొక దారిలేదు. కొనక తప్పదు. మున్సిపల్ కిందిస్థాయి సిబ్బంది ఠంచన్‌గా వచ్చి వెళ్తుంటారు. ప్రజలు పడుతున్న బాధలను మరింత పెంచడానికి ఏమైనా అవకాశాలున్నాయేమోనని మరీ పరిశీలించి వెళ్లారనిపిస్తుంది. అసలు వాస్తవానికి అక్కడ ఎన్ని దుకాణాలుండాలి? ఎన్నిఉన్నాయి?అని పట్టించుకునే నాథుడు లేడు. అక్కడ ఎన్నిదుకాణాలు వెలిస్తే అంతలాభం మరి. ఇటీవలకాలంలో చేపలు రోడ్లపైనే పెట్టి చేసే వ్యాపారం విస్తరిస్తున్నది. ఇక పారిశ్రామిక వ్యర్థాల గురించి చెప్పక్కర్లేదు. కొన్ని ఆస్పత్రులలో వాడిన మందుల సీసాలు, శస్త్రచికిత్సలో వాడిన ఇతర ప్లాస్టిక్ వస్తువులను, కవర్లను మూసీలో వేస్తున్నారు. కొందరు హోటల్ వ్యాపారులు కూడా వ్యర్థాలను మూసీపాలు చేస్తున్నారు. ఇక హెచ్ఎండి పరిధిలో ప్రతిరోజూ దాదాపు 15 కోట్ల లీటర్ల మురికి నీరు వెలువడుతుండగా అందులో అధికశాతం వ్యర్థజలాలు ఏ మాత్రం శుద్ధి చేయ కుండానే మూసిలోకి వదులుతున్నారు. ముఖ్యంగా ఈ నీరు ప్రవహిస్తున్న నగరంలోని పలుప్రాంతాల్లో ప్రజలు తీవ్రఅనారోగ్యానికి గురౌతున్నారు. కిలోమీటర్ల కొద్దీ దుర్గంధ పూరితమైన వాసన వెలువడుతున్న పిసిబి పట్టించుకొనే పరిస్థితిలో లేదు. నగరశివార్లులోని జీడిమెట్ల, బాలనగర్ తదితర ప్రాంతాల్లోని రసాయినిక పదార్థాలను శుద్ధిచేసేం దుకు కామన్ ఎంప్లూయెంట్ ప్లాంట్లుఉన్నా సరైన రీతిలో శుద్ధికావడం లేదు. మరి కొన్ని పరిశ్రమలు నేరుగా గుట్టు చప్పుడుకాకుండా రసాయినికాలతో కూడిన వ్యర్థజలాలను నేరుగా మూసిలోకి వదులుతున్నారు. అన్నింటి కంటె ముందుగా ఈ వ్యర్థజలాలను మూసిలో కలవకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అందుకు అవసరం మేరకు ట్రీట్‌మెంట్ ప్లాంట్లును నెలకొల్పాలి. కూరగాయలు, మాంసం చేపల మార్కెట్లలో పరిస్థితిని చక్కదిద్దాలి. అక్కడ నుండి వెలువడుతున్న వ్యర్థాలను ప్రజారోగ్యానికి ఏ మాత్రం ప్రభావం చూపని దూర ప్రాంతాలకు తరలించాలి. ఇన్నీ జరుగుతున్నా కాగితాల్లో లెక్కలు రాసుకొంటున్నా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే వాస్తవాలు తెలియకుండా పోవు. అవేమీ సరిదిద్దకుండా కొత్త పథకాల పేరుతో కోట్లాది రూపాయలు వెచ్చిస్తే బూడిదలో పోసిన పన్నీరు అవుతుందనే విషయాన్ని పాలకులు విస్మరించరాదు. క్షేత్రస్థాయిలో నెలకొని ఉన్న వాస్తవ పరిస్థితులు చక్కదిద్దేందుకు ప్రయత్నాలు త్రికరణ శుద్ధిగా జరిగినప్పుడే హైదరాబాద్ పాలకులు కలలుకంటున్న విశ్వనగరంగా రూపుదిద్దుకొంటుంది. •

# విలువలు పాటించని నాయకులెందుకు?

**జోస్యుల వేణుగోపాల్**

ప్రధాన మంత్రులైనా, ముఖ్యమంత్రులైనా తాము ప్రజలు గెలిపిస్తేనే ఆ స్థానంలో ఉన్నామనే విషయం అధికారానికి వచ్చిన తర్వాత ఏమాత్రం పట్టించుకున్నట్లు కనపడదు. క్రిందిస్థాయి కార్యకర్తలకే అందుబాటులో లేని నాయకత్వం ఇక ప్రజల గురించి వారి సమస్యల గురించి పట్టించుకుంటారనే ఆశలేదు. భద్రతా కారణాల దృష్ట్యా కావచ్చు. మరేదైనా కావచ్చు. ప్రజల సంగతి వదిలేస్తే ముఖ్యమంత్రి స్థాయిలో ఎమ్మెల్యేలకు, ప్రధానమంత్రి స్థాయిలో ఎం.పి.లకు కూడా చాలా మందికి దర్శన భాగ్యం కరువే. పార్టీ ప్రయోజనాలు, అధికారమే ముఖ్యంగా బద్ధ శత్రువులతోనైనా బంధం కలుపుకుంటారు. వేరే పార్టీలో ఉండగా మనమేవారిపై కుప్పలు తెప్పలుగా వెదజల్లిన దుర్గంధపు బురద మనపార్టీలో చేరగానే తులసి తీర్థం చల్లి పరిమళ భరితం, పునీతంచేస్తాం. ఏనాయకునికైనా తాము, తమ పార్టీ, తమవర్గం, తమ కులం ఆర్థికంగా బలపడడమే ఎజెండాగా అడుగులు పడతాయి తప్ప ఎన్నికల ముందిచ్చిన హామీలన్నీ అల్జీమర్‌తో అంటకాగుతాయి. చట్టం, ధర్మం, న్యాయం అన్నీ తమ చెప్పుచేతల్లో ఉండే సార్వభౌమత్వామే తమ అధికారమనుకుంటున్నారు. టెక్నాలజీ పరంగా ఎంతో అభివృద్ధి సాధించిన నేటికాలంలో ఉచితాలు పక్కనబెడితే రేషన్ కార్డులు, ఆధార్‌కార్డులు, మ్యారేజి సర్టిఫికెట్లు లాంటి ప్రభుత్వ పథకాలకు పనికివచ్చే రికార్డు లన్నీ ఆన్‌లైన్‌లో పూర్తిస్థాయి అందుబాటులోకి రాలేదు. నేటికీ పైరవీలు, పైసల చెల్లింపులు తప్పడంలేదు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు ఎటువంటి భద్రతలేదు. ఎవరు అధి. కారంలోకి వస్తారో ఎవర్ని ఉంచుతారో ఎవరిని తీసేస్తారో సందిగ్ధమే. మన పార్టీ అయితే అస్మదీయులు, వేరే పార్టీవారైతే తస్మదీయులు దాడుల, ప్రతికార దాడుల భయం. పార్లమెంటు, అసెంబ్లీలు జరుతున్నన్నాళ్లు, అందరినీ ఒకే సభలో టీ.వీల్లో చూడగలుగుతున్నామనే సంతృప్తి తప్ప, అక్కడ బల్లచరుపులు, కేకలు, వాయిదాలు, మాటల యుద్ధా లు, ఇగోలు, హావభావాల ప్రదర్శన తప్ప ఒక్క ప్రజా సమస్యపైనా పార్లమెంట్‌లోకానీ అసెంబ్లీలో కానీ కూలంకషంగా పూర్తి స్థాయి చర్చజరిగి అందరి అంగీకారంతో చట్టం రూపుదాల్చుకున్న సందర్భం చాలా సంవత్సరాలుగా మనకు కనపడలేదు. కులం, మతం, పార్టీ, ఇలా ఏవైతే పక్కన పెట్టాల్సిన అంశాలో వాటిపైనా సభల్లో రచ్చలు, రాద్ధాంతాలు జరుగుతుంటాయి. నాటితరం రాజకీయాలను గమనించిన ఎంతో మంది సీనియర్లు నేటికీ రాజకీయాల్లో ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నా విలువల మాటెత్తితే వీళ్లు కూడా ఉగ్రరూపం దాలుస్తున్నారు. దేశ సార్వభౌమత్వానికోసం, సర్వజన సంక్షేమంకోసం సర్వోన్నతమైన ప్రగతికోసమే నిరంతరం రాజకీయాల్లో కొనసాగిన పాత తరం నాయకులను గుర్తు చేసుకుంటూ నేడు కూడా దేశవ్యాప్తంగా అత్యున్నతమైన పదవుల్లో కొనసాగుతున్న వారంతా అదే స్ఫూర్తితో పనిచేసి ప్రజల మనసుల్లో నిలవాలని కోరుకుందాం. •

# ఆర్థిక ఆరోహణలో వినియోగదారులే కీలకం

**సుంకవల్లి సత్తిరాజు**

అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడాలన్నా, వాణిజ్య వ్యవస్థలు నిలదొక్కుకోవాలన్నా వినియోగదారుడే కీలకం. అధిక సుంకాల విధింపు వలన వినియోగదారుల్లో కొనుగోలు శక్తి తగ్గుతుంది. దాని ఫలితంగా ఆర్థికాభివృద్ధి చిన్నాభిన్నమవుతుంది. ప్రపంచ దేశాల ఆర్థిక ఆరోహణలో వినియోగదారుల భూమికను విస్మరించలేం. అలాంటి వినియోగదారులను మోసం చేయడం, వారి హక్కులను తుంగలో తొక్కడం ఆర్థికపతనానికి దారితీస్తుంది. వినియోగదారుల ప్రస్తావన కౌటిల్యుని అర్థశాస్త్రంలో ఏనాడో విశదీకరించబడింది. పురాతన కాలంలోనే భారతదేశంలోఅర్థశాస్త్రం ఉనికిలోఉంది. అర్థశాస్త్రంలో ఉత్పత్తి, వినియోగం, వినిమయం, సరఫరా అనే అంశాలకు విశేషమైన ప్రాధాన్యత ఉంది. కరెన్సీలేని రోజుల్లో వస్తుమార్పిడి వ్యవస్థ అమల్లో ఉండేది. ఒకరికి కావలసిన వస్తువులను మరొకరికిచ్చి, తమకు అవసరమైన వస్తువులను వారివద్ద నుండి తెచ్చుకోవడాన్ని వినిమయం లేదా కన్స్యూమరిజం అంటారు. వస్తుసేవలను కొనుగోలు చేసి ఉపయోగించుకునే ప్రక్రియను 'వినియోగం' అంటారు. వస్తుసేవలను వినియోగించుకునే వ్యక్తిని 'వినియోగదారుడు' అంటారు. ప్రస్తుత గ్లోబలైజేషన్ వ్యవస్థలో ఒక దేశ కరెన్సీని మరొక దేశ కరెన్సీతో మార్పిడి చేసుకోవడం జరుగుతున్నది. దీనినే 'విదేశీ మారకం' అంటారు. వర్తమాన వాణిజ్య ప్రపంచం డాలర్ చుట్టూ పరిభ్రమిస్తున్నది. ప్రపంచ వాణిజ్యం డాలర్‌తో కాకుండా ప్రత్యామ్నాయ కరెన్సీతో జరిగితే అమెరికా ఆగ్రహానికి గురికావలసి వస్తున్నది. ఇప్పటికే రెసిప్రోకల్ టారిఫ్‌లతో రెచ్చిపోతున్న డోనాల్డ్ ట్రంప్ వలన ప్రపంచ వాణిజ్య విపణి సంక్షోభంలో పడింది. అమెరికా విధానాల వలన భారత్ కూడా తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రపంచ బ్యాంకు, ఐ.ఎం.ఎఫ్, అమెరికా చర్యల వలన సగటు వినియోగదారుడు నష్టపోతున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో వినియోగదారులపై భారం పడకుండా భారత్ వంటి దేశాలు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలి. వినియోగదారుడు తన ఆదాయానికి మించి ఖర్చుచేసి ఆర్థికంగా పతనమయ్యే చర్యలను ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలి. కల్తీని అరికట్టి వినియోగదారులకు సరసమైన ధరలకు నాణ్యమైన వస్తుసేవలను అందించాలి. వినియోగదారుల చట్టాలను అమలుపరచడంలో నిర్లిప్తత పనికిరాదు. వినియోగదారుల హక్కులకు భంగమేర్పడుతున్న ప్రస్తుత తరుణంలో ప్రభుత్వాలు పకడ్బందీ చట్టాలతో మోసాల నుండి, అధిక ధరలనుండి, కల్తీకారకాల నుండి వారికి రక్షణ కల్పించాలి. వినియోగదారుడంటే ప్రపంచ ఆర్థికాభివృద్ధికి మూలకారకుడు. వినియోగం లేకపోతే ఉత్పత్తికి విలువ లేదు. అందుకే వినియోగదారుడిని గౌరవిస్తూ, ప్రగతికి బాటలు వేయాలి. వినియోగదారుల రక్షణకై న్యాయస్థానాలు కూడా ఏర్పాడ్డాయి. వినియోగదారుల ఉద్యమం తొలుత అమెరికాలోనే ప్రారం భమైనట్టు చరిత్ర చెబుతుంది. అమెరికాలో మొదటి సారిగా 1920లో వినియోగదారుల సంఘం ఏర్పడింది. ఆస్ట్రేలి యా, ఇంగ్లాండ్, నార్వే, డెన్మార్క్‌లలో కూడా వినియోగదారుల సంఘాలు ఏర్పడ్డాయి. ఆ స్ఫూర్తితోనే వినియోగదారుల ఉద్యమం ప్రపంచమంతా వ్యాపించింది. వినియోగదారుల హక్కుల గురించి ప్రజల్లో చైతన్యం కలిగించే కార్య క్రమాలు ఈనాటివి కావు. భారతదేశంలో ప్రాచీనకాలం నుండే వినియోగదారుల రక్షణకు బీజం పడింది.




ఏదిఏమైనప్పటికీ విజ్ఞానం అభివృద్ధిచెంది, ముద్రణా యంత్రాలు, సమాచార సాధనాలు ప్రజలకు అందుబాటు లోకి వచ్చినతర్వాత ప్రజల ఆలోచనాసరళిలో మార్పుస్పష్టం గా కనిపిస్తు న్నది. తమ న్యాయపరమైన హక్కుల కోసం గళమెత్తే చైత న్యం వెల్లివిరిసింది. 1962, మార్చి15 వతేదీన అప్పటి అమెరికా అధ్యక్షుడు జాన్.ఎఫ్.కెనడీ వస్తు, సేవల విషయం లో కొనుగోలుదారునికి కావలసిన న్యాయపరమైన హక్కుల కోసం అమెరికా కాంగ్రెస్ (దిగువసభ)లో వినియోగదారుల బిల్లును ప్రతిపాదిస్తూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ గురించి ఉత్తేజకరమైన ప్రసంగం చేశారు. కెనడీ చేసిన ప్రసంగ ప్రాముఖ్యతను ప్రపంచం గుర్తించింది. అప్పటి నుండి ప్రతీ ఏడాది మార్చి 15వ తేదీన ప్రపంచ విని యోగదారుల హక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ప్రముఖ అమెరికా రచయిత, రాజకీయవేత్త, వినియోగదారుల హక్కులకై పోరాడిన రాల్ఫ్ నాడార్ వినియోగదారుల హక్కుల పితామహుడిగా పేరొందాడు. భారతదేశంలో ప్రప్రథమంగా వినియోగదారుల చట్టం 1986వ సంవత్సరంలో ఆమోదించబడింది. 1985లో ఐక్యరాజ్యసమితి వినియోగ దారుల హక్కులను గుర్తిస్తూ తీర్మానం చేసి, ఆమోదించడం, దీనిని హర్షిస్తూ అప్పటిభారత ప్రధాని రాజీవ్‌గాంధీ 1986లో లోక్‌సభలో భారతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణకు చట్టం ప్రవేశపెట్టడం జరిగింది. 1986లో భారత్‌లో అమలులోకి వచ్చిన వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం ముఖ్యోద్దేశంలాభాపేక్ష గలవ్యాపారుల దోపిడీని అరికట్టి, వినియోగదారుల హక్కులను, బాధ్యతలను గుర్తు చేసి, వారిని చైతన్యపరచడం, న్యాయం ప్రసాదించడం. ప్రపంచవ్యాప్తంగా మార్చి15 న వినియోగదారుల దినోత్సవం జరుపుకోవడం విదితమే. వస్తువుల ఉత్పత్తిలో నాణ్యతాపరమైన లోపాలు, తూనికలు, కొలతల్లో అవకతవకలు, స్వచ్ఛత లేకపోవడం, ప్రమాదకరమైన వస్తు ఉత్పత్తుల నుండి రక్షణ, ఆరోగ్య పరిరక్షణ వంటివి చట్టబద్ధంగా వినియోగదారుడికి లభించిన హక్కులు. కేవలం కాసులకోసం కక్కుర్తితో వినియోగదారులను దారుణంగా మోసం చేయడం, తూనికలు, కొలతల్లో తేడా నాణ్యతాపరమైన ప్రమాణాలకు తిలోదకాలిచ్చి కల్తీసరుకులను విక్రయించడం, డిమాండ్‌కు తగ్గ రీతిలో సరఫరా చేయకుండా నల్లబజారుకు తరలించి నిత్యావసర వస్తువులను, ఇతర సరుకులను అత్యధిక ధరలకు అమ్మడం వంటి అనైతికమైన ధోరణులపై తమకు జరిగిన అన్యాయాలను ఎదురించి, వినియోగదారుల ఫోరమ్‌లో ఫిర్యాదు చేసుకునే వెసులుబాటు కలగడం ప్రజలకు లభించిన వరం. జాన్‌ఎఫ్ కెనడీ వినియోగదారుల కోసం ప్రవచించిన నినాదాలు, సూత్రాలు వినియోగదారుల ప్రపంచానికొక దశాదిశానిర్దేశం చేశాయి. భారతదేశంలో మహాత్మాగాంధీ వినియోగదారుని ప్రాధాన్యత గురించి కూలంకషంగా వివరించారు. వినియోగదారుడంటే మన గుమ్మం తట్టే సందర్శకుడని, వినియోగదారునివలన ఉత్పత్తిదారుడు లాభపడతాడని, అలాంటి వినియోగదారుడిని గౌరవించడమంటే దేశాన్ని ఆర్థికపథంలో నడిపించడమేనని వివరించారు. అయితే విలువలు నశించిన నేటి వ్యాపార ప్రపంచంలో లాభాలను ఆర్జించడానికి తమ ఉత్పత్తుల పట్ల ప్రజల్లోమక్కువ పెరగడానికి పేరొందిన వ్యక్తులతో వ్యాపార ప్రకటనలు గుప్పిస్తున్నారు. వస్తువుల నాణ్యతను బట్టి కాకుండా సెలబ్రిటీల ఆకర్షణను ఎరగావేసి, వినియోగదారులను పెడదారి పట్టించడం భావ్యంకాదు. మోసపోయే వారుంటే మోసగించే వ్యవస్థలు పుట్టుకొస్తాయి. సురక్షితం కాని వస్తువులపట్ల, మార్కెట్ వ్యూహాలపట్ల, వినియోగదారులను తప్పుదారి పట్టిస్తూ, మోసంచేసే ప్రకటనల పట్ల జాగరూకత వహించేలా వినియోగదారులను అప్రమత్తం చేసి, అవగాహన పెంచే నిమిత్తం జరుగుతున్న ప్రపంచ వినియోగదారుల దినోత్సవ ప్రాధాన్యత గమనించాలి. •

# గ్రీన్‌కార్డుతో 'శాశ్వత నివాసం' అసాధ్యం

## అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్



**వాషింగ్టన్, మార్చి 14:** గ్రీన్‌కార్డు ఉన్న అమెరికా వాసులు నిరవధికంగా ఉండలేరని అగ్రరాజ్యం ఉపాధ్యక్షుడు జెడివాన్స్ వ్యాఖ్యలుచేసారు. ఇప్పటికే ట్రంప్ సర్కారు ఇమ్మిగ్రేషన్ విధానాలపై చర్చ జరుగుతున్నవేళ వాన్స్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గ్రీన్‌కార్డు పొందినంత మాత్రాన వారికి అమెరికాలో నిరంతరం ఉండిపోయే హక్కులేదని, ఇది వాక్ స్వేచ్ఛకు సంబంధించిన అంశం కాదని, జాతీయ భద్రతకు సంబంధించిన విషయం అని అమెరికా పౌరులుగా ఎవరిని మాలో విలీనం చేసుకోవాలో మేం నిర్ణయిస్తామని అన్నారు. అమెరికా చట్టాల ప్రకారం గ్రీన్‌కార్డు పొందిన వ్యక్తినుంచి కొన్ని సందర్భాల్లో దానిని తిరిగి తీసుకోవచ్చుని, నేరాలకు పాల్పడినా సుదీర్ఘకాలం దేశంలో నివసించకపోయినా వలస నిబంధనలు పాటించడంలో విఫలం అయినా ఈ చర్యలు తీసుకోవచ్చు. ఇప్పటికే గ్రీన్‌కార్డుకు పోటీగా ట్రంప్ గోల్డ్‌కార్డ్ విధానం తెచ్చారు. సుదీర్ఘకాలం వేచి ఉండాల్సిన అవసరం లేదని, ఐదు మిలియన్ డాలర్లు చెల్లించి కొనుగోలుచేసి ఈకార్డును పొందవచ్చు. దీనితో అమెరికా పౌరసత్వం కూడా సాధించుకోవచ్చుని ట్రంప్ సర్కారు చెపుతోంది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంపన్నులు, ఎగ్జిక్యూటివ్‌లను ఆకర్షించాలన్నది ట్రంప్ ప్లాన్.

భారత్ లేదా చైనా జపాన్ వంటి దేశాలనుంచి ఒక వ్యక్తి వస్తాడని, ఇక్కడ హార్వర్డ్ లేదా వార్టన్ స్కూల్ ఆఫ్ ఎకానమీలో చదువు కుంటాడు. ఇక్కడి కంపెనీలు ఆతడికి ఆఫర్ లెటర్లు ఇస్తాయి. కానీ ఆతడు ఇక్కడ ఉంటాడో లేదో అన్న హామీలేదని ట్రంప్ ఆనాడు చేసిన వ్యాఖ్యలు కూడా ఉపాధ్యక్షుడు గుర్తుచేసారు. అదే సమయంలో ప్రతిభావంతులైన విదేశీయుల కోసం కంపెనీలు గోల్డ్‌కార్డు కొనుగోలుచేసి వారిని దేశానికి రప్పించుకోవచ్చుని సూచించారు. ఇప్పటికే అమెరికాలో అమలులో ఉన్న ఈబీ-5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ వీసాను ఈ సరికొత్త గోల్డ్‌కార్డు భర్తీచేస్తుంది.

అమెరికా వర్క్ వీసాలను అత్య ధికంగా దక్కించుకుంటున్న దేశాల్లో భారత్ టాప్‌లో ఉంది. అక్టోబరు 2022, సెప్టెంబరు 2023 నాటికి జారీచేసిన వర్క్ వీసాల్లో 72.3 శాతం భారతీయులకే జారీ అయ్యాయి.

**జన్మతఃపౌరసత్వంపై సుప్రీంకోర్టుకు ట్రంప్!**

జన్మతఃపౌరసత్వం రద్దుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పట్టుదలగా ఉన్నారు. తాజాగా తన ఆదేశాలను ఫెడరల్ కోర్టులు నిలిపివేయడాన్ని సవాల్‌చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. యాక్టింగ్ సొలిసిటర్ జనరల్ సారా హారిస్ ఈ పిటిషన్ సాధారణమైనదని అభివర్ణించారు. మూడు దిగువకోర్టుల్లో దాఖలైన పిటిషన్లను వ్యక్తిగత స్థాయికే పరిమితం చేయాలని ఆమె న్యాయస్థానాన్ని కోరారు. అంతేకాక ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగ బద్ధమా కాదా అన్న విషయమై అభిప్రాయం మాత్రం కోరలేదు. ట్రంప్‌జారీచేసిన ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు తీవ్రమైన న్యాయపరచిక్కులు ఎదుర్కొన్నాయి. మేరీల్యాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్ రాష్ట్రాల్లో పిటిషన్లు దాఖలు కావడంతో కోర్టులు ఇంజెక్షన్ ఆర్డర్లు జారీచేసాయి. ఈ ఆదేశాలు దేశ ఎగ్జిక్యూటివ్ విభాగాన్ని రాజానయంగపరమైన విధులు నిర్వహించకుండా అడు ్డకుంటున్నాయన్నారు. ఇటీవలే ట్రంప్‌సర్కారు తొలగించిన పలువురు ప్రొబేషనరీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ఆరు ఏజెన్సీలకు కాలిఫోర్నియాలో న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేసారు. అమెరికా చట్టాలప్రకారం ఆదేశ పౌరులకు పుట్టినవారికి మాత్రమే కాకుండా అమె రికాలో జన్మించిన ప్రతి ఒక్కరికీ అక్కడి పౌర సత్వం లభిస్తుంది. అమెరికా గడ్డపై పుట్టిన వారంతా ఈ దేశ పౌరులే అనే ఉద్దేశ్యంతో 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ద్వారా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటివరకూ ఈ ప్రక్రియ నిరాఘాటంగా కొనసాగింది. ట్రంప్ జారీచేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో బ్రేక్ పడింది.

ట్రంప్ ఉత్తర్వులప్రకారం బిడ్డకు జన్మ నిచ్చే సమయానికి తల్లితండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా ఒకవేళ తండ్రి చట్టబ ద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ శాశ్వతనివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం రాదు. అలాగే తండ్రి శాశ్వత నివాసి అయినా తల్లి తాత్కాలిక వీసామీద అమెరికాలో నివాసం ఉంటున్నా అదే నియమం వర్తిస్తుంది. 2024 చివరినాటికి 5.4 మిలియన్లమంది ప్రవాస భారతీయులు అక్కడ నివసిస్తున్నారు. అమెరికా మొత్తంజనాభాలో 1.47శాతం భారతీయులే. వీరిలో 34శాతం మంది అమెరికాలో పుట్టినవారున్నారు.





ఇస్రో హెడ్ క్వార్టర్స్ గురించి మాట్లాడుతున్న ఛైర్మన్ నారాయణన్

# కక్ష్యలో క్షేమంగా స్పేడెక్స్ ఉపగ్రహాలు

## శాస్త్రవేత్తలను అభినందించిన ఇస్రో ఛైర్మన్


**శ్రీహరికోట (తడ), మార్చి 14 ప్రభాతవార్త:** అంతరిక్షంలో స్పేడెక్స్ ఉపగ్రహాల డాకింగ్, అన్ డాకింగ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన శాస్త్రవేత్తలను ఇస్రోఛైర్మన్ వి.నారాయణన్ అభినందించారు. ఇందుకు భూ కేంద్రాల నుంచి ఎప్పటికప్పుడు నియంత్రించిన ఇస్రో శాస్త్రవేత్తలను ప్రత్యేకించి ఛైర్మన్ కొని యాడారు. బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయం నుంచివివిధ కేంద్రాల డైరెక్టర్లు, శాస్త్రవేత్తలను అభినందిస్తూ ఆయన మాట్లాడారు. ఉపగ్రహాన్ని ఎప్పటికప్పుడు కంటికి రెప్పలా కాపాడుతూ అందులోని పనితీరును విస్తృతంగా విశ్లేషించారని పేర్కొన్నారు. ప్రస్తుతం అన్‌డాకింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత స్పేడెక్స్ ఉపగ్రహాలు కక్ష్యలో క్షేమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఉపగ్రహాలను రూపొందించిన యుఆర్ఎస్‌సి రాకెట్ ప్రయోగ కేంద్రం ఎస్‌డిఎస్‌సి కేంద్రాల పనితీరును కూడా ఆయన మెచ్చుకున్నారు బెంగళూరు, లక్నో, మారిషస్‌లకు చెందిన భూకేంద్రాల నుంచి ఈ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టారు.

# క్రెమ్లిన్ సమీపంలో భవనాన్ని తాకిన ఉక్రెయిన్ డ్రోన్



**మాస్కో, మార్చి 14:** ఓ వైపు శాంతి ప్రయత్నాలు జరగు తుంటే.. వారం వ్యవధిలో రష్యాపై ఉక్రెయిన్ రెండో సారి డ్రోన్లతో దాడికి పాల్పడింది. అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ సమీపంలో ఉన్న భవనాన్ని ఒక డ్రోన్ ఢీకొ ట్టింది. రష్యా అధికారులతో చర్చల కోసం అమెరికా రాయబారి స్టీవ్ విట్‌కాఫ్, మాస్కోకు రహ స్యంగా వెళ్లినట్లు వార్తలు వచ్చిన తరుణంలో ఈ దాడి చోటు చేసుకుంది. కాగా, ఆ డ్రోన్లను తమ వైమానిక దళం అడ్డుకుందని మాస్కో మేయర్ వెల్లడించారు. మూడేళ్లుగా కొనసాగుతున్న యద్ధంలో ఇటీవల రష్యాపై ఉక్రెయిన్.. అతిపెద్ద దాడి చేసింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా సోమవారం రాత్రి వందల డ్రోన్లతో విరుచుకు పడింది. 10 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ చేసిన ఈ దాడులను రష్యా విజయవంతంగా అడ్డు కుం ది. క్షిపణి రక్షణ వ్యవ స్థలతో 337 డ్రోన్లను కూల్చేసింది. ఈ దాడుల కారణంగా ఒకరు మృతి చెందగా 9 మంది గాయపడ్డారు. పలు భవనాలు, కార్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాజధాని మాస్కో లక్ష్యంగానే 70 డ్రోన్లతో ఉక్రె యిన్ దాడులు చేసిందని, వాటిని కూల్చే శామని మేయర్ సెర్గీ సోబియానిన్ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో విమానాశ్రయాల్లో కొద్దిసేపు విమానాలను నియంత్రించాల్సి వచ్చింది. మాస్కో రీజియన్‌లోని డొమోడెడోవో రైల్వేస్టేషన్‌లో రైళ్లను కొద్దిసేపు నిలిపివేశారు.

# భారత్‌పై మరోసారి అక్కసు వెళ్లగక్కిన పాకిస్థాన్



**న్యూఢిల్లీ,మార్చి 14:** పొరుగుదేశాల్లో అస్థిరతకు ప్రయత్నిస్తోందని పాకిస్థాన్ భారత్‌పై మరోసారి నోరుపారేసుకుంది. తక్షణమే స్పందించిన భారత విదేశాంగశాఖ పాక్‌చేస్తున్న నిరాధార ఆరోపణలను తీవ్రంగా వ్యతిరేస్తున్నట్లు ప్రకటించింది. ఉగ్రవాదానికి కేంద్రం ఎక్కడుందో ప్రపంచం మొత్తానికి తెలుసునని విదేశాంగశాఖ అధికారిక ప్రతినిధి రణ్‌ధీర్‌జైస్వాల్ అన్నారు. వారు ఇతరులవైపు వేళ్లుచూపించేముందు తమ అంతర్గత సమస్యలపై దృష్టిసారిస్తేమేలని సూచించారు. బెలూచిస్తాన్‌లోజరిగిన రైలు హైజాక్‌ఘటనపై పాక్ విదేశాంగప్రతినిధి షఫ్‌ఖత్ ఆలీఖాన్ భారత్‌పై తన అక్కసు వెళ్లగక్కారు. భారత్ తమ దేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదం ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. పొరుగుదేశాల్లో అస్థిరత నెలకొల్పేందుకు ప్రయత్నిస్తూ ప్రపంచ వ్యాప్తంగా హత్యాకాండకు పాల్పడుతోందని అన్నారు. గతంలో బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఏ అఘాయిత్యానికి పాల్పడినా భారత్‌వైపు చూపించేవారని ఇపుడు పాక్ విదేశీ విధానంలో ఏమైనా మార్పు ఉంటుందా అన్న ప్రశ్నకు షఫ్‌ఖత్ ఆలీఖాన్ భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కారు. పాకిస్థాన్ విదేశీ విధానంలో ఎలాంటి మార్పులేదన్నారు. భారత మీడియా ఒక విధంగా బిఎల్ఏను కీర్తిస్తోంది. అధికారికంగా కాకపోయినా ఒకవిధంగా ఒకదేశ విధానాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. సుమారు 425 మంది ప్రయాణీకులతో క్వెట్టానుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బలోచ్ లిబరేషన్ ఆర్మీ వేర్పాటువాదులు బోలన్‌ప్రాంతంలో మంగళవారం హైజాక్‌చేసినసంగతి తెలిసిందే. ఈఘటనలో వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు 33 మందిని హతమార్చినట్లు పాకిస్థాన్ సైన్యం పేర్కొంది. రైలు హైజాక్ వెనుక ఆఫ్ఘనిస్తాన్ హస్తం ఉందనేందుకు తమ వద్ద బలమైన ఆధారాలున్నాయని పాక్ విదేశాంగ అధికారప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగమంత్రిత్వశాఖ స్పందించింది. పాక్‌చేస్తున్న నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. పాక్ బాధ్యతా రహిత వ్యాఖ్యలు వారి దిగజారుడు విధానాలకు నిదర్శనమని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించుకోలేని పాక్ ఇతర దేశాలపై నిందలు వేయడం మానుకోవాలని హితవుపలికింది.

# అణ్వాయుధాలను మోహరించండి

## పోలాండ్ అభ్యర్థనకు ట్రంప్ తిరస్కరణ



**వాషింగ్టన్, మార్చి 14:** రష్యా దూకుడుకు కళ్లెం వేసేలా అమెరికా అణ్వాయుధాలను తమ దేశంలో మోహరించాలన్న పోలాండ్ అభ్యర్థనను అమెరికా తిరస్కరించింది. తాజాగా అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఈ విషయాన్ని వెల్లడించారు. పోలాండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ డూడా ఇటీవల మాట్లాడుతూ అమెరికా పశ్చిమ ఐరోపాలో భద్రపర్చిన అణ్వాయుధాలను పోలాండ్‌లో మోహరించవచ్చు అని పేర్కొన్నారు. గతంలో డూడా ఇలాంటి ప్రతిపాదనను జోబైడెన్ వద్ద చేయగా ఆయన అందుకు నిరాకరించారు. తాజగా ఈ అంశంపై అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ స్పందించారు. తాను ఈ అంశంపై అధ్యక్షుడు ట్రంప్‌తో చర్చించినట్లు పేర్కొన్నారు. ఒకవేళ ఐరోపా తూర్పు సరిహద్దులకు అణ్వాయుధాలను విస్తరించాలన్న అభ్యర్థనకు ఆయన మద్దతు ఇస్తే.. తాను షాక్ అవుతానని పేర్కొన్నారు. గత జోబైడెన్ ప్రభుత్వం నిద్రలో నడుస్తూ మనల్ని ఓ అణు సంక్షోభంలోకి తీసుకెళ్లిందని మండిపడ్డారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపాలంటే ప్రశాం తంగా ఉండే నాయకులు కావాలని తెలిపారు. బైడెన్ కార్యవర్గం ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇచ్చి మాస్కో-కీవ్ రక్తసిక్తం అయ్యేలా చేసిందన్నారు. ఇక ట్రంప్ మాత్రం తన మొత్తం కార్యవర్గాన్ని ఈ సంక్షోభంలో మోహరించి.. ఉక్రెయిన్‌కు ఏం కావాలి.. రష్యా డిమాండ్లు ఏమిటీ అనేది అన్వే షిస్తున్నారన్నారు. అసలు ట్రంప్ ఉంటే ఈ యుద్ధమే వచ్చేది కాదని వాన్స్ వెల్లడించారు.

తన సరిహద్దుల్లోకి నాటో కూటమి చొచ్చుకురావడంపై ఇప్పటికే రష్యా గుర్రుగా ఉంది. దీనికితోడు రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య నెల రోజుల కాల్పుల విరమణ దిశగా చర్చలు జరుగుతున్న వేళ పోలాండ్ అణ్వాయుధాలు మోహరించాలని కోరింది.

# ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగిపై హనీట్రాప్

## కీలక సమాచారం లీక్‌చేసిన ఉద్యోగిని అరెస్టు చేసిన యుపి ఎటిఎస్ స్క్వాడ్



**లక్నో, మార్చి 14:** ఉత్తరప్రదేశ్‌లోని యాంటి టెర్రరిజమ్ స్క్వాడ్ ఆర్డనెన్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఒక ఉద్యోగిని అరెస్టుచేసారు. ఫిరోజాబాద్‌లో ఉన్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పాకిస్థాన్ ఐఎస్ఐకు పనిచేస్తున్నట్లు అనుమానాలు రావడంతో నిఘాపెట్టారు. రవీంద్రకుమార్ అనే ఈ ఉద్యోగి అత్యంత రహస్యమైన సమాచారాన్ని గగన్‌యాన్ స్పేస్‌ప్రాజెక్టు సమాచారం మొత్తం పాక్‌కు చేరవేస్తున్నట్లు తేలింది. మిలిటరీ రావాణా, డెలివరీ డ్రోన్, ఇప్పటివరకూ వేసిన ట్రయల్ రన్ సమాచారాన్ని కూడా చేరవేస్తున్నట్లు గుర్తించిన ఎటిఎస్ అధికారులు వెంటనే ఆయన్ను అదుపులోకి తీసుకన్నారు. రవీంద్రకుమార్ అసోసియేట్‌ను కూడా అరెస్టుచేసినట్లు యుపి ఎటిఎస్ చీఫ్ నీలాబ్జా చౌదరి వెల్లడించారు. హనీబీ ట్రాప్‌లోపడిన రవీంద్రకుమార్ ఆ మహిళకోరిన సమాచారం మొత్తం అందచేస్తున్నాడని ఇతర దర్యాప్తు సంస్థలను కూడా అప్రమత్తం చేసారు. ఐఎస్ఐ తరపున నేహా శర్మ అనే కోడ్ నేమ్‌తో ఈ మహిళ పనిచేస్తోంది. మా ఆగ్రా యూనిట్ ప్రాథమికంగా ఇంటరాగేషన్‌చేసిందని, ఆ తర్వాత ఎటిఎస్ హెడ్‌క్వార్టర్లకు తరలించి అక్కడ ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. నేహా పేరిట ఉన్న ఆ మహిళకు కీలకమైన మొత్తం సమాచారం చేరవేసాడని ఎటిఎస్ చీఫ్ తెలిపారు. ఆ మహిళ కాంటాక్టునంబరు రవీంద్రకుమార్‌ఫోన్‌లో సేవ్‌చేసుకున్నాడని, చందన్ స్టోర్‌కీపర్2 అనేపేరిట సేవ్‌చేసాడని శర్మతో ఫేస్‌బుక్‌ద్వారా రవీంద్రకుమార్ కాంటాక్టు అయ్యేవాడని గుర్తించారు. పరిచయం పెరిగిన తర్వాత రవీంద్రకుమార్ వాట్సాప్‌ద్వారా సమాచారం చేరవేసాడని తేలింది. ఐఎస్ఐ మోడల్ సుదీర్ఘకాలంగా ఇలా నిర్వహిస్తోందని హనీట్రాప్‌తో మహిళా ఏజెంట్లుభారత్‌కు చెందిన అత్యంత విలువైన సమాచారాన్ని తస్కరిస్తుంటారని రక్షణ రంగం, నిఘా విభాగాలు, రాకు చెందిన సమాచారంతోపాటు అంతరిక్ష పరిశోధనల సమాచారం కూడా సేకరిస్తున్నట్లు తేలిందన్నారు. దీనితో దేశంలోని అన్ని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు రక్షణరంగ సంబంధిత సంస్థలన్నింటినీ భద్రతా వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేసుకోవాలని హెచ్చరికలు పంపించామని ఎటిఎస్‌చీఫ్ చౌదరి తెలిపారు.

# శివసేన జిల్లా అధ్యక్షుడిపై దుండగుల కాల్పులు

## చికిత్సకు తరలిస్తుండగానే మృతి



**చండీగఢ్, మార్చి 14:** శివసేన జిల్లా అధ్యక్షుడిపై కొందరు వ్యక్తులు కాల్పులుజరిపారు. ఆయన బైక్‌పై వెళుతుండగా వెంబడించి మరీ అతి సమీపంనుంచే కాల్పులుజరిపి హత్యచేసారు. స్థానికంగా కలకలం రేపిన ఈసంఘటన వివరాలిలా ఉన్నాయి. పంజాబ్‌లోని మోగా జిల్లాలో ఈసంఘటన జరిగింది. గురువారం రాత్రి 10 గంటల సమయంలో శివసేన జిల్లా అధ్యక్షుడైన మంగత్‌రాయ్ మంగ ఒకషాపువద్ద పాలుకొంటున్నాడు. ఇంతలో గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు బైక్‌పై అక్కడకు వచ్చారు. మంగత్ రాయ్‌పై కాల్పులుజరిపారు. అయితే ఆయన పక్కన ఉన్న 12 ఏళ్ల బాలుడికి బుల్లెట్ తగలడంతో ఆతడు గాయపడ్డాడు. అప్రమత్తం అయిన మంగత్‌రాయ్ బైక్‌పై అక్కడినుంచి పారిపోయేందుకు ప్రయత్నించాడు. దుండగులు ఆయనను వెంబడించి కాల్పులుజరిపి అక్కడినుంచి పారిపోయారు. రక్తం మడుగులో రోడునడపైపడిన మంగత్‌రాయ్‌ను ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. దుండగుల కాల్పుల్లో గాయపడిన బాలుడిని మోగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తర్వాత మెరుగైన చికిత్సకోసం మరో ఆసుపత్రికి రిఫర్‌చేసారు. శివసేన మంగత్‌రాయ్ హత్యపై పోలీసులు కేసు నమోదుచేసారు. నిందితులను గుర్తించేందుకు ఆప్రాంతంలోని సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. కాగా శివసేన నేతలు రోడ్డుపై బైఠాయించి మంగతరాయ్ హత్యపై నిరసన తెలిపారు.

# ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ ఓ 'అణుశక్తి' : ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 14:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తో తనకు ఇప్ప టికీ మంచి సంబం ధాలు ఉన్నాయని అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొ న్నారు. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టెతో ట్రంప్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా బదులిచ్చారు. కిమ్‌తో సంబంధాలను పునరుద్ధరించే ఆలోచన ఉందా? అని విలేకరి ప్రశ్నించగా.. 'కిమ్ జోంగ్‌ఉన్‌తో నాకు మంచి సంబంధం ఉంది. ఏం జరుగుతుందో చూద్దాం. కానీ, కిమ్ కచ్చితంగా ఒక న్యూక్లియర్ పవర్' అని ట్రంప్ బదులిచ్చారు. ఈ సందర్భంగా రష్యా, చైనా వద్ద ఉన్న అణ్వాయుధాల గురించి ఆయన ప్రస్తావించారు. అణ్వాయుధాల సంఖ్యను తగ్గించగలిగితే అది గొప్ప విజయమని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఎన్ని ఉన్నాయి అనే దానికంటే.. అవి ఇతరుల వద్ద కూడా ఉండటం అవసరమని ట్రంప్ తెలిపారు. కిమ్ అణ్వాయుధాలు చాలా ఉన్నాయన్నారు. భారత్, పాకిస్థాన్ వంటి ఇతర దేశాల వద్ద కూడా ఉన్నాయని, వాటిని ఇతరులకు సైతం ఇవ్వాలని ట్రంప్ పేర్కొన్నారు.

గతంలో ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో కిమ్ విషయంలో పట్టువిడుపులతో వ్యవహరించారు. 2019లో వియత్నాంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. అణ్వాయుధాలు వదిలేసే విషయంలో ఉ.కొరియా వెనక్కి తగ్గకపోవడంతో ఆ చర్చలు విఫలం అయ్యాయి. బైడెన్ అధికారంలోకి వచ్చాక ఇరుదేశాల మధ్య దూరం పెరిగింది. తాజాగా అగ్రరాజ్యం విషయంలో కిమ్ వైఖరి మరింత కఠినంగా మారింది. ట్రంప్‌తో ఎటువంటి వ్యక్తిగత దౌత్యాలు నడపకూడదని ఆయన నిర్ణయించారు.

మరోవైపు దక్షిణ కొరియా-అమెరికా సైనిక విన్యాసాలు, ఉత్తరకొరియా క్షిపణి ప్రయోగాలతో కొరియా ద్వీపకల్పంలో నిత్యం ఉద్రిక్త వాతావరణమే ఉంటుంది. ద.కొరియా-యుఎస్ సైనిక విన్యాసాలను తమపై దాడికి సన్నాహకంగా కిమ్ ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల ద.కొరియాలోని బుసాన్ పోర్టులో అమెరికాకు చెందిన విమాన వాహక నౌకను మోహరించారు. ఇది కిమ్ ప్రభుత్వ ఆగ్రహానికి కారణమైంది. ఈ క్రమంలోనే కిమ్ సోదరి కిమ్ యో జోంగ్ అగ్రరాజ్యం రెచ్చగొట్టే చర్యలు మానుకోవాలని హెచ్చరికలు చేశారు.

## రాజ్‌కోట్ బహుళ అంతస్తుల భవనంలో మంటలు

# ముగ్గురు మృతి, ఒకరి ఆచూకీ గల్లంతు



**రాజ్‌కోట్(గుజరాత్), మార్చి 14:** గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో శుక్రవారం ఉదయం అట్లాంటిస్ భవనంలో మంటలు చెలరేగడంతో ముగ్గురు వ్యక్తులుప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే రాజ్‌కోట్ ఫైర్ ఎమర్జెన్సీ సేవల అధికారులు ప్రమాదస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.


ఎస్పీ బిజె చౌదరి మాట్లాడుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పో యారని, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వీరంతా కూడా భవనంలోని ఒకే ఫ్లాట్‌లో నివసిస్తు న్నారని, ఆఫ్లోర్‌లో అందరినీ ఖాళీచేయించామని తెలిపారు. భవనంలో షార్ట్‌సర్క్యూట్‌వల్ల ఈ మంటలు రేగినట్లు ప్రాథమికంగా అంచనా వేసారు. ప్రస్తుతం మంటలను అదుపులోకి తెచ్చారు. పరిస్థితి సాధారణ స్థాయికి తెచ్చామని, కేసునమోదుచేసి దర్యాప్తుప్రారంభించామని ఎస్పీ చౌదరి చెప్పారు. ఈప్రమాదంలో ఇప్పటికీ ఒక వ్యక్తి ఆచూకీ తెలియలేదని, గాలిస్తున్నట్లు తెలి పారు. అత్యంత రద్దీగా ఉన్న 150 అడుగుల రింగ్‌రోడ్డుప్రాంతంలోని అట్లాంటిస్‌భవనంలో ఈప్రమాదం చోటు చేసుకోవడంతో ఆప్రాంత వాసులంతా భయభ్రాంతులకు లోనయ్యారు.

# యెడ్యూరప్పకు స్వల్ప ఊరట



**బెంగళూరు, మార్చి 14:** మానసిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ఓ బాలికను లైంగికంగా వేధించిన కేసులో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడియూరప్పకు న్యాయస్థానం స్వల్ప ఊరట కల్పించింది. మార్చి 15న పోక్సో కేసు విచారణకు హాజరుకావాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఇటీవల ఆయనను ఆదేశించింది. తాజాగా కర్ణాటక హైకోర్టు ఆ కేసుకు సంబంధించిన సమన్లను నిలిపివేసింది. 17 ఏళ్ల బాలికపై యడియూరప్ప లైంగిక దాడికి పాల్పడినట్లు గతంలో ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఓ మోసం కేసులో సాయం చేయాలంటూ బాధితురాలు, ఆమె తల్లి గత ఏడాది ఫిబ్రవరి 2న యడియూరప్పను కలిశారు. ఆ సమయంలో తన కుమార్తెను బిజెపి నేత బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పోక్సో కేసు నమోదైంది. అయితే ఈ ఆరోపణలను యడియూరప్ప కార్యాలయం ఖండించింది. ఫిర్యాదుదారు గతంలోనూ పలువురిపై ఇలాంటి ఆరోపణలు చేశారని పేర్కొంది.

# హోలీ వేడుకల్లో న్యూజిలాండ్ ప్రధాని



**న్యూజిలాండ్, మార్చి 14:** వయసుతో సంబంధం లేకుండా అందరూ ఎంత ఉత్సాహంగా జరుపుకునే పండుగ హోలీ. శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా హోలీ జరుపు కున్నారు. ఈ క్రమంలో న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లుక్సాన్ సైతం వేడుకల్లో ప్రజలతో కలిసి హోలీ ఆడారు. ఇదిలా ఉండగా మరికొన్ని రోజుల్లో లుక్సాన్ భారత్‌లో పర్యటించనున్నారు. ప్రధాని హోదాలో ఆయన భారత్‌లో పర్య టించడం ఇదే తొలిసారి. తాను భారతదేశానికి పెద్ద అభిమానినని ఆయన పలుమార్లు పేర్కొన్నారు. మార్చి 16 నుంచి 20 వరకు ఈ పర్యటన ఉంటుంది. ఈ సందర్భంగా వాణిజ్యం, రక్షణ సహకారం, ప్రజల మధ్య సంబంధాల విస్తరణ వంటి కీలక విషయాలపై ప్రధాని మోడీతో చర్చించనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. ఆయన ముంబయిని సందర్శించనున్నట్లు తెలుస్తోంది.

# రైల్వేక్రాసింగ్ వద్ద లారీని ఢీకొట్టిన రైలు

## రెండుముక్కలైన లారీ



**ముంబయి, మార్చి 14:** రైల్వేక్రాసింగ్ వద్ద రైలు పట్టాలు దాటేందుకు లారీ డ్రైవర్ ప్రయత్నించాడు. అటుగా వచ్చిన రైలు ఆ లారీని ఢీకొట్టింది. దీనితో ఆ లారీ రెండుముక్కలయింది. రైలు ఇంజిన్ ముందుభాగంవద్ద పొగలు వచ్చాయి. ఈ ప్రమాదంలో ఎలాంటిప్రాణనష్టం జరగలేదు. మహారాష్ట్రలోని జల్గాంవ్ జిల్లాలో ఈసంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం 4.30 గంటల సమయంలో బోద్వాడ్ రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే క్రాసింగ్‌వద్ద గోధుమల లోడ్‌తో ఉన్న లారీ రైలు పట్టాలు దాటేందుకు ప్రయత్నించింది. ఇంతలో అటుగా వచ్చిన ముంబయి అమరావతి ఎక్స్‌ప్రెస్ ఆలారీని ఢీకొట్టింది. కాగా ఈప్రమాదంలో ఆ లారీ రెండు ముక్కలయింది. రైలు ఇంజిన్ ముందు భాగం వద్ద పొగలు వచ్చాయి. ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే రైల్వే అధి కారులు అక్కడకు చేరుకున్నారు. రైలు ప్రయాణీకులు లారీడ్రైవర్ సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. బ్రిడ్జి అందు బాటులోకి రావడంతో రైల్వేక్రాసింగ్ వినియోగంలో లేదని చెప్పారు. అయినప్పటికీ లారీ అటుగా వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగినట్లు వివరిం చారు. మరోవైపు రైలు ఢీకొనడంతో పట్టాలపై విరిగిపడిన లారీని క్రేన్‌సాయంతో తొలగించారు. దీనితో కొన్ని గం టలపాటురైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగినట్లు రైల్వే అధికారులు తెలి పారు. ఈ సం ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా ఈప్రమాదానికి సంబంధించిన విడియోక్లిప్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది.

# జనాభా గణనలో మాలలకు, ఆది ఆంధ్రులకు తీవ్ర అన్యాయం

**విజయవాడ, మార్చి 14, ప్రభాతవార్త :** జనాభా గణనలో మాల, ఆది ఆంధ్రులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ మాల ఉద్యోగుల సంఘం ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ అధ్యక్షుడు నూతలపాటి జగదీష్ , కార్యదర్శి అనిల్ కుమార్ అంబటి తదితర నేతలు శుక్రవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ ఉపవర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమీషన్ ప్రతిపాదించిన రెల్లికులానికి ఒక శాతం, మాదిగలకు ఆరున్నర శాతం, మాలలకు ఏడున్నర శాతం రిజర్వేషన్లను ఉపవర్గీకరించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టు విదించిన నిబంధనలను పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ఉపవర్గీకరణ చేస్తామనే వార్త విడుదల చేశారన్నారు. ఏపిలో జరిగిన జనగణనలో మాల జనాభాను కావాలనే తగ్గించినట్లు గణాంకాల ప్రకారం స్పష్టంగా తెలుస్తోందని ఆరోపించారు. మాలల జనాభా తగ్గించిన అక్రమ జనగణనలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మా హక్కుల కోసం అవసరమైతే న్యాయపోరాటానికి వెళతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిల భారత మాల సంఘాల జెఏసి చైర్మన్ ఉప్పులేటి దేవి ప్రసాద్, ఏపి మాల ఉద్యోగుల సంఘం ట్రెజరీ వై శ్యాం కుమార్, ఇండియన్ లేబర్ పార్టీ అధ్యక్షుడు డా ముద్ద అంకయ్య, సంఘం గౌరవాధ్యక్షుడు బేతాళ సుదర్శనం, పలువురు మాల సంఘ నేతలు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఏపి మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నూతలపాటి జగదీష్



# మేడిపల్లి, కమలాపూర్ అడవుల్లో పులి భయం

### పులి అడుగులను గుర్తించి అవగాహన కల్పించిన అటవీ అధికారులు

**కాటారం, మార్చి 14, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిపల్లి, భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లుగా అటవీ శాఖ అధికారులు పేర్కొన్నారు. మహదేవపూర్, కాటారం మండలాల్లో సంచరించిస్తున్న పులి ఆ ప్రాంతం అటవీ ప్రాంతం తో పాటు మలహార్ మండల అటవీ ప్రాంతాన్ని చుట్టేస్తూ తన ఉనికిని చాటుకుంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా మేడిపల్లి, కమలాపూర్ అటవీ ప్రాంతాల్లో పులి సంచరించడం ఆయా మండలాల్లో కలకలం సృష్టిస్తోంది. ఈ క్రమంలో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు పులి అడుగు జాడలను గుర్తించి పశువుల కాపర్లు అడవుల్లోకి వెళ్లోద్దని సూచిస్తున్నట్లు అటవీ రేంజ్ అధికారి నరేష్, సెక్షన్ అధికారి సంతోష్, బీట్ అధికారి సరిత తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బిఆర్‌ఎస్ ఆందోళన

### కేడర్‌కు ధన్యవాదాలు తెలిపిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 14:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని శాసనసభ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేయడంపై శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదిలాబాద్ టూ ఆలంపూర్ తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మలను కాలబెట్టారు. ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నినదించారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం అన్నారు. ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న బీఆర్ఎస్ గొంతు నొక్కేందుకే సిఎం రేవంత్ రెడ్డి సస్పెన్షన్లను ఆయుధంగా మలుచుకున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలకు ప్రతిరూపమైన అసెంబ్లీని తన నియంతృత్వ పోకడలతో రేవంత్‌రెడ్డి భ్రష్టుపట్టించారని విరుచుకుపడ్డారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా చెప్పుకోవడానికి ఒక్క మంచి పని కూడా చెయ్యని రేవంత్ రెడ్డి, తన చేతకానితనం బయటపడొద్దనే అసెంబ్లీలో బీఆర్ఎస్ నాయకులపై కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కితే ప్రజా కోర్టులో తేల్చుకుంటామన్నారు. పార్టీ పిలుపు మేరకు తెలంగాణ గ్రామ గ్రామాన సమరోత్సాహంతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వాన్ని ఎండగట్టారని, కార్యకర్తలు, నాయకులకు కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను, హామీల అమలు మోసాన్ని ఇదే స్ఫూర్తితో ఎప్పటికప్పుడు ఎండగడదామని పిలుపునిచ్చారు.

# గ్రేటర్‌లో కొనసాగుతున్న ఆపరేషన్ రోప్

### రహదారుల వెంట సుదీర్ఘకాలంగా వున్న వాహనాల తొలగింపు

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** జంటనగరాలలో రహదారుల పక్కన సుదీర్ఘకాలంగా పడివుండి ట్రాఫిక్‌కు ఇబ్బందికరంగా మారిన వాహనాలను తొల గించేందుకు ట్రాఫిక్ పోలీసులు చేబట్టిన ఆపరేషన్ రోప్‌కు ఆయా ప్రాంతాల ప్రజల నుంచి అనూహ్య స్పందన రాసాగింది. రోడ్ల పక్కన నెలల తరబడి పడి వుండడంతోపాటు వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిన ఈ తరహా వాహనాల గురించి ఆయా ప్రాంతాల ప్రజలు 9010203626 లేదా 8712660600కు ఫిర్యాదు చేయాలని ట్రాఫిక్ పోలీసు విభాగం ఇటీవల వెల్లడించడం తెలిసిందే.

దీనిపై ఇప్పటివరకు 15 ఫిర్యాదులు అందగా వీటిని పరిశీలించిన ట్రాఫిక్ పోలీసులు ఐదు వాహనాలను తొ లగించి సమీప పోలీసు స్టేషన్‌లకు తరలించారు. ఇదే సమయంలో సమీప పోలీసులకు కూడా ప్రజలు తమ తమ ప్రాంతాలలో రోడ్ల పక్కన వున్న వాహనాల గురించి ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ తరహా వాహనాలపై ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించాలని సిటీ ట్రాఫిక్ జాయింట్ పోలీసు కమిషనర్ జోయల్ డేవిస్ కోరారు.

# స్పీకర్ పట్ల అనుచితంగా ప్రవర్తించిన జగదీశ్‌రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలి

### కాంగ్రెస్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** శాసనసభలో స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను ఏకావచనంతో అవమాన పరిచిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అసెంబ్లీ సభ్యత్వం రద్దు చేయాలని కాంగ్రెస్ ఎంపి మల్లు రవి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి దళితుల పట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. దళిత ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పిన కెసిఆర్ తర్వాత వారికి పాలన చేయ రాదని అవమానపరిచి తానే సిఎం అయ్యారని అన్నారు. గతంలో దళిత ఉపముఖ్యమంత్రి రాజయ్యను బర్తరఫ్ చేసి అవమానపరిచారని అన్నారు. 2017లో దళిత ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సభ్యత్వం రద్దు చేశారన్నారు.

# ఏప్రిల్ 9 నుంచి ఎస్‌ఎ-2 పరీక్షలు

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రం లోని 1 నుంచి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు ఏప్రిల్ 9 నుంచి సమ్మెటీవ్ అసెస్ మెంట్ (ఎస్ ఏ)-2 పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 17 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఇందుకు సంబంధించిన పరీక్షల టైమ్ టేబుల్‌ను పాఠశాల విద్య డైరక్టర్ ఈవి నరసింహారెడ్డి విడుదల చేశారు. 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు.. 8వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 11.45 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. 9వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఎస్‌ఏ-2 పరీక్షలను నిర్వహిస్తారు. 9వ తరగతి విద్యార్థులు జనరల్ సైన్స్‌ను రెండు రోజులు నిర్వహించనున్నారు. పేపర్-1 ఫిజిక్స్‌ను ఏప్రిల్ 15న ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు .. పేపర్-2 బయలాజికల్ సైన్స్ పరీక్షను ఏప్రిల్ 16న ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు నిర్వహిస్తారు. ఏప్రిల్ 17న పరీక్షలు ముగియనున్నాయి. పరీక్షల తర్వాత జవాబు ప త్రాలను మూల్యాంకనంచేసి ఏప్రిల్ 23న ఫలి తా లు వెల్లడించనున్నారు.



యవాడలో మాజీ ఎంపీ జీవీఎల్ నర్సింహారావు నివాసంలో హోలీ మిలన్ కార్యక్రమంలో కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘవాల్

# ప్రేమానుబంధాలకు ప్రతిరూపం 'హోలీ'

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** మానవీయ సంబంధాల్లోని ప్రేమానుబంధాలకు ప్రతిరూపం హోలీ పర్వదినమని కేంద్ర న్యాయ , పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ అన్నారు.ఇది కులమతాలకతీతంగా సాగే ఓ సత్సంప్రదాయక పర్వదినమన్నారు.మానవ భావోద్వేగాలను అణచివేస్తూ మనిషికి,మనిషికి మమతానురాగాల విలువను తెలియజేస్తుందన్నారు. బీజేపీ మాజీ ఎంపీ జీవీఎల్ నర్సింహారావు నివాసంలో హోలీ మిలన్ కార్యక్రమం ఘనంగా జరిగింది., రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి, బిజెపి ఎమ్మెల్యే ఎన్ ఈశ్వర రావు లు కేంద్రమంత్రితో పాటుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలందరికి కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.కార్యకర్తలు అందరితో మాట్లాడారు.హోలీ భారతీయ సంస్కృతి ని ఇనుమడింప చేస్తుంది అన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుదగ్గుబాటి పురంధేశ్వరి ,దేశ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.ఉత్తరాది లో పండుగగా హోలీ ని జరుపుకుంటారు. మనం హోలీని శ్రీరామ నవమి పండగకి ముందొచ్చే వసంతోత్సవంగానూ ఘనంగా నిర్వహించుకుంటామన్నారు.ప్రాంతాలకు అతీతంగా పండుగ జరుపుకునే పండుగ హోలీ సహ బాతృత్వం సందేశంతో ముందుకు వెళ్లాలన్నారు.అప్పుడే శ్రేష్టమైన భారత్ సాకారమవుతుందిసబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటూ అందరినీ కలుపుకుంటూ ముందుకు వెళ్లాలనేది ప్రధాని మోదీ సందేశమన్నారు. బీజేపీ భావన కూడా ఇదే నేతలంతా ఈమార్గంలో వెళ్లాలన్నారు. అంతా కలసి ఉండాలనే సందేశంతో ప్రజలంతా ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నామన్నారు. బిజెపి ఎమ్మెల్యే ఎన్ ఈశ్వర రావు ఎన్ డి ఎ ప్రభుత్వం లో తొలి హోలీ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు జివిఎల్ నరసింహారావుమాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా, తారతమ్య భేదాలు లేకుండా జరుపుకునే ఖర్చులేని పండుగ హోలీహోలీ ఇతర ప్రాంతాల పండుగ అనుకోకూడదన్నారు.శీతాకాలం నుంచీ వసంతకాలానికి మారే రోజుల్లో జరుపుకునే పండుగ హోలీఇది హిందువుల పండుగే అయినా అన్ని మతాల వారూ జరుపుకుంటున్నారునరేంద్ర మోదీ పాలన, ఏపీలో చంద్రబాబు నాయకత్వంలో పాలన కారణంగా ఏపీ విశేషమైన అభివృద్ధి ని సాధిస్తుందిరానున్న నాలుగేళ్ళలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఏపీ అభివృద్ధి జరుగుతుందిహోలీ పండుగను

ఉత్తర భారతదేశం తో సమానంగా ఏపీలోనూ తెలియాలని నిర్వహిస్తున్నాంఎంపి పురందేశ్వరి, కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ వచ్చారుఈరోజు హోలీ పండుగ మాత్రమే... ఈకార్యక్రమంలో బిజెపి మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం, ఉప్పలపాటి శ్రీ నివాస్ రాజు, మువ్వల వెంకట సుబ్బయ్య, రమేష్, పీయూష్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.



దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెంకటపాలెం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

# ఆధ్యాత్మిక నగరంగా అమరావతి

### - దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** సీఆర్డీడిఎ పరిధిలోని వెంకటపాలెంలోని టిటిడి ఆధ్వర్యంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 15 న జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవంతో ఆధ్యాత్మిక నగరంగా అమరావతి మారనుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సమీపంలోమంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్ర రాజధానిలో టిటిడి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టిటిడి ఆలయాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడంలో భాగంగా ఏపీలో మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక టిటిడి ఎస్వీ ఆలయంలో అత్యంత వైభవంగా శ్రీనివాస కళ్యాణమహోత్సవాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించి అందుకు తగ్గట్టుగా టిటిడి ఏర్పాట్లు చేపట్టిందన్నారు. శ్రీవారి ఆశీస్సులతో అమరావతి నగర నిర్మాణానికి వేగంగా అడుగులు వేసేందుకు నాంది పలకనున్నారని తెలిపారు. ఈ కళ్యాణోత్సవం వేడుకకు సీఆర్డీఏ పరిధిలోని 24 గ్రామాల కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఉన్నతాధికారులు కుటుంబ సభ్యులతో రావాలని కోరారు. శ్రీనివాస కళ్యాణోత్సవానికి ఎల్లుండి మధ్యాహ్నంకు ఏర్పాట్లు పూర్తి కానున్నాయని ఆయన చెప్పారు. అంతకు ముందు కల్యాణ వేదిక ప్రాంగణాన్ని మంత్రుల బృందం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోంమంత్రి వి.అనిత, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రి పి.నారాయణ, టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, మాజీ ఎంపీ పనబాక లక్ష్మి, ఎం.శాంతారామ్, ఎం.ఎస్.రాజు, తుళ్ళూరు ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, ఈవో జె. శ్యామల రావు, డిఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, దేవాదాయ శాఖ కార్యదర్శి వినయ్ చంద్, జిల్లా కలెక్టర్ శ్రీ నాగలక్ష్మి, టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం, ఎస్పీ సతీష్ కుమార్ తదితర అధికారులు పరిశీలించారు.



గంజాయితో తయారుచేసిన ఐస్‌క్రీమ్ బాక్సులు

# హోలీ ముసుగులో గంజాయి వినియోగం

### ఎస్టీఎఫ్ దాడులతో వెలుగుచూసిన నిజాలు

### గంజాయితో తయారుచేసిన కుల్ఫీ ఐస్‌క్రీమ్, బాల్స్ స్వాధీనం

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త :** హోలీ అంటేనే రంగుల పండుగ. తెలంగాణ మహా రాజధాని హైదరాబాదులో విభిన్న రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు విభిన్న రీతుల్లో హోలీ సంబరాలు జరుపుకుంటారు.కానీ, తెలం గాణ ప్రజల హోలీకి భిన్నంగా లోయర్ దూల్‌పేటలోని మల్చి పురాలో కుల్ఫీ ఐస్ క్రీమ్‌లో గంజాయి, బర్ఫీ స్వీట్‌లో గంజాయి, సిల్వర్ కోటెడ్ బాల్స్‌లో గంజాయి వినియోగిస్తూ సంబరాలు జరుపుకుంటున్న సమాచారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులకు అందింది.దీంతో ఎస్‌టిఎఫ్ఎ టీం అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు గంజాయి ముసుగులో జరుగుతున్న హోలీ వేడుకల్లో దాడులు నిర్వహించి గంజా యితో తయారైన వాటిని 100 కుల్ఫీ ఐస్ క్రీమ్‌లను, 72 బర్ఫీ స్వీట్‌లను, సిల్వర్ కోటెడ్ బాల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.నిత్యం కుల్ఫీ ఐస్‌క్రీమ్ అమ్మే సత్యనారాయణ సింగ్ అనే వ్యక్తి గంజాయితో గంజాయిని మిక్స్ చేసిన కుల్ఫీ ఐస్ క్రీమ్ అమ్మకాలు జరుపుతున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలీడర్ అంజిరెడ్డి తెలిపారు. గంజాయితో తయారైన వీటిని స్వాధీనం చేసుకొని అమ్మకాలు నిర్వహించే సత్యనారాయణ పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.గంజాయి వినియోగంతో సంబరాలు జరుపుకుంటున్న కుల్ఫీ ఐస్ క్రీమ్ గంజాయి బర్ఫీ చాక్లెట్లను స్వాధీనం చేసుకున్న సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్ వివి. కమలాహసన్‌రెడ్డి అభినందించారు.

# హిందీ పరీక్ష రాసేందుకు మరో అవకాశం

### 12వ తరగతి విద్యార్థులకు అవకాశమిచ్చిన సిబిఎస్‌ఇ

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** హోలీ పండగ కారణంగా శుక్రవారం నాటి హిందీ పరీక్షకు హాజరు కాలేకపోతున్న సిబిఎస్‌ఈ 12వ తరగతి విద్యా ర్థులకు బోర్డు మరో అవకాశం కల్పించనుంది. హోలీ పండుగ నేపథ్యంలో శుక్రవారం పరీక్షకి హాజరుకాలేకపోతున్న వారికి మరో అవకాశం ఇస్తామని సిబిఎస్‌ఈ బోర్డు వెల్లడించింది. ఈ నెల14న హోలీ పండగ నిర్వహించ నున్నప్పటికీ దేశంలోని కొన్ని ప్రాంతాల్లో పండగ మార్చి 15న జరుపుకోబోతున్నారు. మరికొన్ని చోట్ల పండగ సంబరాలు నెల 15 వరకూ కొనసాగుతాయని సిబిస్‌ఈ పరీక్ష కంట్రోలర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షను షెడ్యూలు ప్రకారమే నిర్వహించాలని.

. నిర్ణయించిన నేపథ్యంలో.. ఈ నెల 15న హోలీ కారణంగా పరీక్షలో పాల్గొనలేకపోయిన వారికి మరో తేదీన పరీక్ష రాసే అవకాశం కల్పిస్తామని సిఓఇ ప్రకటనలో తెలిపారు.

# జిల్లా ఆరోగ్యసేవల సమన్వయకర్తల (డిసిహెచ్‌ఎస్) పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభం

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లా స్థాయిలో ఏర్పడిన జిల్లా ఆరోగ్యసేవల సమన్వయకర్తల (డిసిహెచ్ఎస్) పోస్టుల భర్తీ ప్రక్రియ శుక్రవారం వైద్యఆరోగ్యశాఖ చేపట్టింది. ఇందులో 9మంది ప్రభుత్వ డాక్టర్లు పదోన్నతి పొందారు. పదోన్నతులను రాష్ట్ర వైద్యారోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు. పదోన్నతులకు సంబంధించిన ప్రతిపాదనలను మంత్రి పరిశీలించారు. అర్హులైన 85మందిలో 50మంది డిసిహెచ్ఎస్‌గా పదోన్నతికి నిరాకరించినట్లు గమనించారు. అర్హత కలిగిన వైద్యుల్లో 59శాతం మంది పదోన్నతికి ఇష్టపడకపోవడం పట్ల మంత్రి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల చేపట్టిన పదోన్నతుల ప్రక్రియలో కూడా 33శాతంమంది అర్హత కలిగిన వైద్యులు ప్రొఫెసర్లుగా పదోన్నతికి నిరాకరించారు. తాజాగా డిసిహెచ్ఎస్‌గా పదోన్నతికి నిరాకరించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ విషయంపై పదోన్నతికి అర్హులైన వైద్యులు తమకు నచ్చిన ప్రదేశంలో పోస్టింగ్ పొందే వరకు అదే విధంగా తిరస్కరిస్తున్నారని ఉన్నతాధికారులుమంత్రికి అందజేసిన నివేదికలో పేర్కొన్నారు. ఈ పరిస్థితిని నిశితంగా పరిశీలించి అవసరమైన పరిష్కార చర్యలు చేపట్టాలని మంత్రి సత్యకుమార్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సిహెచ్‌సిలు), జిల్లా, ఏరియా ఆసుపత్రుల పనితీరును జిల్లా ఆరోగ్యసేవల సమన్వయకర్తలు పర్యవేక్షించనున్నారు. సెకండరీ హెల్త్ డైరెక్టర్ కింద పనిచేసే సిహెచ్‌సి, జిల్లా ఏరియా ఆసుపత్రులు 224 ఉన్నాయి.

సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (సిఎస్‌ఎస్) హోదాలో మూడేళ్లపాటు సేవలందించి పదవీవిరమణకు ముందు రెండేళ్ల సర్వీస్ మిగిలి ఉన్న వైద్యులు డిసిహెచ్ఎస్‌గా పదోన్నతికి అర్హులవుతారు. ప్రస్తుతం శ్రీకాకుళం,

విజయనగరం, తూర్పుగోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల డిసిహెచ్ఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో త్వరలో ఖాళీలేర్పడతాయని వైద్యారోగ్యశాఖ పేర్కొంది.

# నిజామాబాద్‌లో కస్టోడియల్ మరణం

### పోలీసుల విచారణలో సైబర్ నేరగాడి మృతి

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లాలో పోలీసు కస్టడీలో వున్న ఓ నిందితుడు గురువారం రాత్రి అనుమానాస్పదంగా మరణించాడు. సైబర్ నే రాలకు సంబంధించిన కేసులో ఇతను



అలకుంట సంపత్

నిందితుడుకాగా కస్టడీ విచారణ సమ యంలో అస్వస్తతకు లోనవడంతో ఆసుపత్రికి తరలించగా అక్కడ చనిపోయాడు. ఇతను గుండెపోటుతో చనిపోయాడని ప్రభుత్వ వైద్యులు వెల్లడించారు. దీనిపై జుడిషియల్ విచారణకు నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య ఆదేశించారు. వివరాలు ఇలావున్నాయి. నిజామాబాద్ జిల్లా జగిత్యాలకు చెందిన అలకుంట సంపత్ (31) తానుండే ప్రాంతంలోనే శ్రీరామ ఇంటర్నేషనల్ మ్యాన్ పవర్ కన్సల్టన్సీ పేరుతో ఒక సంస్థను స్థాపించి నిరుద్యోగులను సైబర్ నేరగాళ్లకు అడ్డాగా వున్న థాయ్‌లాండ్, మియన్మార్, లావోస్ దేశాలకు పంపుతున్నాడు. ఇప్పటి వరకు ఇతను ఇద్దరు యువకు లను విదేశాల్లో ఉన్నత ఉద్యోగం పేరిట అక్కడికి పంపగా వారు ఆ దేశాల్లో సైబర్ నేరగాళ్ల వద్ద బందీలుగా మారి నానా కష్టాలు పడుతున్నారు. సంపత్ పంపిన ఇ ద్దరు తమ ఆవేదనను కుటుంబీకులకు చెప్పగా వారు దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు సంపత్‌పై నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైం పోలీసు స్టే షన్‌లో కేసు నమోదు చేశారు. నిందితుడిపై వరంగల్‌లోనూ ఇదే తరహా కేసు వుందని పోలీసులు తెలిపారు. నిజామాబాద్‌లో నమోదైన కేసులో సంపత్‌ను అరెస్టు చేసి రిమాం డుకు తరలించారు. కాగా కస్టడీ విచారణలో భాగంగా సంపత్‌ను ఈ నెల 12వ తేదీన జైలు నుంచి తమ అదుపులోకి తీసుకున్న పోలీసులు అతని గోల్‌మాల్ వ్యవహారాలపై విచారణ చేబట్టారు. ఇందులో భాగంగా గురువారం నాడు జగి త్యాలకు అతన్ని తీసుకుపోయి తిరిగి నిజామాబాద్‌కు తీసుకువస్తుండగా మార్గ మధ్యంలో తనకు అస్వస్థతగా వుందని చెప్పడంతో రాత్రి పదిగంటల సమ యంలో అతన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స చేస్తుం డగా వున్నట్లుండి గుండెపోటుతో చనిపోయాడు. కాగా ఈ ఘటన తరువాత సంపత్ కుటుంబీకులు పోలీసుస్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. కాగా పోలీసు కస్టడీలో సంపత్ మరణించిన ఉదంతంపై జుడిషియల్ విచారణకు పోలీసు కమిషనర్ సాయిచైతన్య ఆదేశించారు. దీనిపై డిఎస్‌పి స్థాయి అధికారి నేతృత్వం వహిస్తారని ఆయన తెలిపారు. సంపత్ మృతదేహాన్ని ఫోరెన్సిక్ వైద్యులు పోస్టుమార్టం చేయగా గుండెపోటుతో చనిపోయినట్లు వెల్లడయ్యిందని ఆయన తెలిపారు.

# విమానం ఇంజిన్‌లోమంటలు!

**డెన్వర్(అమెరికా), మార్చి 14:** దేశంలోని డెన్వర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఒక విమానానికి త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. విమానాశ్రయం గేటువద్ద దిగిన విమానంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తం అయిన సిబ్బంది వెంటనే ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ద్వారా ప్రయాణీకులను బయటకు పంపించారు. విమానం రెక్కపై నిలబడిన ప్రయాణికులను సిబ్బంది కిందకు దింపుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో బయటకు వచ్చాయి. అదృష్టవశాత్తూ ఈఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తుచేపట్టినట్లు తెలిపారు. అమెరికా కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం 5.15 గంటల ప్రాం తంలో ఈ ఘటన చోటు చేసు కుంది. కొలరాబో స్ప్రింగ్స్ ఎయిర్‌పోర్టు నుంచి డాలర్ ఫోర్ట్‌వర్త్‌కు బయలు దేరిన అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమా నంలో సాంకేతిక సమస్య తలె త్తింది. ఇంజిన్‌లో వైబ్రేషన్స్ రావడంతో విమానం డెన్వర్‌కు మళ్లించి అత్యవసరంగా ల్యాండింగ్ చేసారు. ఎయిర్ పోర్టులోని టాక్సీయింగ్ ప్రాంతంలో విమానం దిగిన వెంటనే ఇంజిన్‌లో మంటలు రేగాయి. అందరూ చూస్తుండగానే విమానం దగ్ధం అయింది.

సిబ్బంది ప్రయాణికులను అత్యవసర ద్వారాల మీదుగా బయటకు తీసుకు వచ్చారు. అదృష్టవశాత్తూ ఈఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని అధికా రులు తెలిపారు. ఘటన సమయంలో విమానంలో 172 మంది ప్రయాణికులు ఆరుగురు సిబ్బంది ఉన్నారు. అగ్నిమాపక సిబ్బంది ఎంతో కష్టపడి మంటలను అదుపుచేయాల్సి వచ్చింది.

# జొన్న టెండర్ల రద్దు

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త :** జొన్నలకు సంబంధించి విక్రయ టెండర్లు రద్దు చేస్తూ రాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్) కీలక నిర్ణయం తీసుకుంది. గుత్తేదారులు తక్కువ ధర కోట్ చేయడంతో ఈ టెండర్లు రద్దు చేసినట్లు మార్క్‌ఫెడ్ అధికారులు తెలిపారు. కాగా 2023-24 యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుల నుంచి కనీస మద్దతు ధరకు 94 వేల మెట్రిక్ టన్నుల జొన్నలను మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసింది. వీటిని వేలంపాట ద్వారా విక్రయిం చేందుకు టెండర్లు పిలిచింది. తొలిసారి టెండరు నోటిఫికేషన్ విడుదల చేస్తే అందులో 15 మంది గుత్తేదారులు పాల్గొన్నారు. క్వింటాలుకు 1,800 రూపాయలు చొప్పున కోట్ చేశారు.

# ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించని బిఆర్ఎస్

## అసెంబ్లీ స్పీకర్ పట్ల అమర్యాదకర తీరుపై

### బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతిపక్ష బిఆర్ఎస్ ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించడం లేదని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. చట్టసభల్లో శాసన సభకు నాయకుడు ముఖ్యమంత్రి కొనసాగుతుండగా.. సభకు అధిపతి స్పీకర్ ఉంటారని అన్నారు. అటువంటి స్పీకర్‌ని పట్టుకొని .. సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమన్నారు. స్పీకర్ మీకు అవకాశం ఇచ్చి .. మాట్లాడిన మాటలు పొరపాటు అంటుంటే .. అవును సభ మీది కాదని మాట్లాడుతూ కనీసం నన్ను సంప్రదించ లేదు చెప్పుకోవడానికి అవకాశం కూడా ఇవ్వలేదు మాట్లాడుతున్నారని పొన్నం జగదీష్‌రెడ్డిపై మండి పడ్డారు.

ఇవన్నీ గమనిస్తున్న బిఆర్ఎస్ నాయ కత్వం.. జగదీశ్‌రెడ్డి చేసింది తప్పని.. స్పీకర్‌ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్లే శుక్రవారం నిరసనలు తెలుపుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం రావాలని.. సభలో ఏవిధంగా ఉండాలి.. సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నా రని.. దీనిని ప్రజలు గమనించాలన్నారు. సభకు కొన్ని సంప్రదాయాలు, పద్ధతులు ఉంటాయన్నారు.

ఉదాహరణకు అబద్ధం అనడానికి కూడా వీలు లేదని.. సత్యదూరం అనాలని గుర్తు చేశారు. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారని.. ఇదే బిఆర్ఎస్ .. గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేశారని.. ఇద్దరు సభ్యులను తొలగించి భర్తరఫ్ చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేస్తూ.. ప్రజాస్వామ్యంలో దానిని మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ఇటువంటి మాటలు వద్దని.. ఇటువంటి నిరసనలు బిఆర్ఎస్‌కి మంచిది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు.

## ఫ్రెండ్స్‌తో యంగ్ రేవంత్‌రెడ్డి హోలీ సంబరాలు..

### నాటి ఆప్తమిత్రులతో కలిసి వసంతకేళీ ఫోటో వైరల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 14:** తెలంగాణ వ్యాప్తంగా హోలీ వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. హోలీ సంబరాలు జరుపుకుంటున్న ఫోటోలను,నెటిజన్‌లు సోషల్ మీడియాలో పంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. సిఎం రేవంత్‌రెడ్డి యంగ్ ఏజ్‌లో ఫ్రెండ్స్‌తో హోలీ సంబరాలు చేసుకున్న ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. రేవంత్‌రెడ్డి చదువుకునే రోజుల్లో, తన స్నేహితులతో కలిసి హోలీ పండు జరుపుకున్న ఫోటోలు ప్రస్తుతం నెట్టింట కాంగ్రెస్ శ్రేణులు షేర్ చేస్తున్నారు. పూర్తిగా రంగులతో కూడిన రేవంత్‌రెడ్డి ఫోటోలు,సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వనపర్తిలో హైస్కూల్, ఇంటర్ పూర్తి చేసి, 1989లో హైదరాబాద్‌లోని దోమలగూడలోని ఏవీ కాలేజీలో బిఏ చదివారు. మూడేళ్ల పాటు అదే కాలేజీలో చదివి ఏబివిపి విద్యార్థి సంఘం నాయకుడిగా విద్యారంగం సమస్యలపై పోరాటం చేసి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. నాటి ఆప్తమిత్రులతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కలిసి హోలి ఆడిన ఫోటోలను కాంగ్రెస్ శ్రేణులు ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా సిఎం తన మిత్రులందరికీ సిఎం రేవంత్‌రెడ్డి హోలి పండుగ శుభాకాంక్షలు ట్విట్టర్ ద్వారా తెలిపారు. 'మనం ఎవరి కడుపులో పుడతామన్నది దేవుని నిర్ణయం. మనం ఎవరితో చెలిమి చేయగలం, మన పట్టుదలతో ఏమేమి సాధించగలమనేది పూర్తిగా మన నిర్ణయమే. ఒక లక్ష్యం, దూర దృష్టి, పట్టుదల, కృషి ఉంటే...! నాటి ఆప్తమిత్రులతో... భవిష్యత్తు తెలంగాణ మార్గదర్శకులు... నేటి ప్రజానాయకుడు ఎనుముల రేవంత్‌రెడ్డి అంటూ ట్విట్టర్‌లో మిత్రులను గుర్తు చేసుకుంటూ పోస్ట్ చేశారు.

## డీలిమిటేషన్ పేరుతో తప్పుడు ప్రచారం చేస్తోన్న డిఎంకె

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** ఢిల్లీ కేంద్రంగాపై బిజెపిపై కాంగ్రెస్ కుట్రలకు తెర లేపిందని బిజెపి సీనియర్ నేత, రాజ్యసభ ఎంపి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దక్షిణాదిలో బిజెపి శరవేగంగా బలపడుతుందన్నారు. అందుకే డీలిమిటేషన్ పేరుతో తమిళనాడులో అధికారంలో ఉన్న డిఎంకె దేశ వ్యాప్తంగా దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజనతో ఎలాంటి నష్టం ఉండదని, ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారో వారికే తెలియాలని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 2026 తరువాతే డిలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయలేక రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ఆపసోపాలు పడుతుందన్నారు. సంవత్సరం కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. రాష్ట్రంలో పరిణామాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. డీలిమిటేషన్ అంశంపై అఖిలపక్ష సమావేశం ఎందుకని, ఆరు గ్యారంటీలపై ముందుగా మీటింగ్ పెట్టాల్సిందేని ఎంపి లక్ష్మణ్ డిమాండ్ చేశారు.



జగదీశ్‌రెడ్డిపై సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న సతీష్ మాదిగ, మేరీ మాదిగ

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని అరెస్టు చేయాలి

### సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో దండోరా నేతల ఫిర్యాదు

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై నిండు అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయా లని మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవని సతీష్‌మాదిగ పోలీసులను కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎంఆర్‌పిఎస్ మహిళా విభాగం వ్యవస్థాపక అధ్యక్షురాలు మేరీ మాదిగ తదితరులతో కలిసి ఆయన సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం సతీష్ మాదిగ మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు ఎంతో మంది అసెంబ్లీలో స్పీకర్స్‌గా అన్ని కులాల వారు పనిచేశారని, ఎవరిని కూడా ఇలా మాట్లాడలేదని, స్పీకర్‌గా ఉన్న వ్యక్తి దళితుడు కనకనే గడ్డం ప్రసాద్ కుమార్‌ను గురువారం అసెంబ్లీలో ఏక వాఖ్యంతో మీకు ఎంత అధికారం ఉందో తమకు అంతే అధికారం ఉందని, తాము ఎన్నుకున్న వ్యక్తి మీరు మీ అధికారం మీదే అన్నట్లుగా జగదీష్‌రెడ్డి వ్యవహారం ఉందని, గతంలో ఏ స్పీకర్‌పై ఏ ఎమ్మెల్యే ఇలా మాట్లాడలేదని అసెంబ్లీలో రికార్డ్స్ పరిశీలించాలని ఆయన కోరారు. తక్షణమే అతన్ని అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆమె హెచ్చరించారు.



సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

## సెంట్రల్ వర్సిటీ భూములు అమ్మితే ఖబర్దార్

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** అంతర్జాతీయ స్థాయికి అనుగుణంగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలంపాట వేస్తే ఖబర్దార్‌ని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ పరిధిలో గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని అమ్మడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ స్థలాన్ని అమ్మాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. శుక్రవారం సెంట్రల్ యూని వర్సిటీ విద్యార్థుల కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కృష్ణయ్య ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం మానుకొని ప్రజల అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని కోరారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఆల్ ఇండియా బిసి విద్యార్థి సంఘ అధ్యకుడు కిరణ్ కుమార్‌గౌడ్ మాట్లా డుతూ త్వరలో వేలాదిమంది విద్యార్థులు ఢిల్లీకి వెళ్లి ఎఐసిసి కార్యాలయం ముట్టడిస్తామని, రాహుల్‌గాంధీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## కొత్త ఎక్సైజ్ పోలీస్టేషన్ల ఏర్పాటులో నిర్లక్ష్యమా?

### పెరుగుతున్న పనిభారం.. పట్టించుకోని అధికారులు

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ఖజానాకు ఆదాయం తీసుకు వచ్చే పలు ప్రభుత్వ విభాగాల్లో ఎక్సైజ్ శాఖ ముఖ్యమైంది. దాని నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఎక్సైజ్‌శాఖ నిర్వహణ సామర్థ్యాన్ని పెంచి తద్వారా మరింత ఆదాయం తీసుకు వచ్చే చర్యల్లో భాగంగా కొత్త పోలీస్టేషన్లను ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం భావించింది. దీని ఏర్పాటుతో పోలీస్టేషన్‌ల సామర్థ్యం పెరగడమే కాకుండా యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా వస్తాయి. ఈ అంశాన్ని ప్రస్తుత ప్రభుత్వం పట్టించకోవడ లేదనే ఆరోపణలు వస్తున్నాయి. గ్రూప్ 4 ద్వారా ఎక్సైజ్‌శాఖకు కేటాయించిన 72 మంది అభ్యర్థులకు ఇప్పటి వరకు పోస్టింగ్ ఇవ్వకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రతి సంవత్సరం సదరు శాఖ ద్వారా ప్రభుత్వానికి రూ.200 కోట్లు ఆదాయం సమకూరుతుంది. ఈ ఎక్సైజ్ పోలీస్టేషన్ల నిర్వహణలో సమస్యలు ఉన్నట్లు క్షేత్రస్థాయిలో ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఒక్కొక్క రెండుగా విభజించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 13 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక స్టేషన్ చొప్పున కొత్తగా ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం ఆనాడే నివేదికలు రూపొందించింది. ఆ మేరకు 2022 ఆగస్టులోనే అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. దీంతో 13 కొత్త పోలీస్టేషన్ల కోసం ఎక్సైజ్ కమిషనర్ నివేదిక పంపగా నర్ ని, ఆర్థిక శాఖ నుంచి. కూడా అనుమతులు వచ్చాయి. ఈ లోపు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో అనంతర ప్రక్రియ నిలిచిపోయింది. అయితే ఇంతలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అప్పటి నుంచి అందుకు సంబంధించిన ఫైల్‌ను అధికారులు పట్టించు కోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో శేరిలింగంపల్లి, బాలానగర్, మల్కాజిగిరి, ఘట్కేసర్ హయత్‌నగర్, సరూర్‌నగర్, శంషాబాద్, పటాన్‌చెరు, సికింద రాబాద్, జూబ్లిహిల్స్, నాంపల్లి, హనుమకొండ ఎక్సైజ్ పరిధిలో ఒక్కో స్టేషన్‌ను అదనంగా ఏర్పాటుకు అనుమతులు వచ్చాయి. కొత్త ఎక్సైజ్ స్టేషన్లకు అనుమతి వచ్చి ఉంటే ప్రతిస్టేషన్‌కు ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ళు, హెడ్ 12 మంది కానిస్టేబుళ్లు, ఒక జూనియర్ అని అసిస్టెంట్, ఇద్దరు అటెండర్లు, ఒక డ్రైవర్ చొప్పున మొత్తం 21 మందికి కొత్త ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉండేది. మొత్తం 14 స్టేషన్లలో కలిపి కనీసం 294 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేంది. అంతే కాకుండా సర్వీసులో ఉన్నవారికి పదోన్నతలు లభించే అవకాశం ఉండేది. అంతే కాకుండా మూడుళ్ళ పాటు ఒకే సీట్లో ఉన్న వారికి బదిలీలు కూడా అయ్యేవి. కొన్ని కారణాలతో ఆ ఫైల్‌ను ప్రభుత్వం పక్కన పెట్టడంతో సంబంధిత శాఖ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికయిన కొత్త పోలీస్టేషన్‌లు ఏర్పాటు చేస్తే పని భారం తగ్గడమే కాకుండా, సులబంగా పదోన్నతులు, బదిలీలు కూడా జరిగేవని ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కెటిఆర్ ఆమరణదీక్ష చేస్తాననడం హాస్యాస్పదం

### ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** మాజీమంత్రి కెటిఆర్ అమర నిరాహార దీక్ష చేస్తా అనడం హాస్యాస్పదంగా ఉందని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీలో జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతు సస్పెన్షన్ విధించారని అన్నారు. జగదీశ్వర్‌రెడ్డిపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేసే దాకా కెటిఆర్ అమర నిరాహార దీక్ష చేస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. దళితులపై దళిత నాయకత్వంపైన ఉన్నటువంటి ఆలోచన విధానాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. స్పీకర్ ప్రసాద్‌ను గతంలో కూడా అవమానించారని, గతంలో కూడా మీ పార్టీ మీ ప్రభుత్వం కూడా దళితులకు ఎక్కడ విలువనివ్వలేదన్నారు. ఉద్యమం మొదలు పెట్టినప్పుడు నుండి దళితుడే తెలంగాణకు మొదటి ముఖ్యమంత్రి అవుతాడు అని చెప్పిన మీ నాయన నాటి నుండి నేటి వరకు దళితులను వంచిస్తూనే ఉన్నారని అన్నారు.

ఆరోజు మీ ప్రభుత్వంలో నామ మాత్రంగా రాజయ్యని ఉపముఖ్యమంత్రిగా చేసి నాలుగు దినాలైనా ఉండకుండా భర్తరాఫ్ చేశారని, ఎందుకు భర్త రఫ్ చేశారు అనేది ఇంతవరకు కూడా వెల్లడించ లేదన్నారు. ప్రణబ్ ముఖర్జీవస్తే కాళ్లకు దండం పెడతారు అదే రామ్‌నాథ్ కోవింద్ వస్తే కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. 10 సంవత్సరాలు ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్ కూర్చున్న విలువ ఏంటో తెలుసుకొని మాట్లాడాలన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, మళ్లీ అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లి అమర నిరాహార దీక్ష చేస్తాననడం సిగ్గుచేటు అన్నారు. మీకు దళితుల మీద ఎటువంటి చిత్తశుద్ధి లేదని, ఇటువంటి రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతూ అసెంబ్లీని స్తంభింప చేయాలని చూస్తున్నారని అన్నారు. మీరు చేస్తున్న డ్రామాలన్నీ తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, అమర నిరాహార దీక్ష చేస్తా అనే పిచ్చి ఆలోచనలను మానుకోవాలన్నారు.

## బిజెపి నేతలతో సిఎం రేవంత్‌రెడ్డి రహస్య సమావేశాలా? : కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 14:** బీజేపీ నేతలతో తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి రహస్య సమావేశాలా..? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. బిజెపికి కాంగ్రెస్‌కి మధ్య చీకటి ఒప్పందం ఉందని మరోసారి ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అధికారిక సమావేశాలు నిర్వహించాలి కానీ ఈ చీకటి మీటింగులు పెట్టడమేంటి..? అని విమర్శించారు. ఇలాంటి దిక్కుమాలిన చిల్లర రాజకీయం తెలంగాణ నేలపై ఇంతవరకు ఎప్పుడూ లేదు. ఓవైపు బయటకు బీజేపీ నేతలతో కుస్తీపడుతున్నట్టు ఫోజులు కొట్టి, దొంగచాటుగా దోస్తీ చేసే ఈ నీచ సంస్కృతికి తెరలేపడం అత్యంత దుర్మార్గం అని దుయ్యబట్టారు. ఏం చేయడానికి ఈ తెరచాటు సమావేశాలు నిర్వహిస్తున్నారో ముఖ్యమంత్రికి దమ్ముంటే బయటపెట్టాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా ఒక్క సమీక్ష నిర్వహించే సమయం లేని సీఎంకు, ఈ రహస్య సమావేశాలకు మాత్రం టైమ్ దొరకడం క్షమించలేని ద్రోహం. అట్టర్ ఫ్లాప్ సిఎంగా ముద్రపడి, ఇక ఏ క్షణంలోనైనా తన సీఎం కుర్చీ చేజారే సూచనలు కనిపించడం వల్లే చీఫ్ మినిస్టర్ బీజేపీతో ఈ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నట్టు స్పష్టమవుతోంది. ఏడాదిన్నరలోనే రాష్ట్రాన్ని ఆగంచేసి, డర్టీ పాలిటిక్స్ చేస్తున్న ఈ రాబందు రాజకీయాలను తెలంగాణ సమాజం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించదు. రెండు ఢిల్లీ పార్టీలకు కర్రుగాల్చి వాతపెడ్తది అని కేటీఆర్ పేర్కొన్నారు.

## పోలీసు రిమాండ్‌లో వ్యక్తి మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లాలో పోలీస్ రిమాండ్‌లో వ్యక్తి మృతి చెందిన ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాకు చెందిన సంపత్ అనే వ్యక్తి పోలీసు రిమాండ్‌లో మృతి చెందడంపై పలు అను మానాలు వ్యక్తమవుతున్నాయని.. ప్రభుత్వం స్పందించి నిష్పక్ష పాతంగా సిట్టింగ్‌జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశాడనే అభియోగంతో .. సంపత్ అనే వ్యక్తిని నిజామాబాద్ సైబర్‌క్రైం పోలీసు అధికారులు కస్టడీలోకి తీసు కున్నారని.. విచారణ ప్రక్రియలో ఉన్నప్పుడే అకస్మాత్తుగా మరణించాడని వెస్లీ పేర్కొన్నారు. పోలీసు కస్టడీలో చిత్ర హింసలు పెట్టడంతో అతను చని పోయా డని, సంపత్ శరీరంపై తీవ్రమైన గాయాలు ఉన్నాయని, అతనిని చూడ టానికి కూడా అనుమతించలేదని కుటుంబసభ్యులు ఆరోపించారని అన్నారు. విచారణ పేరుతో పోలీసులు చిత్రహింసలకు గురిచేయడం.. దానికి సహకరించే పద్ధతుల్లో ప్రభుత్వం వ్యహరిస్తే ఇది సమాజంలో ఒక తప్పుడు సంకేతాన్ని ఇస్తుందన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని.. పోలీసులే దీనికి కారణమని తేలితే సం బంధిత అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలని జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు.

## విద్వేషాలను రెచ్చగొట్టే సిఎంపై చర్యలు తీసుకోవాలి

### బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు

**హైదరాబాద్ (పేట్ బషీరాబాద్), మార్చి 14, ప్రభాతవార్త:** ఇటీవల నగరంలోని రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్ర వారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 యేళ్ల పాటు శాంతియుత ఉద్యమాలుచేసి, రాష్ట్రాన్ని సాధించి 10 సంవత్సరాలు ప్రజలతో ఎన్నుకోబడి బంగారు రాష్ట్ర సాధనకై కృషి చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వారి చావు కోరుతూ అనుచిత వ్యాఖ్యలు చేసి రాష్ట్ర ప్రజలు, కెసిఆర్ అభిమానుల ఆత్మాభిమానాన్ని కించపరిచేలా రెచ్చగొడు తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదని తెలియజేశారు. ముఖ్య మంత్రి వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రజలు సంయమనాన్ని కోల్పోవద్దని కాలమే వారికి సరైన బుద్ధి చెబుతుందని, కెసిఆర్, తెలంగాణ సమాజంతో పెట్టుకున్న వారు కాలగర్భంలో కలిస పోయారని వారు తెలి పారు.

ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఎదుటివారి వినాశనాన్ని కోరుకోవడం సిగ్గుచేటని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలను, కెసిఆర్ అభిమానులను, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలను తీవ్ర మన వేదనకు గురిచేసాయని, తమ స్వార్థ రాజకీయాల కోసం చిల్లర మాటలు మాట్లాడుతూ విద్వేషాలను రెచ్చగొట్టి, శాంతి భద్రతలకు విఘా తం కలిగించే రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## సిపిఐ కార్యాలయంలో పాల్గొన్న కూనంనేని

## ఘనంగా కారల్ మార్క్స్ 142వ వర్ధంతి

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** కమ్యూనిస్టు పార్టీ తత్వవేత్త కారల్ మార్క్స్ 142వ వర్ధంతిని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) తెలంగాణ రాష్ట్ర సమితి శుక్రవారం ఘనంగా నిర్వహించింది. మార్క్స్ వర్ధంతి సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యాలయం మూగ్ధూమ్ భవన్‌లో ఆయన చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పూల మాలవేసి నివాళులర్పించారు. పేదల కోసం తన జీవితం త్యాగం చేసి.. కమ్యూనిస్టులకు మార్గదర్శిగా నిలిచారని నాయకులు పేర్కొన్నారు. కమ్యూ నిస్టు సిద్ధాంతాన్ని ప్రజలకు అందించారని అన్నారు. ఆయన జీవితం కమ్యూ నిస్టు పార్టీ కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన ఆశయాలను కొనసా గించాల్సిన అవసరం ఉందని నాయకులు కొనియా డారు. కార్య క్రమంలో సిపిఐ నాయకులు పి కమలాకర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మర్రి శ్రీమాన్, సిపిఐ రాష్ట్ర కార్యాలయం కార్యదర్శి గోవింద్, బోయ శ్రీరాములు, బోడా అంజయ్య, నరసింహ, రాజేందర్, సురేందర్, శివవినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్‌లో మర్డర్ మిస్టరీని ఛేదించిన పోలీసులు

### కేసు వివరాలు వెల్లడించిన డిసిపి శ్రీనివాస్

**హైదరాబాద్ (అత్తాపూర్) మార్చి 14, ప్రభాతవార్త :** మర్డర్ మిస్టరీని పోలీసులు 24 గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్టు చేసి కటకటాల వెనక్కి పంపించారు. షాబాద్ మండల కేంద్రంలోని ఓ వైన్స్ లో వాచ్ మెన్ భిక్షపతి హత్య గురువారం ఉదయం వెలుగు చూసిన విషయం తెలిసిందే. ఈ కేసు వివరాలను రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో డిసిపి చింతమనేని శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. నరేందర్ అనే వ్యక్తి షాబాద్ మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో తన బంధువుల ఇంట్లో ఉంటూ దొంగతనాలు చేస్తున్నాడు. గత ఏడాది ఇతడి పై అత్తాపూర్, బహుదూర్ పుర పోలీస్ స్టేషన్ల పరిధిలో నాలుగు చోరీ కేసులు నమోదయ్యాయి. అనంతరం బెయిల్ పై బయటకు వచ్చాడు. గత 15 రోజుల క్రితం నాగర్ గూడ వైన్స్ లో కూడా ఇతడు చోరీ చేశాడు. షాబాద్ లోని జై భీమ్ కాలనీకి చెందిన భిక్షపతి వైన్స్ లో రెండు నెలలుగా వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు. అతడు రాత్రిపూట పరిమిట్ రూంలో నిద్రిస్తుంటాడు. బుధవారం అర్ధరాత్రి నరేందర్ వైన్స్ లో చోరీ చేసేందుకు సుత్తే,



రాజేంద్రనగర్ డిసిపి కార్యాలయంలో వివరాలు వెల్లడిస్తున్న డిసిపి శ్రీనివాస్

సానెం, పార ఇతర పరికరాలతో వైన్స్ లోకి వెళ్ళాడు. అలికిడికి భిక్షపతి నిద్ర లేచి నరేందర్ ను అడ్డుకున్నాడు. దీంతో నరేందర్ అతడి పై మద్యం బాటిల్లతో దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ తర్వాత నరేందర్ వైన్స్ గోడకు రంధ్రం చేసి లోపలికి వెళ్ళాడు. 40 వేల రూపాయల నగదు తో పాటు మద్యం బాటిళ్లను చోరీ చేశాడు. అతడు సీసీ కెమెరాలు సంబంధించిన డివిఆర్ లను కూడా తనతో తీసుకెళ్లాడు. గురు వారం ఉదయం హత్య వెలుగు చూడటంతో షాబాద్ పోలీసులు, రాజేంద్ర నగర్ ఎస్ఓటి, సిసిఎస్ పోలీసులు రంగంలోకి దిగారు. నిందితుడు నరేందర్ ను 24 గంటల లోపే అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 29,000 రూపాయల నగదు, మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని ఒక రోజులోనే పట్టుకున్న రాజేంద్రనగర్ సిసిఎస్, ఎస్ఓటి పోలీస్ లను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ప్రత్యేకంగా అభినందించినట్లు డిసిపి పేర్కొన్నారు వారికి అవార్డులు కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎస్ఓటి ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న మాజీ సిఎం వైఎస్ సతీమణి విజయమ్మ, ఎపిపిసిసి అధ్యక్షురాలు షర్మిల తదితరులు

## హెబ్రోన్ చర్చి ట్రస్ట్ వ్యవస్థాపకుడు, బ్రదర్ ఎఫ్‌సిఎస్ పీటర్ కన్నుమూత

### నివాళులర్పించిన మాజీసిఎం వైఎస్ సతీమణి విజయమ్మ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 14, ప్రభాతవార్త:** గోల్కొండ క్రాస్‌రోడ్‌లోని ప్రముఖ హెబ్రోన్ చర్చి ట్రస్ట్ వ్యవస్థాపకుడు బ్రదర్ ఎఫ్‌సిఎస్ పీటర్ అనారోగ్యంతో గురువారంరాత్రి మరణించారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సతీమణి వైఎస్ విజయమ్మ, ఎపిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఆయన భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వీరితోపాటు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరి విమలారెడ్డి, ఎపి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సతీమణి భారతి, మాతృమూర్తి సుగుణమ్మ, కడపకు చెందిన పలువురు పీటర్ భౌతికకాయాన్ని కడసారి చూసేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా విజయమ్మ ప్రత్యేక ప్రార్థన చేశారు. పీటర్ సతీమణి రాజేశ్వరిని ఓదారుస్తూ కన్నీటిపర్యంతమయ్యారు. ఈ సందర్భంగా విమలారెడ్డి మాట్లా డుతూ ఎఫ్‌సిఎస్ పీటర్ నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. ఆయన ప్రభుత్వ ఉద్యోగిగా, ట్రస్టు వ్యవస్థాపకునిగా అంకితభావంతో పనిచేశారన్నారు. శనివారం ఉదయం నారాయణగూడలోని క్రైస్తవ సమాధుల తోటలో భూస్థాపన కార్యక్రమం జరుగుతుందని కుటుంబసభ్యులు తెలిపారు. అప్పటివరకు సందర్శ నార్థం పీటర్ భౌతికకాయాన్ని హెబ్రోన్ చర్చిలో ఉంచుతామన్నారు. కార్య క్రమంలో చర్చి ప్రతినిధులు జాన్ సుందర్‌రావు, జోసెఫ్ పి కొరియన్, రాగి వీరాచారి, అద్దంకి ఇమ్మానుయేల్, నేతలు ఆకుల ప్రవీణ్‌జయకుమార్ తది తరులు పాల్గొన్నారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి క్రైస్తవులు అధిక సంఖ్యలో తరలివచ్చి సందర్శించి నివాళులర్పిస్తున్నారు. శుక్రవారం దీంతో చర్చి ప్రాంగణం రద్దీగా మారింది. పీటర్ కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# యు.కె పార్లమెంట్‌లో చిరంజీవికి సన్మానం



అగ్ర కథానాయకుడు మెగాస్టార్ డా. చిరంజీవి కొణిదలకి హౌస్ ఆఫ్ కామన్స్ యు.కె పార్లమెంట్‌లో గౌరవ సత్కారం జరగనున్నది. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ, యుకెకి చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ మెంబర్ నవేందు మిశ్రా చిరంజీవిని మార్చి 19న సన్మానించనున్నారు. సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్ మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. అదే వేదికపై బ్రిడ్జ్ ఇండియా సంస్థ, సినిమా, ప్రజాసేవ.. దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి కల్చరల్ లీడర్షిప్ ద్వారా ప్రజాసేవలో ఎక్సలెన్స్ కోసం 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనున్నారు. బ్రిడ్జ్ ఇండియా సంస్థ అనేది యు.కెలో ఒక ప్రముఖ సంస్థ. ఇది పబ్లిక్ పాలసీని రూపొందించడానికి పనిచేస్తుంది. అలాగే వివిధ రంగాల్లోని వ్యక్తులు సాధించిన విజయాలు.. వారు తమ చుట్టూ ఉన్న సమాజంపై చూపించిన ప్రభావంమరింత విస్తృతం కావాలనే ఉద్దేశంతో వారిని సత్కరిస్తుంతుంది. బ్రిడ్జ్ ఇండియా సంస్థ లైఫ్ టైమ్ ఆచీవ్‌మెంట్ అవార్డును తొలిసారిగా అందజేస్తోంది. దాన్ని చిరంజీవి అందుకోనుండటం విశేషం. ఇది ఆయన కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలుస్తుంది. యు.కెకు చెందిన పార్లమెంట్ సభ్యులు, బ్రిడ్జ్ ఇండియా వంటి ప్రఖ్యాత సంస్థ అంతర్జాతీయ వేదికపై చిరంజీవిని సన్మానించటం, ఆయనకు లైఫ్ టైమ్ ఆచీవ్‌మెంట్ అవార్డ్ ఇవ్వటం అనేది ప్రత్యేకమైన సందర్భం. 2024లో భారత ప్రభుత్వం నుంచి రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్‌ను చిరంజీవి అందుకున్నారు. అలాగే గతఏడాది అత్యంత సమర్థవంతమైన నటుడు, డ్యాన్సర్‌గా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌తో సత్కరించబడ్డారు. ఎ.ఎన్.ఆర్ శత జయంతి సందర్భంగా, అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్ 2024లో చిరంజీవికి ప్రతిష్టాత్మక ఎ.ఎన్.ఆర్ జాతీయ అవార్డును ప్రదానం చేసింది.

# కంప్లీట్ ఫ్యామిలీ ఎమోషన్స్ ప్యాకేజ్ 'దిల్‌రూబా'

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా ఈనెల 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా రిలీజ్ క్యూ అండ్ ఏ ప్రెస్ మీట్ హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, "దిల్ రూబా" సినిమా గురించి వీలైనంతగా మిమ్మల్ని కలిసి చెబుతూ వస్తున్నాం. ఈ రోజు ప్రీమియర్స్ పడుతున్నాయి. సినిమా స్క్రీన్స్ మీదకు వచ్చే ముందు మరోసారి మా సినిమా గురించి మాట్లాడాలని మీ ముందుకు వచ్చాం. "దిల్ రూబా" సినిమా ఫస్ట్ 30 మినిట్స్ సరదగా వెళ్తూ ఆ ముప్పై నిమిషాల తర్వాత కథలోకి తీసుకెళ్తుంది. ఈ కథలో ప్రేమ ఒక్కటే కాదు స్నేహం, ఫాదర్ సన్, ఫాదర్ డాటర్ రిలేషన్..ఇలా అన్ని ఎమోషన్స్ ఉంటాయి. ఎక్స్ లవర్ మళ్లీ ఆ ప్రేమికుడి జీవితంలోకి వచ్చి అతని ప్రెజెంట్ లవ్ ను కలిపే ప్రయత్నం చేయడం అనేది "దిల్ రూబా"లో కొత్తగా ఉంటుంది. మాజీ ప్రేయసి, ప్రేమికుడు అంటే శత్రువులా చూడాల్సిన పనిలేదు. వారితోనూ స్నేహాన్ని కొనసాగించవచ్చు అనే ఫీల్ గుడ్ ఎలిమెంట్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. మీరు మీ ఫ్యామిలీతో వచ్చి హాయిగా ఈ సినిమా చూడొచ్చు. ఎలాంటి ఇబ్బందికర డైలాగ్స్, సన్నివేశాలు ఉండవు. ఈ మూవీలో నటించిన తర్వాత నటుడిగా ఇంకాస్త పరిణితి సాధించా అనిపించింది. ఫైట్స్ విషయంలో చాలా సంతృప్తిగా ఉన్నాను. ఇంటర్వెల్ బ్యాంగ్‌లో వచ్చే లెంగ్తీ ఫైట్ సీక్వెన్స్ కోసం చాలా కష్టపడ్డాను. మంగళూరులో హాట్ సమ్మర్‌లో ఆ సీక్వెన్స్ ఎనిమిది రోజుల పాటు చేశాం. ఆ ఫైట్ మీకు బాగా నచ్చుతుంది. అందుకే మా ప్రొడ్యూసర్ రవి కూడా ఫైట్స్ గురించి కొంచెం బోల్డ్ స్టేట్ మెంట్ ఇచ్చారు. రుక్సర్, క్యాతీ క్యారెక్టర్స్ ఆకట్టుకుంటాయి. అలాగే మా డైరెక్టర్‌కు ఈ సినిమా తర్వాత మంచి పేరొస్తుంది. ఆయన ఈ మూవీ కోసం రాసిన డైలాగ్స్ అప్పట్లో పూరి మూవీస్‌ను గుర్తుకుతెస్తాయి. క సినిమా కంటెంట్ , స్క్రీన్ ప్లే మీద వెళ్తుంది. ఆ సినిమా సక్సెస్ ను ప్రెడిక్ట్ చేయొచ్చు కానీ దిల్ రూబా మ్యాజిక్ మూవ్ మెంట్స్ మీద వెళ్లే కమర్షియల్ మూవీ. ఈ కథకు మీరు కనెక్ట్ అయితే సినిమా బాక్సాఫీస్ వద్ద ఎవరూ ఊహించనంత రేంజ్‌కు వెళ్తుంది. దిల్ రూబా థియేటర్స్‌లో చూసి మీరెస్పాన్స్ తెలియజేస్తారని వేచి చూస్తున్నాం. అన్నారు. డైరెక్టర్ విశ్వకరుణ్ మాట్లాడుతూ, దిల్ రూబా సినిమా మరికొద్ది సేపట్లో థియేటర్స్‌లోకి వస్తోంది. మేమంతా ఎగ్జైటెడ్‌గా వేచి చూస్తున్నాం. మనం ఏ వార్త చూసినా మనుషుల మధ్య తగ్గిపోయిన విలువలు, బంధాల గురించే ఉంటున్నాయి. అవి చూశాక దిల్ రూబా లాంటి కథ రాయాలని అనిపించింది. ఒక క్యారెక్టర్ కోసం బతికే వ్యక్తి హీరో. ఈ సినిమాలో నేను రాసిన డైలాగ్స్ బాగున్నాయని ప్రమోషనల్ కంటెంట్ చూసిన వారు చెబుతున్నారు. కథ డిమాండ్ చేసిన మేరకే నేను ఆ డైలాగ్స్ రాయగలిగాను. దిల్ రూబా కంటెంట్ చూశాక పూరి జగన్నాథ్ ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే దర్శకుడు మెహర్ రమేష్ కూడా కంటెంట్ బాగుందని చెప్పారు. ఇలా పెద్ద వాళ్లు ఫోన్ చేసి మాట్లాడటం సంతోషంగా ఉంది. కిరణ్‌ని ఈ సినిమాలో కొత్తగా చూస్తారు. ఈ సినిమా రిలీజ్ అయ్యి మీరు ఇచ్చే రిజల్ట్ కోసం ఎదురుచూస్తున్నాం. దిల్ రూబా రిలీజ్ తర్వాత నా కొత్త మూవీ గురించి చెబుతా.హీరోయిన్ క్యాతీ డేవిసన్ మాట్లాడుతూ, దిల్ రూబా సినిమాలో మ్యాగీ క్యారెక్టర్ చేశాను. ఇలాంటి మంచి రోల్‌తో మీకు పరిచయం కావడం సంతోషంగా ఉంది.



# 'సంబురాల యేటిగట్టు' టీం హోలీ సెలబ్రేషన్స్

ఈ సంవత్సరం విడుదల కానున్న భారీ భారతీయ చిత్రాలలో హరి హర వీరమల్లు ఒకటి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. సినీ అభిమానులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రాన్ని, మొదట మార్చి 28న విడుదల చేయాలని అనుకున్నారు. కానీ, ఇంకా నిర్మాణాంతర కార్యక్రమాలు జరుగుతున్నందున విడుదలను వాయిదా వేశారు. చారిత్రాత్మక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతార్‌లో పవర్ స్టార్ కనిపించనున్నారు. మొఘల్ రాజుల నుండి కోహినూర్ వజ్రాన్ని దొంగిలించడంతో పాటు, ప్రేక్షకుల మనసు దోచుకోవడానికి ఆయన సిద్ధమవుతున్నారు.న్యాయం కోసం యుద్ధం చేయనున్న వీరమల్లు, మే 9వ తేదీన థియేటర్లలో అడుగు పెట్టనున్నారు. హరి హర వీరమల్లు చిత్రం మే 9న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. భారీ మరియు సోలో విడుదల కావడంతో.. ఇండియా, ఓవర్సీస్ అనే తేడా లేకుండా అన్ని చోట్లా ఈ చిత్రం సంచలన వసూళ్లు రాబడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. కరోనా మహమ్మారి మరియు పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం కారణంగా చిత్రీకరణ ఆలస్యమైనప్పటికీ.. చిత్ర దర్శకత్వ బాధ్యతలు తీసుకున్న ఎ.ఎం.జ్యోతి కృష్ణ, ఎక్కడా రాజీ పడకుండా వేగంగా హరి హర వీరమల్లు సినిమాని పూర్తి చేస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఖమాట వినాలిఖ, కొల్లగొట్టినాదిరో గీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ప్రతిభ గల ఈ సాంకేతిక బృందం, ప్రేక్షకులకు వెండితెరపై మరపురాని అనుభూతిని అందించబోతోంది. పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు ఈ చిత్రంలో భాగమయ్యారు. మొఘల్ చక్రవర్తిగా బాబీ డియోల్ నటిస్తున్నారు. యానిమల్, డాకు మహారాజ్ చిత్రాలతో ఆకట్టుకున్న బాబీ డియోల్.. ప్రతినాయక పాత్రలో మరోసారి తనదైన ముద్ర వేయనున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, జిషు సేన్‌గుప్తా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఖహరి హర వీరమల్లుఖ చిత్రం, మే 9న బాక్సాఫీస్ దగ్గర గర్జించనుంది. తారాగణం: పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్, బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, జిషు సేన్‌గుప్తా, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నరా ఫతేహి, దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ, నిర్మాత: ఎ.దయాకర్ రావు, సమర్పణ: ఎ. ఎం. రత్నం, బ్యానర్: మెగా సూర్య ప్రొడక్షన్స్ సంగీతం: ఎం.ఎం. కీరవాణి ఛాయాగ్రహణం: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వి.ఎస్, కూర్పు: ప్రవీణ్ కె.ఎల్ సాహిత్యం: సిరివెన్నెల సీతారామశాస్త్రి, చంద్రబోస్, పెంచల్ దాస్ విజువల్ ఎఫెక్ట్స్: హరి హర సుతాన్, సోజో స్టూడియోస్, యూనిఫై మీడియా, మెటావిక్స్ కళా దర్శకుడు: తోట తరణి నృత్య దర్శకత్వం: బృందా, గణేష్ స్టంట్స్: శామ్ కౌశల్, టోడర్ లాజారో జుజీ, రామ్ లక్ష్మణ్, దిలీప్ సుబ్బరాయన్, విజయ్ మాస్టర్ పీఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్.



# 'ఛాంపియన్' నుంచి రోషన్ బర్త్ డే గ్లింప్స్ రిలీజ్

యంగ్ హీరో రోషన్, నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ ప్రదీప్ అద్వైతంతో కలిసి పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా ఖఛాంపియన్ఖమూవీ చేస్తున్నారు . ఈ చిత్రాన్ని స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో సంచలనం సృష్టించింది. రోషన్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. గ్లింప్స్ రోషన్‌ను స్ట్రాంగ్ విల్ పవర్‌తో వున్న ఇంటెన్స్ ఫుట్‌బాల్ ఆటగాడిగా పరిచయం చేస్తుంది. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడం ఆకట్టుకుంది. అతని పాత్ర ప్రయాణం మైదానంలో, జీవితంలో నిజమైన ఛాంపియన్‌గా ఎదగడానికి చేసే పోరాటంగా ఉండబోతోంది. గ్లింప్స్‌లో రోషన్ తన పొడవాటి జుట్టు, గడ్డంతో అద్భుతంగా కనిపించాడు. అతని స్ట్రాంగ్ ప్రజెన్స్, ఫిజికల్ స్టంట్స్ అడ్వంచరస్‌గా వున్నాయి. ఛాంపియన్ ధైర్యం, దృఢ సంకల్పంతో నిండిన బ్రెత్ టేకింగ్ యాక్షన్ సన్నివేశాలను అందిస్తుందని సూచిస్తుంది. స్వాతంత్ర్యానికి పూర్వం నాటి ఎసెన్స్‌ని ప్రజెంట్ చేస్తూ ఆర్. మాధీ అద్భుతమైన సినిమాటోగ్రఫీ ఈ గ్లింప్స్‌కు మరింత ఆకర్షణను పెంచుతుంది. మిక్కీ జె. మేయర్ అందించిన అద్భుతమైన నేపథ్య సంగీతం మరో హైలెట్‌గా నిలిచింది. అద్భుతమైన విజువల్స్, ఆకట్టుకునే క్యారెక్టర్ డెవలాప్మెంట్, యాక్షన్‌ప్యాక్డ్ నెరేటివ్‌తో, ఛాంపియన్ ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. తోట తరణి చేసిన ఆర్ట్ డైరెక్షన్ ఈ చిత్రం యొక్క గొప్పతనాన్ని మరింత పెంచుతుంది. ఇతర తారాగణం, సిబ్బంది వివరాలు మేకర్స్ త్వరలో రివిల్ చేస్తారు.

తారాగణం: రోషన్

సాంకేతిక సిబ్బంది: నిర్మాణ బ్యానర్లు: స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సమర్పణ: జీ స్టూడియోస్ దర్శకత్వం: ప్రదీప్ అద్వైతం, డిఓపి: ఆర్ మాధీ, సంగీతం: మిక్కీ జె మేయర్, ఆర్ట్ డైరెక్టర్: తోట తరణి, పీఆర్వో: వంశీ శేఖర్.



# 'భద్రకాళి' నుంచి టీజర్ లాంచ్

హీరోగా, నిర్మాతగా, లిరిసిస్ట్‌గా, దర్శకుడిగా, సంగీత దర్శకుడిగా, ఎడిటర్‌గా ఇలా అన్ని రకాలుగా సత్తా చాటుకున్నారు విజయ్ ఆంటోనీ. ఆయన ప్రస్తుతం తన కెరీర్‌లో ప్రతిష్టాత్మకమైన 25వ చిత్రం 'భద్రకాళి'తో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్‌పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని సమర్పణలో అరుణ్ ప్రభు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా భద్రకాళి సినిమాకు సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. 'పిల్లి కూడా ఒక రోజు పులి అవును.. అబద్దం, అహంకారం అంతం అవును'.. అంటూ ప్రారంభమైన ఈ టీజర్‌లో విజయ్ ఆంటోని అసలు ఏ పాత్రను పోషిస్తున్నాడో అర్థం కాకుండా ఉంది. ఒకసారి ఫ్యామిలీ మెన్‌లా కనిపిస్తున్నారు. మరోసారి గ్యాంగ్ స్టర్‌లా అనిపిస్తున్నారు.. ఇంకో సందర్భంలో ఉన్నతాధికారిలా కనిపిస్తున్నారు.. అసలు ఈ కిట్టు ఎవరు? అనే ఆసక్తిని రేకెత్తించేలా భద్రకాళి టీజర్‌ను కట్ చేశారు. 190 కోట్ల కుంభకోణం చుట్టూ కథ తిరిగేలా ఉంది. ఇది కేవలం ఆరంభం మాత్రమే అంటూ చివర్లో వచ్చిన డైలాగ్‌తో టీజర్ మీద మరింత ఆసక్తిని పెంచేసినట్టు అయింది. విజయ్ ఆంటోని ఈ చిత్రంలో ఇది వరకు ఎన్నడూ కనిపించినంత స్టైలీష్‌గా, యాక్షన్ హీరోగా కనిపిస్తున్నారు. ఈ సినిమాకు విజయ్ ఆంటోని సంగీతాన్ని కూడా అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ షెల్లీ కాలిస్ట్ విజువల్స్ ఈ టీజర్‌లో అద్భుతంగా అనిపిస్తున్నాయి. విజయ్ ఆంటోనీ ఆర్ఆర్, రేమండ్ డెరిక్ క్రాస్టా ఎడిటింగ్, రాజశేఖర్ కంపోజ్ చేసిన ఫైట్స్ ఈ టీజర్‌లో హైలెట్ అవుతున్నాయి.



# 'పెళ్లి కాని ప్రసాద్' ట్రైలర్ విడుదల

సప్తగిరి హోల్సమ్ ఎంటర్‌టైనర్ పెళ్లి కాని ప్రసాద్ మార్చి 21న థియేటర్లలోకి రానుంది. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్‌తో పర్ఫెక్ట్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (ఎస్‌విసి) ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. మూవీ థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ప్రసాద్‌కి 36 ఏళ్ళు దాటుతాయి. పెళ్లి గురించి మరింత ఆందోళన చెందుతాడు. అతను ఏజ్ బార్‌గా భావిస్తున్నప్పటికీ, కాలక్రమేణా ఎక్కువ అనుభవం వస్తుందని అతని తండ్రి అతనికి భరోసా ఇస్తాడు. అయినప్పటికీ, ఇంకేదైనా ఆలస్యం జరిగితే ఇక అవకాశం వుండదని ప్రసాద్ భయపడతాడు. మరోవైపు, హీరోయిన్ కుటుంబం తనకు మద్దతు ఇవ్వడమే కాకుండా, తన మొత్తం కుటుంబాన్ని పోషించగల వరుడి కోసం వెతుకుతోంది. వీరిని విధి ఒకచోట చేర్చుతుందా? అనేది ట్రైలర్‌లో చాలా ఎక్సయిటింగ్ అండ్ హిలేరియస్‌గా ప్రజెంట్ చేశారు. పెళ్లి కాని ప్రసాద్ టైటిల్ పాత్రలో సప్తగిరి తన హ్యూమరస్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నాడు. ప్రియాంక శర్మకు మంచి పాత్ర లభించింది. మురళీధర్ గౌడ్, లక్ష్మణ్ పాత్రలు కామెడీ పోర్షన్‌ని మరింత పెంచింది. సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ సినిమా ఎంటర్టైన్మెంట్ ప్రిమైజ్‌ని అద్భుతంగా చూపిస్తోంది. సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర సంగీతం హ్యూమర్‌ని మరింత ఎలివేట్ చేసింది. ఎడిటర్ మధు. మొత్తం మీద, పెళ్లి కాని ప్రసాద్ ప్రేక్షకులను నవ్విస్తూ సామాజిక నిబంధనలను ప్రజెంట్ చేసే ఎంటర్‌టైనింగ్ ఔటింగ్‌గా ఉండబోతోంది. తారాగణం: సప్తగిరి, ప్రియాంక శర్మ, మురళీధర్ గౌడ్, లక్ష్మణ్, అన్నపూర్ణమ, ప్రమోదిని, బాషా, శ్రీనివాస్, ప్రభావతి, రోహిణి, రాంప్రసాద్ సాంకేతిక సిబ్బంది: స్క్రీన్ ప్లే అండ్ దర్శకత్వం: అభిలాష్ రెడ్డి గోపిడి నిర్మాతలు: కెవై బాబు (విజన్ గ్రూప్), భాను ప్రకాష్‌గౌడ్, సుక్కా వెంకటేశ్వర్‌గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల.



# 'కోర్ట్' మూవీకి అద్భుతమైన రెస్పాన్స్

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్స్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ. ప్రియదర్శి ప్రధానపాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. మార్చి 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్‌తో యునానిమస్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో చిత్రంలో మంగపతి పాత్ర పోషించిన యాక్టర్ శివాజీ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.**శివాజీ సినిమాకి, మీరు చేసిన మంగపతి క్యారెక్టర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది.. ముందుగా కంగ్రాట్స్..**

థాంక్ యూ అండి **దాదాపు 12 ఏళ్ల తర్వాత మంగపతి లాంటి పవర్ ఫుల్ పాత్రతో రావడం ఎలా అనిపించింది?** నా ఫ్యామిలీ, పిల్లలు నన్ను మళ్ళీ యాక్ట్ చేయమని కోరేవారు. నాకూ చేయాలని వుండేది కానీ నేను ఎవరినీ అడగలేను. ఈటీవీ బాపినీడుని కలిసి విషయం చెప్పాను. ముందుగా ప్రొడక్షన్ చేద్దామని అనుకున్నాం. అయితే ఆయన యాక్ట్ చేయమని చెప్పారు. క్యారెక్టర్ నా 25 ఏళ్ల కల. నాని ద్వారా ఈ అవకాశం రావడం చాలా ఆనందంగా వుంది. **మంగపతి పాత్రని ఎంచుకున్న తర్వాత ఎలాంటి సవాళ్ళు ఎదురుకున్నారు?** ఏం చూసి ఈ క్యారెక్టర్‌కి నన్ను సెలెక్ట్ చేసుకున్నారని డైరెక్టర్‌ని అడిగాను. పగలంతా స్క్రిప్ట్ రాసుకొని నైట్‌టీవీ ముందు కూర్చుంటే మీరు కనిపించేవారు. ఆ పాత్రకి పర్ఫెక్ట్‌గా యాప్ట్‌ని సెలెక్ట్ చేసుకున్నలని చెప్పాడు. చెక్కాడు.

**నానితో మీ బాండింగ్ గురించి?**

నాని యాక్టర్‌గా ప్రూవ్ చేసుకున్నారు. నిర్మాతగా ఆయనపై చాలా గౌరవం వుంది. కొత్తవారిని ప్రోత్సహించడంలో గొప్ప చొరవ చూపిస్తున్నారు. సూపర్ గుడ్ ఫిలిమ్స్, సురేష్ ప్రొడక్షన్, ఉషాకిరణ్‌లాంటి బ్యానర్ వాల్ పోస్టర్ సినిమా అవుతుంది. కొత్తవారు చేసిన సినిమాకి తన సినిమాని పణంగా పెట్టి ఛాలెంజ్ విసరడం మామూలు విషయం కాదు. అది సినిమాపై ఆయనకి వున్న నమ్మకం.



యాక్టర్ శివాజీ



# పర్యావరణ పరిరక్షణ కోసం..



మనందరం ఇప్పుడిప్పుడే సెలబిలిటీల వైపు మొగ్గు చూపుతున్నాం. కానీ ఆయు త్రిపాఠి చిన్నప్పట్నుంచే దాన్ని వింటూ పెరిగారు. ఆచరణలోనూ పెట్టారు.

ఆమె ఎవరు? ఏం చేస్తున్నారంటే...

అమ్మాలూ... ముమ్ముందు స్వచ్ఛమైన గాలి కొనుక్కోవాల్సి వస్తుంది... నీళ్లు చాలా ఖరీదవుతాయి... అంటూ గతాన్ని, భవిష్యత్తును పోల్చుతూ కథలుగా చెప్పి వినిపించేవారు ఆయు తాతయ్య ఆయనో స్వాతంత్ర్య సమరయోధుడు. ప్రకృతి ప్రేమికుడు. దాంతో ఆయనేదైనా మంచికే చెబుతారని ఆయు నమ్మకం. తూచా తప్పకుండా పాటించేది. చిన్నప్పట్నుంచే మొక్కలు పెంచడం, నీటిని పొదుపుగా వాడటం, సేంద్రియ ఎరువుల తయారీ వంటివన్నీ చేసేది. తాను చేసిందే కాక, తోటి పిల్లలకీ చెప్పేది. వీళ్లది ఉత్తరాఖండ్లోని నైనీతాల్ ఆయు వాళ్ల నాన్న వ్యాపారి. ఆయన కూడా తండ్రి బాటలోనే నడిచారు. ఎప్పుడూ అక్కడి ప్రజలు, వారి బాగోగులూ, ఉద్యోగాల కోసమే ఆలోచించే వారట. అందుకే 2000లో జిమ్ కార్బెట్ ప్రాంతంలో 13.5 ఎకరాల భూమి ఉంది. అక్కడో రిసార్టు కట్టాలన్నది ఆయన ఆలోచన, కొంతమందికైనా దొరికి, వలసలు తగ్గుతాయి అనేవారు. అయితే ఏం చేసినా పర్యావరణ హితంగానే ఉండాలనుకున్నారు. నాన్న కొన్నది. బీడు భూమి అక్కడ చెట్లు పెంచి చిన్న అడవిని సృష్టించాలనుకున్నాడు. చుట్టుపక్కలవాళ్లంతా గడ్డి కూడా పెరగని ఈ ప్రాంతంలో మొక్కలా అని నవ్వారు. ఈ ప్రాజెక్టుకు 'ఆహానా' అని మా చెల్లి పేరు పెట్టారు. అనుకున్నట్లుగానే 80 శాతం మొక్కలకూ, 20 శాతం భవన నిర్మాణానికి కేటాయించారు. ఇక్కడ దాదాపు 4500 రకాల వృక్షాలు ఉన్నాయి 1.5కోట్ల లీటర్ల నీటిని శుద్ధి చేసి పునర్వినియోగి స్తున్నారు. దాదాపు 7 లక్షల లీటర్లు భూగర్భ జలాల్లోకి పంపుతున్నారు. దాన్నుంచి వచ్చే ఉద్యోగుల సహాయ నిధికి అందించారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. అంతేకాదు ఆయు నాలుగేళ్లుగా చుట్టుపక్కల పాఠశాలలకు, పిల్లలకు పర్యావరణ సంరక్షణ పాఠాలూ చెబుతున్నారు. తాతయ్య, తండ్రి ఆశయాల్ని ముందుకు తీసుకెళ్తున్న ఆయు ప్రయాణం స్ఫూర్తిదాయకమే కదూ.. □

# కండల రాణి పెళ్లి కూతురాయనే..

**సాధారణంగా పెళ్లికూతుళ్లు అందంగా, నాజూగ్గా కనిపించడానికే ఇష్టపడతారు. ఒకవేళ జిమ్‌కెళ్లి కాస్త కండ పట్టినా.. వాటిని తమ దుస్తుల మాటున దాచేస్తుంటారు. కానీ చిత్ర పురుషోత్తమ్ ఇందుకు పూర్తి భిన్నం.** కర్ణాటకకు చెందిన బాడీబిల్డర్ అయిన ఆమె.. కండలు తిరిగిన తన దేహదారుఢ్యాన్ని పెళ్లికూతురు గెటప్‌లో ప్రదర్శించి వార్తల్లో నిలిచింది. చీరకట్టులో కండల్ని ప్రదర్శించు ఇటీవలే ఆమె తీయించుకున్న ప్రివెడ్డింగ్ ఫొటోషూట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇలా తనదైన రీతిలో బాడీ పాజిటివిటీని చాటుతూ అందరి మన్ననలూ అందు కుంటోంది కండల రాణి, మరి, ఇంతకీ చిత్రం ఇలా ఎందుకు చేయాలనుకుంది? తెలుసుకుందాంరండి..





**బాడీబిల్డర్.. ఫిట్నెస్ ట్రైనర్!**
సిక్స్ ప్యాక్, కండలు తిరిగిన శరీరం. అబ్బాయిలకే సొంతమనుకుంటారు చాలామంది. కానీ ఈ మూసధోరణుల్ని బద్దలుకొడుతూ బాడీబిల్డింగ్‌లో రాణిస్తున్నారు కొందరు మహిళలు, చిత్ర ఇదే కోవకు చెందుతుంది. పురుషులకు దీటుగా కండలు తిరిగిన దేహదారుఢ్యాన్ని సొంతం చేసుకుంది... ప్రస్తుతం బాడీ బిల్డర్‌గా రాణిస్తోంది. ఈ కోరికనే బాడీబిల్డింగ్ పోటీల్లో/ బాడీబిల్డింగ్ అందాల పోటీల్లో పాల్గొని పతకాలు కొల్లగొడుతోంది. 'మిస్ ఇండియా ఫిట్నెస్‌వెల్నెస్', 'మిస్' సౌత్ ఇండియా', 'మిస్ కర్ణాటక, 'మిస్ బెంగళూరు', మిస్ మైసూరు వడియార్.. వంటి పోటీల్లో బంగారు పతకాలు సాధించిన చిత్రం.. మరోవైపు ఫిటెనెస్ ట్రైనర్‌గానూ ఔత్సాహికులకు ఫిటెనెస్ మెలకువలు నేర్పుతోంది.

**నా శరీరం.. నా ఇష్టం ....** సంప్రదాయంగా ముస్తాబైనప్పుడు దేహదారుఢ్యాన్ని ప్రదర్శించడానికి చాలామంది అమ్మాయిలు ఇష్టపడతారు. కానీ చిత్రం కాదు.. అది మోడ్రన్ డ్రస్ అయినా, చీర కట్టుకున్నా తన కండల్ని ప్రదర్శించడానికి ఏమాత్రం వెనకాడదు. కండలు తిరిగిన తన శరీరాకృతినే తన ప్రత్యేకతగా చెప్పుకొనే ఆమె.. ఎక్కడికెళ్లినా, ఏ దుస్తులు ధరించినా తన బాడీబిల్డింగ్ శరీరాకృతిని ప్రదర్శిస్తూ బాడీ పాజిటివిటీని చాటుతుంది. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేసే ఫొటోలు వైరలవు తుంటాయి. 'మన శరీరం.. మన ఇష్టం.. మనకు నచ్చినట్లుగా ఉంటే మనకు స్వేచ్ఛ ఉంది..' అని చెప్పే చిత్ర ఇక బైక్ రైడింగ్‌లోనూ పట్టున్న ఈ కండల రాణి, 'మహిళలు ఏ విషయంలోనూ పురుషులకు తీసిపోరు..' అని తన విజయాలతో నిరూపిస్తోంది.

**పట్టుచీరలో కండల దేహంతో!..**
ఓ బాడీబిల్డర్‌గా ఇటు మహిళల శక్తిసామర్థ్యాలు చాటుతూనే.. అటు ఈతరం అమ్మాయిల్లో బాడీ పాజిటివిటీని నింపుతున్న చిత్ర.. త్వరలోనే వివాహ బంధంలోకి అడుగు పెట్టేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే ఇటీవలే తన ఇష్టసఖుడు కిరణ్ రాజ్‌తో ఆమె నిశ్చితార్థం జరిగింది. ఆపై ప్రీ వెడ్డింగ్ ఫొటోషూట్ తీయించుకున్న ఈ బాడీబిల్డర్ బ్రైడ్.. ఈ ప్రత్యేక సందర్భం లోనూ తన దేహదారుఢ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఈ ఆలోచన తోనే పసుపు నీలం రంగులు కలగలిసిన కాంజీవరం పట్టు చీరను ఎంచుకోవచ్చు.. దీనికి జతగా స్ట్రాప్‌లెస్ బ్లౌజ్‌ను ధరించండి. మెడ నిండా బంగారు నగల్ని అలంకరించుకున్న ఆమె.. వడ్డాణం, పాపిడ బిళ్ల, చెవులకు జుంకాలతో తన లుక్‌ని హైలైట్ చేసింది. ఇక పెళ్లి జడ, తక్కువ మేకప్‌తో ముస్తాబైన చిత్రం.. తన కండల్ని ప్రదర్శించూ ఫొటోలకు పోజిచ్చింది. ఇవే ఫొటోల్ని ఇన్‌స్టాలో పంచు కున్న ఆమె.. ఫొటోషూట్‌లో నిండైన ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించింది. ఈ ఫొటోలు వైరల్‌గా మారడంతో చాలామంది సానుకూలంగా కనిపిస్తున్నారు. ఫిట్నెస్ క్వీన్, 'బాడీ పాజిటివిటీకి బ్రాండ్ అంబాసిడర్... అంటూ కొని యాడుతున్నారు. 'మీరెంతో అందంగా, యువరాణిలా కనిపిస్తున్నారు'టూ కామెంట్లు పెడుతున్నారు. □

# ఇంద్రధనుస్సు రంగులతో..

ఫ్యాషన్ ఫ్యాషన్



లోకంలోని వర్ణాలన్నీ మనమీద ముగ్గేసినట్లు ఉంటుంది. ఒకరికొకరు రంగులద్దుకుంటూ ఆడుతూపాడుతోంటే కాలమే ఆగినట్లుగా అనిపిస్తుంది. మనల్ని అంతలా ఉత్సాహపరిచేది నిజానికి వర్ణాలే. అవన్నీ ఒకచోట చేరి మనసుని ఉల్లాసపరుస్తాయి.అందుకే తెలియని శక్తేదో ఆవరించేసినట్లు అనిపిస్తుంది. వేడుకలను చిన్నా పెద్దా సంబరంగా జరుపుకోవడానికీ ఇదీ ఓ కారణమే. అందుకే ప్రింటెడ్ కలర్ డ్రెస్‌లు, చీరలను తెచ్చేసుకోండి. ప్రింటెడ్ అందాలు కొన్నైతే... షేడెడ్ రకాలు... అల్లికలను జోడించినవి ఉన్నాయి. వీటిని వేసుకుంటే ఇంద్రధనుస్సు రంగులన్నీ మనల్ని చుట్టేసినట్టే అనిపించడం ఖాయం. ఏ వేడుకకేనా అని కంగారుపడాల్సిన పనిలేదు. హరివిల్లు అందాలు... ఏ సందర్భానికైనా ఇట్టే అమరిపోగలవు. కొత్తదనం తేగలవు. మూడ్ని ఇట్టే మార్చేయగలవు. కాబట్టి, రోజుకు కాస్త రంగులద్దాలి అన్నప్పుడల్లా వీటిని ఆశ్రయించొచ్చు. ఇంకేం... మనసుకు నచ్చినదాన్ని ఇంటికి తెచ్చేసుకోండి మరి.
















# మకర్ చౌలా



కావలసినవి. కొత్త బియ్యం కప్పు, బెల్లంపొడి అర కప్పు, అరటిపండు 1, కొబ్బరికోరు పావు కప్పు, నువ్వులు 2 టేబుల్ స్పూన్లు, పాలు పావు కప్పు, నెయ్యి 2 చెంచాలు, కిస్మిస్, జీడిపప్పులు రెండూ కలిపి చారెడు, దానిమ్మ గింజలు చెంచా, యాపిల్ ముక్కలు కొద్దిగా వేయించాలి, నువ్వులను బంగారు రంగు వరకూ వచ్చేలా చేయాలి. పాలను బాగా మరిగించి పమంచాలి. బియ్యం కడిగి 20 నిమిషాలు నానబెట్టి ఉడికించాలి. అన్నం మెత్తగా పేస్టులా ఉండాలి. అందులో పాలు, బెల్లంపొడి, నువ్వులు, కొబ్బరికోరు, అరటిపండు, యాపిల్ ముక్కలు, దానిమ్మ గింజలు జతచేయాలి. ప్యాన్‌లో నెయ్యి వేడిచేసి కిస్మిస్, జీడిపప్పులను వేయించి మిశ్రమంలో కలపాలి. అంతే.. ఒడిశా ప్రాంతీయుల 'మకర్ చౌలా' రెడీ' □

# నోటి క్షయ

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది **నోటి ద్వారా వచ్చే క్షయవ్యాధి** కాబట్టి ఓరల్ ట్యూబర్ క్యులోసిస్ అని అంటారు. ఇది ఎక్స్‌ట్రా పల్మోనరీ టి.బి. వల్ల 25% మందిలో, తల, మెడ వ్యాధుల టి.బి వల్ల 10-35 మందిలో కన్పిస్తుంది. ఇది నోటితో సహా శరీరంలోని ఏదైనా భాగాన్ని ప్రభావితం చేసే దీర్ఘకాలిక అంటువ్యాధిని చెప్పవచ్చు. దీన్ని మొదట 1761లో మార్ గాగ్ని అనే శాస్త్రవేత్త గుర్తించాడు. తర్వాత 1893లో పరోటిడ్ లాలాజల గ్రంథికి వచ్చే టి.బిని డీపాలీ అనే శాస్త్రజ్ఞుడు గుర్తించడంతో నోటి క్షయగురించి ప్రపంచానికి తెలియవచ్చింది. ఇది అభివృద్ధి చెందని దేశాల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ఇది నాలుక కండరాల నిరోధకత, మందమైన ఎపిథిలియల్ కవరింగ్, సాప్రోఫైట్ ఉనికి వల్ల ఒక పట్టానా టి.బి. రాదు కాని ఇమ్యూనిటీని అణిచివేసేవి సూక్ష్మజీవుల తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల, గాయాలు, ఇరిటేషన్ వల్ల టి.బి. బాసిల్లై సూక్ష్మ జీవులు శ్లేష్మం నుంచి డామేజ్ కణజాలానికి చేరుతాయి. ఇది అరుదుగా నోటికుహ రానికి 0.5-1% మందిలో వస్తుంది. ఇది ఒకటిగా లేదా అనేకంగా ఉండవచ్చు. ఇది నొప్పితో కాని, నొప్పి లేకుండా ఇరెగ్యు లర్‌గా లేదా గుండ్రంగా నాలుక కొన భాగంలో, నాలుక మధ్యలో, నాలుక క్రింద, నాలుక చివర్లలో ఎక్కువగా కన్పిస్తుంది. ఎందుకంటే 50% మందిలో నాలుక ఎక్కువగా ఎఫెక్ట్ అవుతుంది. మిగిలిన వారిలో గొంతు, అహిలి, చిగుళ్ళు, దౌడ భాగం, లింఫ్ గ్రంధులు, బుగ్గల లోపల, టాన్సిల్స్, లాలా జల గ్రంథుల్లో చిన్న కాయలుగా, చీలికలు, పొక్కులు, గుర్లిలుగా అల్సర్స్, ట్యూబర్ క్యులోమా, గ్రాన్యు లోమాగా ఏర్పడతాయి. వీటి పరిమాణం 5-10 మి.మి. ఉండ చుట్టూ ఎర్రట వాపుతో కూడి ఉంటాయి. మొత్తం క్షయవ్యాధిలో వీరి శాతం 1.4% వుంటే, స్త్రీ పురుష నిష్పత్తిలో 4:1 ఉంటుంది. ఇది మధ్యవయస్కులో ముఖ్యంగా 50 సంవత్సరాలు దాటిన వారిలో వస్తుంది. ఇది ఈజిప్ట్, ఇండియా, చైనాలో ఎక్కువ అనే చెప్పాలి. **ప్రైమరీ ఓరల్ ట్యూబర్‌క్యులోసిస్ :** ఇది దీర్ఘకాలంపాటు నొప్పి లేకుండా చిగుళ్ళు, పెదవులు, చిరునాలుకపై ఉంటాయి. ఇవి అసాధారణమైనవే గాకుండా అరుదుగా వస్తాయి. ఇవి యుక్త వయస్కుల్లో ఎక్కువగా కన్పిస్తాయి. ఇవి హెచ్‌ఐవి రోగుల్లో ఎక్కువగా కన్పిస్తుంది. వీరిలో మెడ (సర్వైకల్)లోని లింఫ్ గ్రంథుల వాపు ఉంటుంది. **సెకండరీ ఓరల్ ట్యూబర్‌క్యులోసిస్ :** ఇవి సాధారణంగా తరుచుగా పల్మోనరీ డిసీజెస్ ఉన్నవారిలో నిదానంగా ఏర్పడతాయి. ఇది ముఖ్యంగా మధ్యవయస్కుల్లో, ముసలి వారిలో కన్పిస్తుంది. ఇది ట్రమాటిక్ అల్సర్ నుంచి కేన్సర్ వాపుగా క్రింది, పై దౌడ, నాలుక, చిగుళ్ళు, లాలాజల గ్రంథులకు వస్తుంది. ఇది గొంతు, లింఫ్ గ్రంధులు, చర్మం ఊపిరితిత్తులకి కూడా వ్యాపిస్తుంది. **కారణాలు :** ఇన్ఫెక్టెడ్ ఎండిఆర్ టి.బి. ఉన్నవారిలో పల్మోనరీ, ఎక్స్‌ట్రా టి.బి. ఉన్నవారిలో దగ్గినప్పుడు వచ్చే కఫం ఉమ్మి వేయకుండా మ్రింగడం వల్ల వచ్చే ఆటోఇన్ఫెక్షన్ వల్ల, రక్తం, లింఫాటిక్స్ ద్వారా, నోటి గాయాలు, నోటికి దెబ్బ తగిలిన, నోటి పరిశుభ్రత సరిగా లేక పోయినా, హైపర్ కెరటోసిస్, ఓరల్ మ్యూకోసా న్ఫ్లమేషన్, కోక్సిజెనిక్ స్టమటైటిస్, హెచ్‌ఐవి, హెర్పిస్ వంటి వైరల్ ఇన్ఫెక్షన్స్ వల్ల, పంటి చిగుళ్ళ, దౌడ వ్యాధుల వల్ల కూడా నోటి క్షయ వచ్చే ఆస్కారముంది. అంతే గాకుండా నోటి కాండిడాయసిస్, కంట్రోల్ కాని డయాబెటిస్ వల్ల, క్రానిక్ కెరటైటిస్, రీనల్ ఫెయిల్యూర్ వల్ల కూడా వస్తుంది. కార్టికోస్టీ రాయిడ్ థెరపీ, రేడియో థిరపీ తీసుకున్నవారిలో, ఎక్కువగా ఆంటిబయాటిక్స్, ఆంటి టిబి మందులు వాడిన వారిలో, ఈటింగ్ డిస్ ఆర్డర్స్ ఉన్నవారిలో, దీర్ఘకాలం పాటు ఇమ్యూనోసప్రెసివ్ డ్రగ్స్ తీసుకున్న రోగులు, నోటి మ్యూకోసైటిస్ ఉన్నవారిలో, విరిగిన, పదునైన దంతాల ఇరిటేషన్ వల్ల టి.బి. ఆస్టియో మయలైటిస్ ఆటోఇమ్యూన్ వ్యాధుల వల్ల, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల, పిప్పిపళ్ళు, పంటి అబ్సెస్, ఎగుడుదిగుడు పళ్ళు, పంటి శస్త్రచికిత్సలు, పంటి సిస్టులున్న వారిలో పెరిబండంటాల్ డిస్ట్రోఫీ ఉన్న వారిలో నోటి అపరిశుభ్రత, క్రానిక్ ఇన్ ఫ్లమేషన్ ఉన్నవారిలో, కలుషితమైన మైకోబాక్టీరియం బొవిస్ ఉన్న పాల ఉత్పత్తుల్ని తీసుకోవడం వంటి అనేక కారణాల వల్ల కూడా ఓరల్ టి.బి. ఇన్ఫెక్షన్ వస్తుంది. అంతేగాకుండా లవగాలు జింక్ ఫుడ్ ఎక్కువగా తీనేవారిలో కూడా ఓరల్ టి.బి. వచ్చే అవకాశముంది. □

# మెనోపాజ్‌లో అందంగా,,

ప్రతి మహిళ జీవితంలో మెనోపాజ్ తప్పనిసరి. దీనితో గర్భధారణ శక్తే కాదు అందమూ క్షీణిస్తుంది. అమ్మాయిల్లో అందం ఆత్మవిశ్వాసాన్ని కలిగించే అంశం. అది తగ్గొద్దంటే.. మహిళ జీవితంలో మూడో వంతు మెనోపాజ్ లోనే గడిచిపోతుం దట. ఈ సమయంలో ఈస్ట్రోజన్ స్థాయిలు తగ్గుతూ వస్తాయి. ఇది గర్భధారణకే కాదు.. చర్మం, కురుల ఆరోగ్యానికి తప్పనిసరి. అది తగ్గడంతోనే చర్మం పొడి బారడం. సాగేగుణం కోల్పోవడం మొదలవుతుంది. ఫలితమే చర్మం సాగడం, ముడతలు, గీతలు వంటివన్నీ, కురులూ కళను కోల్పోతాయి, రాలతాయి కూడా. పైగా అవాంఛిత రోమాలకు దారితీస్తాయి. పెరిగే బరువు అదనం. ఇన్ని మార్పులు... వీటిని తట్టుకోవడం చాలామంది మహిళలకు కష్టమవుతుంది. మార్పుని తట్టుకోవడం కష్టమే కానీ అది తప్పనిసరి. మనం చేయగలిగిందల్లా దానికి అడ్డుకట్ట వేయడమే. ఎంత క్రీములకు ప్రాధాన్యత ఇవ్వనివారైనా ఈ సమయంలో పట్టించు కోవాల్సిందే. జెంటిల్ క్లెన్సర్, రెటి నాయిడ్ క్రీములు, సన్‌స్క్రీన్ లను వాడటం ప్రారంభించాలి. ముఖ్యంగా వీటిల్లో పీహెచ్ తక్కువగా ఉండేలా చూసుకోవాలి. పైపై పూతలే చాలవు కదా! లోపలినుంచీ పోషణ కావాలి. ఈ సమయంలో ప్రొటీన్ని ఎక్కువగా తీసుకోవాలి. ఇది హార్మోనుల్లో మార్పుల కారణంగా చర్మం, జుట్టు, గోళ్లు, ఎముకలపై పడే దుష్ప్రభావాలకు అడ్డుకట్ట వేయగలదు. కురుల ఆరోగ్యానికి సాయపడే కెరటిన్ కూడా ఒకరకమైన ప్రొటీనే. దీనితోపాటు ఒమెగా 3 ఎక్కువగా ఉండే చేపలు, చియా, అవిసెలు, వాల్నాట్స్, యాంటీ ఆక్సిడెంట్లు లభించే ఆహారం స్ట్రాబెర్రీ, బ్లూఫెయిరీ, పాలకూర, క్యారెట్, టొమాటో, ఈస్ట్రోజనిని చేర్చిన సోయా, శనగలతోపాటు నాట్స్, ఆలివ్ ఆయిల్, విటమిన్ ఇ,నారింజ, కీర, పుచ్చకాయ వంటి హైడ్రేషన్‌లో పనీ అందించాలి. అన్నీ అందాన్ని కాపాడేవే ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. □



# శ్రీకృష్ణునితో హనుమంతుడు

ఆధ్యాత్మికం



త్రేతాయుగంలోని ఆంజనేయుడు, ద్వాపర యుగంలోని శ్రీకృష్ణుడు పలు మార్లు కలుసుకున్నారని. మనలో చాలా మందికి తెలియదు. ఒకసారి కృష్ణార్జునులు నదీ తీరానికి ఆవలికి వెళ్లారు. పార్థుడు కృష్ణా! శ్రీరాముడు గొప్ప విలువిద్య ప్రవీణుడు కదా! తన ధనుర్విద్యతో సముద్రంపై వారధి నిర్మించాల్సింది కదా! మరి వానరమూక సాయంతో చెట్లు, రాళ్లతో ఎందుకు వంతెన నిర్మింపజేశాడు? అనడిగాడు. పార్థ సారథి తన సహజ చిరునవ్వుతో 'నీ సందేహాన్ని తీర్చగల వాడు హనుమంతుడే' అంటూ ఆంజనేయుని స్మరించాడు. వెంటనే కపిశ్రేష్ఠుడు ప్రత్యక్షమయ్యాడు, అర్జునుని సంశయాన్ని తీర్చమని సూచించాడు శ్రీకృష్ణుడు. అప్పుడు అంజనీసుతుడు 'అర్జునా! బాణాలతో ఈ నదిపై వెంటనే వంతెన కట్టి చూపించు' అని అడగ్గా.. అర్జును డు నదిపై వారధి నిర్మించాడు. తక్షణం కపీంద్రుడు ఆకాశంలోకి ఎగిరి, ఆ వంతెన మీదికి దూకాడు. అది కాస్త విరిగిపోయింది. అది చూసిన అర్జునుడు మరిన్ని బాణాలతో బలోపేతమైన వారధిని నిర్మించాడు. ఈ మారు కూడా. మారుతి దాని మీదకు దుమికాడు. అది కూడా విరిగిపోయింది. చివరిసారిగా మరింత దృఢమైన వంతెన నిర్మిస్తానని, అది గనుక విరిగితే అగ్నిప్రవేశం చేస్తానని శపథం చేశాడు. అప్పుడు శ్రీకృష్ణుడు. జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ఈ మారు నిర్మించిన వంతెన కింద శ్రీకృష్ణ పరమాత్ముడు. కూర్మ రూపం దాల్చి ఆధారంగా నిలిచాడు. రాయబారంలో సంధి నిమిత్తం కౌరవుల దగ్గరకు వెళ్లినప్పుడు కృష్ణుడు పలికిన మాటల్ని తిరుపతి వేంకట కవులు రాశారు. అందులో 'జెండాపై కపిరాజు' అన్న పద్యం జనప్రియమైంది. దుర్యోధనుణ్ణి ఉద్దేశించి శ్రీకృష్ణుడు ధ్వజం మీద ఆంజనేయుణ్ణి ఉంచి, తెల్లని గుర్రాల్ని కట్టి. కొరడాతో నేను రథం నడుపుతున్నాను. దాని మీద భూమ్యాకాశాలు దద్దరిల్లే విధంగా వింటి వారిని సారిస్తూ, గాండీవాన్ని ధరించిన అర్జునుడు సైన్యాన్ని చీల్చి చెండాడాడు. అలాంటి పరిస్థితిలో నువ్వు సంధి కావాలని ఎంత మొర పెట్టుకున్నా పట్టించుకునే నాథుడు ఉండడు అంటూ హెచ్చరిస్తాడు. అలా మహాభారతం లో ఆంజనేయుడి ప్రస్తావన వస్తుంటుంది. □

# బరువు తగ్గాలా..



దొరదొర జామ కాయలను చూడగానే చటుక్కున కొరుక్కుని తినేయాలనిపిస్తుంది. పచ్చగా, చూడచక్కగా ఉంటే వీటిలో పోషకాలూ ఎక్కువే 'పేదవాడి యాపిల్'గా పిలిచే వీటిల్లో ఆరోగ్య ప్రయోజనాలెన్నో... ✦ వీటిలో విటమిన్‌సి ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి.. తరచూ అనారోగ్యాల బారిన పడకుండా కాపాడుతుంది. అంతేకాదు ఈ విటమిన్ తెల్లరక్తకణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. ✦ వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్ బారి నుంచి శరీరాన్ని కాపాడతాయి. క్యాన్సర్ పెరుగుదలను నిరోధిస్తుంది. ✦ వీటిల్లో ఉంటే అధిక పొటాషియం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గుండెపోటుకు గురికాకుండా సాయపడుతుంది. ఇది రక్తపోటును నియంత్రించడానికి తోడ్పడుతుంది. ✦ జామకాయల్లో ఉండే పోషకాలు రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సాయపడతాయి. ✦ ఎక్కువగా ఉండే పీచు పదార్థం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాదు మలబద్ధకాన్నీ పోగొడుతుంది. ✦ పీచు ఎక్కువగా ఉండటం వల్ల త్వరగా కడుపు నిండిన భావన కలుగుతుంది. అందువల్ల బరువు తగ్గాలనుకునేవారికి ఇవి సరైన ఎంపికకాగలవు. ✦ వీటిల్లో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు వృద్ధాప్య లక్షణాలను ఆలస్యం చేస్తాయి. □




# రూ.కోట్ల గని ఐపిఎల్

**• వరల్డ్‌లోనే అత్యంత ఖరీదైన టోర్నీ • రూ.90 వేల కోట్లు దాటిన బ్రాండ్ వాల్యూ**

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 సీజన్ ఈ నెల 22 నుంచి ప్రారంభమవుతుంది. ఈ ఐపిఎల్ గురించి భారత్‌లోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. దీంతో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన లీగ్‌లో రెండవదిగా గుర్తింపు తెచ్చుకుంది. దీని బ్రాండ్ వాల్యూ 18 ఏళ్లలో రూ.90 వేల కోట్లు దాటడం విశేషం. 2008లో ప్రారంభమైన ఈ టి20 లీగ్ బ్రాండ్ విలువ రోజురోజుకూ పెరుగుతూ, ఇప్పుడు దాని విలువ 433 శాతం పెరిగింది. ఇది క్రికెట్‌ను మాత్రమే కాకుండా అనేక ఇతర క్రీడల ప్రసిద్ధ లీగ్‌లను కూడా ఓడించి ప్రపంచంలోని అగ్రశ్రేణి లీగ్‌లలో ఒకటిగా పేరుగాంచడమే ఇందుకు కారణం. 2008లో ఐపీఎల్ ప్రారంభమైనప్పుడు, ఈ లీగ్ విలువ దాదాపు రూ.2,900 కోట్లు. ఇందులో 8 జట్లు ఉన్నాయి. 2022 సంవత్సరం నుంచి ఐపిఎల్‌లో 10 జట్లకు పెరిగాయి. ఏర్పాటైన రెండు కొత్త జట్ల ఖర్చు సంవత్సరానికి రూ.1,275 కోట్లు. దీని కారణంగా ఐపిఎల్ బ్రాండ్ విలువ ప్రతీ ఏడాది పెరుగుతూ ఇప్పుడు 10.7 బిలియన్ డాలర్లకు (90 వేల కోట్ల రూపాయలు) చేరుకుంది. ఈ కారణంగా ఐపీఎల్ ప్రపంచంలోనే రెండవ అత్యంత ఖరీదైన లీగ్‌గా మారింది. ఇది అమెరికా నేషనల్ ఫుట్‌బాల్ లీగ్ (ఎన్ఎఫ్ఎల్) తర్వాత నిలిచింది. దాని విలువ దాదాపు 18 బిలియన్ డాలర్లు (లక్షకోట్ల రూపాయలకు పైగా). ఇందులో 32 జట్లు పాల్గొంటాయి. ఇక 2023 నుంచి 2028 వరకు ఐపీఎల్ మీడియా హక్కులను బీసీసీఐ రూ.48,391 కోట్లకు విక్రయించింది. దీనివల్ల బిసిసిఐ ఒక ఐపిఎల్ మ్యాచ్ ద్వారా దాదాపు రూ.119 కోట్లు సంపాదిస్తుంది. ఇది జర్మనీలో జరిగే ఎన్‌బీఏ, ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్, బుండెస్లిగా ఫుట్‌బాల్ వంటి లీగ్‌ల కంటే ఎక్కువ. ఇప్పటివరకు ఐపీఎల్‌తో పోటీ పడగల ఏకైక లీగ్ ఎన్ఎఫ్ఎల్. ఇక్కడ ఒక మ్యాచ్ సంపాదన ఐపీఎల్ కంటే ఎక్కువ. 2022 నుంచి 2033 వరకు జరిగిన ఒప్పందం ప్రకారం ఎన్ఎఫ్ఎల్‌లో ఒక మ్యాచ్ సంపాదన 36మిలియన్లు (అంటేదాదాపు రూ.300 కోట్లు). కాగా ఐపీఎల్ ఆడుతున్న 10 ఫ్రాంచైజీ జట్లలో, 2009సంవత్సరంలో అందులో పాల్గొన్న ఎనిమిది జట్ల విలువ 67 మిలియన్లుగా ఉండేది. అది ఇప్పుడు 2022 నాటికి 1.04 బిలియన్లకు పెరిగిందని ఫోర్బ్స్ తెలిపింది. ఈ విధంగా, ఐపీఎల్ జట్ల బ్రాండ్ విలువ 24 శాతం పెరిగింది. 2023, 2024 మధ్య, జట్టు బ్రాండ్ విలువ 13 శాతం పెరిగింది. ఇది సగటున 12 బిలియన్ డాలర్లు (రూ.1200 కోట్లు) పెరిగింది.

విడివిడి గురించి మాట్లాడుకుంటే, ఆ జట్ల సగటు బ్రాండ్ విలువ సంవత్సరానికి 15 శాతం పెరుగుతోంది. దాని విలువ 5.93 బిలియన్ డాలర్లు (సుమారు రూ.5 లక్షల కోట్లు). చెన్నై సూపర్ కింగ్స్ ఐపీఎల్‌లో అత్యధిక బ్రాండ్ విలువను కలిగి ఉంది. ఇది దాదాపు 231 మిలియన్ డాలర్లు (సుమారు రూ.2 లక్షల కోట్లు). ఆ తర్వాత బెంగళూరు జట్టు వస్తుంది. దాని విలువ దాదాపు 227 మిలియన్ డాలర్లుగా ఉంది




## నేషనల్ మహిళల హాకీలో..
# ఛాంపియన్‌గా జార్ఖండ్
## హర్యానాపై 4-3 గోల్స్ తేడాతో విక్టరీ

**న్యూఢిల్లీ:** ఎట్టకేలకు జార్ఖండ్ మహిళల హాకీ జట్టు అనుకున్నది సాధించింది. తొలిసారి జాతీయ సీనియర్ మహిళల చాంపియన్‌షిప్ విజేతగా అవతరించింది. షూటౌట్ వరకు కొనసాగిన టైటిల్ సమరంలో అల్బెలా రాణి టొప్పో నాయకత్వంలోని జార్ఖండ్ జట్టు 4-3 గోల్స్ తేడాతో డిఫెండింగ్ చాంపియన్ హర్యానా జట్టును ఓడించింది. పంచ్‌కులాలో హరియాణాతో జరిగిన ఫైనల్లో నిర్ణీత సమయం ముగిసేసరికి రెండు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. హరియాణా తరఫున కెప్టెన్ రాణి (42వ నిమిషంలో), జార్ఖండ్ తరఫున ప్రమోదిని లాక్రా (44వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. దీంతో స్కోర్లు సమం కావడంతో విజేతను నిర్ణయించేందుకు షూటౌట్ నిర్వహించారు. ఈ షూటౌట్‌లో జార్ఖండ్ తరఫున రజని కెర్కెట్టా, నిరాలి కుజుర్, బినిమా ధన్, అల్బెలా రాణి టొప్పో సఫలం కాగా, ష్యామీ బారా విఫలమైంది. హర్యానా తరఫున సోనమ్, కెప్టెన్ రాణి గురి తప్పగా, పింకీ, అన్ను, మనీషా సఫలమయ్యారు. జార్ఖండ్ గోల్‌కీపర్ అంజలి బింజియా హరియాణా ప్లేయర్ల రెండు షాట్లను నిలువరించి తమ జట్టుకు తొలిసారి టైటిల్ దక్కడంలో కీలకపాత్ర పోషించింది. మరోవైపు మిజోరం జట్టు తొలిసారి మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఈ మూడో స్థానంకోసం జరిగిన మ్యాచ్‌లో మిజోరం జట్టు 2-1 గోల్స్ తేడాతో మహారాష్ట్ర జట్టును ఓడించింది. ఇక మహిళల విభాగంలో రైల్వేస్ జట్టు అత్యధికంగా 8 సార్లు టైటిల్ దక్కించుకోగా, హర్యానా (3సార్లు) రెండో స్థానంలో ఉంది. మధ్యప్రదేశ్ రెండు సార్లు టైటిల్ను గెలవగా, ఒడిశా, జార్ఖండ్ ఒక్కోసారి జాతీయ టైటిల్‌ను సొంతం చేసుకున్నాయి.



# టెన్నిస్ టోర్నీలో పోరాడి ఓడిన బాంబ్రీ

**న్యూఢిల్లీ:** ఇండియన్ వెల్స్ మాస్టర్స్-1000 టెన్నిస్ టోర్నీలో ఇండో, స్వీడన్ ద్వయం పోరాటం ముగిసింది. భారత డబుల్స్ స్టార్ యూకీ బాంబ్రీ జోడీ పరాజయం చెందింది. కాలిఫోర్నియాలో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో యూకీబాంబ్రీ (భారత్)-ఆంద్రీ గొరాన్సన్ (స్వీడన్) ద్వయం 6-7 (5/7), 6-3, 8-10తో సూపర్ టైబ్రేక్‌లో ఫెర్నాండో రాంబోలి (బ్రెజిబ్రెల్)-జాన్ ప్యాట్రిక్ స్మిత్ (ఆస్ట్రేలియా) జంట చేతిలో పోరాడి ఓడిపోయింది.

1 గంట 48 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో యూకీ-గొరాన్సన్ ఏడు ఏస్లు సంధించి, ఆరు డబుల్ ఫాల్టులు చేశారు. తమ సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్స్ చేశారు. యూకీ-గొరాన్సన్‌లకు 65 వేల డాలర్ల (రూ.56 లక్షల 67 వేలు) ప్రైజ్ మనీతో పాటు, 180 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. కెరీర్లో తొలిసారి మాస్టర్స్ సిరీస్ టోర్నీలో ఆడిన యూకీ తాజా ప్రదర్శనతో రెండు స్థానాలు మెరుగుపర్చుకొని 37వ ర్యాంక్‌కు చేరుకుంటాడు.

## మహిళల ప్రీమియర్ లీగ్‌లో...
# ఫైనల్స్‌కు ముంబై ఇండియన్స్
## 47 పరుగుల తేడాతో గుజరాత్ జెయింట్స్ ఔట్
## నేడే ఢిల్లీ క్యాపిటల్స్‌తో తుది పోరు



**న్యూఢిల్లీ:** ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2025 చివరి దశకు చేరుకుంది. ఇందులో భాగంగా ముంబై ఇండియన్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య తాజాగా ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని ముంబై జట్టు గుజరాత్‌ను దారుణంగా ఓడించి ఈ టోర్నీలో రెండోసారి ఫైనల్‌కు చేరుకుంది. దీంతో ఈ నెల 15న జరిగే ఫైనల్ పోరులో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఈ ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై 20 ఓవర్లలో 213 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా గుజరాత్ జట్టు 19.2 ఓవర్లలో 166 పరుగులకు కుప్పకూలింది. 47 పరుగుల తేడాతో ఓటమి చెందిన ఛాంపియన్ కావాలనే ఆ టీం కలచెదిరిపోయింది. ఆష్లే గార్డనర్ కెప్టెన్సీలోని గుజరాత్ జట్టు తొలిసారి ఫైనల్‌కు చేరుకోవాలనే ఆశతో మ్యాచ్‌లోకి అడుగుపెట్టింది. కానీ హేలీ మాథ్యూస్ ఒక్కరే మొత్తం జట్టు విజయం బాధ్యతలను తన భుజాల మీదకు ఎత్తుకున్నారు. బ్యాటింగులోనూ, బౌలింగులోనూ రాణించి గుజరాత్ జట్టును ఓడించింది. మొదట బ్యాటింగ్ చేస్తున్నప్పుడు హేలీ కేవలం 50 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్లతో 77 పరుగులు చేశారు. ఆ తర్వాత బౌలింగ్ చేస్తూ 3.2 ఓవర్లలో 32 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టింది. అలాగే అమేలియా కార్ 4 ఓవర్లలో 28 పరుగులకు 2 వికెట్లు పడగొట్టింది. షబ్నమ్ ఇస్మాయిల్ 4 ఓవర్లలో 35 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టింది. నాట్ సెవార్డ్ బ్రంట్ కూడా 4 ఓవర్లు బౌలింగ్ చేసి 31 పరుగులకు 1 వికెట్ తీసుకుంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, నాట్ సీవర్ బ్రంట్ కూడా బ్యాటింగ్‌లో తమ బలాన్ని చూపించారు. హర్మన్‌ప్రీత్ 12 బంతుల్లో 300 స్ట్రైక్ రేట్‌తో 36 పరుగులు చేసి వేగంగా రాణించింది.


తను 4 సిక్సర్లు, 2 ఫోర్లు కొట్టింది. బ్రంట్ 41 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 186 స్ట్రైక్ రేట్‌తో 77 పరుగులుచేసింది. వారిద్దరి ఇన్నింగ్స్‌ల కారణంగానే ముంబై 213 పరుగుల స్కోరును చేరుకోగలిగింది. 214 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో గుజరాత్ తొలి ఓవర్లోనే బెత్ మూనీ వికెట్ కోల్పోయింది. దీని తర్వాత, 5వ ఓవర్లో హర్లీన్ డియోల్ కూడా 9 బంతుల్లో 8 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చింది. ఆరోఓవర్లో, కెప్టెన్ ఆష్లే గార్డనర్ హేలీ మాథ్యూస్ చేతిలో పడింది. ఆవిధంగా పవర్ ప్లేలో 3కీలకమైన వికెట్లుకోల్పోయిన తర్వాత, గుజరాత్ ఒత్తిడిలోకి పడింది. మిగిలిన బ్యాట్స్‌మెన్ కూడా వెంటవెంటనే అవుట్ అయ్యారు. ఓపెనర్ డేనియల్ గిబ్సన్ 24 బంతుల్లో 34 పరుగులు చేసింది. మిడిల్ ఆర్డర్‌లో ఫోబ్ లిచ్‌ఫీల్డ్ 20 బంతుల్లో 31 పరుగులు, భారతి ఫుల్మాలి 20 బంతుల్లో 30 పరుగులు అందించారు. వీరుతప్ప మరెవరూ పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. క్రమం తప్పకుండా వికెట్లు పడిపోతూనే ఉన్నాయి. దీని ఫలితంగా మొత్తం జట్టు 166 పరుగులకు ఆలౌట్ అయింది.

# మాస్టర్స్ లీగ్‌లో.. టైటిల్ పోరుకు భారత్

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ మాస్టర్స్ లీగ్-2025 సెమీస్‌లో భారత జట్టు అదర గొట్టింది. ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించి ఫైనల్లో అడుగుపెట్టింది. రాయ్పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఇండియా కంగారూలపై ఏకంగా 94 పరుగుల తేడాతోవిజయం సాధించింది. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన భారత స్పిన్నర్ షాబాజ్ నదీమ్ ప్లేయర్ ఆఫ్ దిమ్యాచ్‌గా నిలిచాడు. వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో ఈ సెమీ ఫైనల్లో ఇండియా ఆసీస్ తలపడ్డాయి. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 220 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ అంబటి రాయుడు (5) విఫలం కాగా, మరో ఓపెనర్, కెప్టెన్ సచిన్ టెండుల్కర్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 30 బంతుల్లో 7 ఫోర్ల సాయంతో 42 పరుగులు సాధించాడు. మిగిలిన వాళ్లలో యువరాజ్ సింగ్ 30 బంతుల్లో 59 పరుగులు చేసి దుమ్మురేపగా, స్టువర్ట్ బిన్నీ 21 బంతుల్లో 36 పరుగులు సాధించాడు. యూసఫ్ పఠాన్ 10 బంతులు ఎదుర్కొని 23 రన్స్ చేయగా, అతడి సోదరుడు ఇర్ఫాన్ పఠాన్ (7 బంతుల్లో 19 నాటౌట్) కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఇక భారత్ విధించిన 221 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 126 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్, ఓపెనర్ షేన్ వాట్సన్(5) పూర్తిగా నిరాశపరచగా, షాన్ మార్ష్, బెన్ డంక్ చెరో 21 పరుగులు చేశారు. మిగతా వాళ్లలో నాథన్ రీర్డాన్ (21), బెన్ కట్టింగ్ (39) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. భారత బౌలర్లలో స్పిన్నర్ షాబాజ్ నదీమ్ ఏకంగా 4 వికెట్లు కూల్చి ఆసీస్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించాడు. 4 ఓవర్ల బౌలింగ్ కోటా పూర్తిచేసి కేవలం 15 పరుగులే ఇచ్చాడు. మిగతా వారిలో పేసర్లు వినయ్ కుమార్ (2/10), ఇర్ఫాన్ పఠాన్ (2/31) రెండేసి వికెట్లు దక్కించుకోగా, బిన్నీ ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. స్పిన్ బౌలర్ పవన్ నేగి 3 ఓవర్లలో 13 రన్స్ ఇచ్చి ఒక వికెట్ తీశాడు. కాగా ఇండియా బౌలర్ల విజృంభణ కారణంగా ఆస్ట్రేలియా 18.1 ఓవర్లలో 126 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఫలితంగా 94 పరుగులతో ఘన విజయం సాధించిన ఇండియా ఫైనల్‌కు దూసుకువెళ్లింది.

# ట్రంప్ నిర్ణయాలతో షేర్ మార్కెట్లు విధ్వంసం

**వాషింగ్టన్, మార్చి 14:** అమెరికా స్టాక్ మార్కెట్ భారీ పతనం చవిచూసింది. ఎస్అండ్‌పి500 దిద్దుబాటులో ఉందని తేటతెల్లమైంది. విస్తరిస్తున్న టారిఫ్ యుద్ధం, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, మాంద్యంపై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. టెక్ టెక్ సంబంధిత మెగాకాప్ షేర్లలో విస్తృత అమ్మకాలు నాస్‌డాక్‌ను దాదాపు రెండు శాతం దిగజార్చాయి. మూడు ప్రధాన అమెరికా స్టాక్ సూచీలు పతనం అయ్యాయి. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 537.36 పాయింట్లు లేదా 1.30శాతం తగ్గి 40,813.57 వద్ద ఎస్అండ్‌పి500 7.78 పాయింట్లు లేదా 1.39శాతం తగ్గి 5,521.52 వద్ద నాస్‌డాక్ కంపోజిట్ 345.44 పాయింట్లు లేదా 1.96 శాతం తగ్గి 17,303.01 దగ్గర ముగిశాయి. ఎస్ అండ్ పి500లో 11 ప్రధాన రంగాల్లో యుటిలిటీస్ మినహా మిగిలినవన్నీ నష్టాలతో ముగిశాయి. కమ్యూనికేషన్ సర్వీసెస్, కన్స్యూమర్ స్టాక్స్ విచక్షణారహితంగా అత్యధికంగా పడిపోయాయి. ఇంటెల్ షేర్లు 14.6శాతం పెరిగాయి. అడోబ్ షేరు ధర 13.9 శాతం పడిపోయింది. డాలర్ జనరల్ షేర్లు 6.8శాతం పెరిగాయి. టెస్లా స్టాక్ ధర 3శాతం తగ్గింది. నివిడియా షేర్ ధర 0.14శాతం తగ్గింది. ఆపిల్ షేర్లు 3.36శాతం పడిపోయాయి. అమెజాన్ స్టాక్ 2.51శాతం తగ్గింది. ఫిబ్రవరి 19 నుంచి ఎస్అండ్‌పి500 10.1శాతం పడిపోయింది. అప్పటినుంచి ఈ సూచి దిద్దుబాటులో ఉందని నిరూపితం అయ్యింది. అమెరికా ఆర్థిక ఆరోగ్యం బారోమీటర్‌గా భావించే డౌజోన్స్ ట్రాన్స్‌పోర్టేషన్ సూచి, నవంబర్ 25న నమోదు అయిన రికార్డు క్లోజింగ్ నుంచి ఇప్పటి వరకు 18.9శాతం పతనం అయ్యింది. ఈ స్థాయి కంటే 20శాతం లేదా అంతకంటే ఎక్కువ తగ్గుదల ఆ సూచి బేర్ మార్కెట్లలో ఉందని ధ్రువీకరిస్తుంది.



ఐరోపా యూనియన్ ఉక్కు, అల్యూమినియంపై అమెరికా విధించిన సర్వసాధారణ టారిఫ్‌లకు ప్రతిస్పందనగా అమెరికన్ విస్కీ ఎగుమతులపై 50శాతం పన్ను విధించింది. దీనికి ప్రతిస్పందనగా అధ్యక్షుడు ట్రంప్ ఐరోపా వైన్, మద్యాల దిగుమతులపై 200శాతం టారిఫ్ విధించనున్నట్లు బెదిరించారు. మార్చి 11-12 తేదీల్లో అమెరికన్లతో నిర్వహించిన రాయిటర్స్ ఇప్సోస్ సర్వేలో 57శాతం మంది ట్రంప్ చర్యలు చాలా అస్థిరంగా ఉన్నాయని, 53శాతం మంది టారిఫ్ యుద్ధం మంచి కంటే హానీ చేస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు.

# క్రిజాక్ ఐపిఒకు సెబి గ్రీన్ సిగ్నల్

**ముంబై, మార్చి 14:** ఒక కంపెనీ మొదటిసారిగా షేర్స్ సాధారణ ప్రజలకు జారీ చేసినప్పుడు దాన్ని ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ అంటారు అంటే ఐపిఒ. కంపెనీలు వ్యాపారాన్ని విస్తరించుకోవడానికి అలాగే వాటి ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి ఐపిఒలను ఆశ్రయిస్తాయి. మార్కెట్ నుండి లోన్ తీసుకోవడానికి బదులుగా చాలా కంపెనీలు కొన్ని వాటాలను ప్రజలకు అమ్మడం ద్వారా లేదా కొత్త షేర్స్ జారీ చేయడం ద్వారా డబ్బును సేకరిస్తాయి. అయితే త్వరలో మీకు క్రిజాక్ లిమిటెడ్ ఐపిఒలో పెట్టుబడి పెట్టే అవకాశం లభించనుంది. ఎందుకంటే ఈ కంపెనీ ఐపిఒను సెబి ఆమోదించింది. క్రిజాక్ లిమిటెడ్ రూ.1,000 కోట్ల విలువైన ఐపిఒకు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) నుండి ఆమోదం పొందింది. ఈ ఇష్యూ పూర్తిగా ఒఎఫ్ఎస్ రూపంలో ఉంది. పింకీ అగర్వాల్ రూ.841 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయిస్తుండగా, మనీష్ అగర్వాల్ రూ.159 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను ఒఎఫ్ఎస్ ద్వారా విక్రయిస్తారు. డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ప్రకారం, ఇందులో ఎటువంటి కొత్త ఇష్యూలు ఉండవు. ఈక్విరస్ కేపిటల్ అలాగే ఆనంద్ రతి అడ్వైజర్స్ ఈ ఇష్యూకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తారు. రూ.2 ఫేస్ వాల్యూ ఉన్న ఐపిఒలో రూ.1,000 కోట్ల వరకు ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్ఎస్) ఉంటుంది. కోల్‌కతాకు చెందిన క్రిజాక్ లిమిటెడ్ యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, రిపబ్లిక్‌ఆఫ్ ఐర్లాండ్, ఆస్ట్రేలియా ఇంకా న్యూజిలాండ్ (ఎఎన్‌జెడ్)లలో ఉన్నత చదువుల కోసం స్టూడెంట్ రిక్రూట్మెంట్ సొల్యూషన్ అందిస్తుంది. ఈ కంపెనీ ఇప్పటివరకు 3.82లక్షలకు పైగా అప్లికేషన్స్ ప్రాసెస్ చేసింది. దీనితో పాటు, 140కిపైగా ప్రపంచ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం చేసుకుంది. మార్చి 2024లో ఐపిఒ కోసం క్రిజాక్ సెబీకి డాకుమెంట్స్ సమర్పించింది. సెబి వాటిని జూలైలో తిరిగి ఇచ్చింది. దీని తరువాత కంపెనీ మళ్ళీ నవంబర్ 2024లో డాకుమెంట్స్ సమర్పించింది. ఆ తరువాత సెబి 4 మార్చి 2025న ఒక పరిశీలన లేఖను జారీ చేసింది. అంటే ఇప్పుడు కంపెనీకి ఐపిఒ తీసుకురావడానికి అనుమతి లభించింది. క్రిజాక్ లిమిటెడ్ కంపెనీ ఆర్థిక పర్ఫార్మెన్స్ 2023లో క్రిజాక్ ఆపరేషనల్ కన్సాలిడేటెడ్ రెవెన్యూ 79.5 శాతం పెరిగి రూ.472.97 కోట్లకు చేరుకుంది.




# 24, 25న యథావిధిగా బ్యాంకుల సమ్మె

**న్యూఢిల్లీ, మార్చి 14:** బ్యాంకు ఉద్యోగులు తమ డిమాండ్లు నెరవేర్చాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్స్‌తో (ఐబిఎ) జరిగిన చర్చలు విఫలమయ్యాయని బ్యాంకు యూనియన్లు (యుఎఫ్‌బియు) తెలిపాయి. దీంతో ప్రణాళిక ప్రకారం మార్చి 24-25 తేదీల్లో యథావిధిగా సమ్మె జరుగుతుందని స్పష్టం చేశాయి. ఐబిఎతో జరిగిన సమావేశంలో అన్ని కేడర్లలో నియామకాలు, ఐదు రోజుల పని దినాలు వంటి సమస్యల్ని యుఎఫ్‌బియు సభ్యులు లేవనెత్తారు. వీటిపై జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఈ సమస్యలపై ఎటువంటి పరిష్కారం లభించలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంకు ఎంప్లాయీస్ (ఎన్‌సిబిఇ) జనరల్ సెక్రటరీ ఎల్.చంద్రశేఖర్ అన్నారు. అందుకే ముందు ప్రకటించి నట్లుగానే రెండు రోజుల పాటు సమ్మె ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టుల్ని భర్తీ చేయడం వంటి డిమాండ్లతో యుఎఫ్‌బియు తొలుత సమ్మెను ప్రకటించింది. ఉద్యోగుల పనితీరుపై సమీక్షలు, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలకు సంబంధించి ఇటీవల భారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని కూడా ఈ యూనియన్లు కోరుతున్నాయి. ఇటువంటి చర్యలు ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తాయని ఆరోపిస్తున్నాయి.




# స్టార్‌లింక్ ఎంట్రీకి భారత్ కఠిన షరతులు!

## వాణిజ్యం

**వాషింగ్టన్, మార్చి 14:** శాటిలైట్ ఇంటర్నెట్ సేవల కోసం అపర కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో దేశీయ అగ్రగామి టెలికాం సంస్థలు ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో మరికొద్ది రోజుల్లో భారత్‌లో స్టార్‌లింక్ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీని ఎంట్రీకి కేంద్ర ప్రభుత్వం కొన్ని కఠిన షరతులు విధించినట్లు తాజా కథనాల సమాచారం. ఇక్కడ సేవలు అందించాలంటే దేశంలో కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని కేంద్రం స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఓ కథనం వెల్లడయింది. సున్నిత, సమస్యాత్మక ప్రాంతాల్లో కమ్యూనికేషన్ వ్యవస్థను కొనసాగించడం, నిలిపివేయడానికి వీలుఉండాలా భారత్‌లోనే కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని కేంద్రం కండీషన్ పెట్టినట్లు తెలుస్తోంది. ఈ సెంటర్ అందుబాటులో ఉంటే శాంతిభద్రతల సమస్య తలెత్తిన సమయంలో తక్షణమేచర్యలు తీసుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. "శాంతిభద్రతలు చేయి దాటిపోయేలా ఉన్నప్పుడు అమెరికాలో ఉన్న స్టార్‌లింక్ ప్రధాన కార్యాలయం తలుపు కొట్టాల్సిన అవసరం లేకుండా స్వదేశంలోనే మేం నిర్ణయాలు తీసుకునే పరిస్థితులు ఉండాలి" అని కేంద్ర వర్గాలు చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. దీంతోపాటు విపత్తు నిర్వహణ, ప్రజా భద్రత వంటి అత్యవసర పరిస్థితుల్లో అధికారిక మార్గాల ద్వారా దర్యాప్తు ఏజెన్సీలు.. ఆయా టెలికాం సర్వీస్‌లను తాత్కాలికంగా తమ నియంత్రణలోకి తీసుకుని కాల్స్‌ను యాక్సెస్ చేసుకునేలా సెక్యూరిటీ అనుమతులు ఉండాలని కేంద్రం స్పష్టంచేసినట్లు తెలుస్తోంది. ఇందులో కొత్త నిబంధనేదీ లేదని, ప్రస్తుతం జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి నెట్‌వర్క్‌లు కూడా దీనికి కట్టుబడి ఉన్నాయని ప్రభుత్వం చెప్పింది. ఈ నిబంధనలపై స్టార్‌లింక్ కంపెనీ కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. వీటిపై త్వరలోనే తమ అభిప్రాయాన్ని చెబుతామని కంపెనీ తెలియజేసింది. భారత్‌లో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించడం కోసం అనుమతులు కోరుతూ ఇప్పటికే స్టార్‌లింక్ కేంద్ర ప్రభుత్వం వద్ద దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే.



# ఐపిఒకు పరదీప్ పరివాహన్

**ముంబై, మార్చి 14:** ఎస్ఎమ్ఈ ఐపీవో పరదీప్ పరివాహన్ కంపెనీ వాస్తవానికి కంపెనీ ఎండ్‌టు ఎండ్ లాజిస్టిక్స్ సర్వీస్ అందించే వ్యాపారంలో కొనసాగుతోంది. ఈ ఐపీవో ద్వారా కంపెనీ దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.45 కోట్లు సేకరించాలని ప్లాన్ చేస్తోంది. సాధారణ పెట్టుబడిదారులకు మార్చి 17 నుంచి మార్చి19 వరకు అందుబాటులో ఉండనుంది. దీనికోసం కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.9398గా ప్రకటించింది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపీవో లాట్ పరిమాణాన్ని 1,200 షేర్లుగా ప్రకటించింది. దీంతో ఎవరైనా ఇన్వెస్టర్ కంపెనీ షేర్లలో పెట్టుబడిపెట్టడానికి కనీసం రూ.1,17,600 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంది. ఐపీవోలో షేర్ల కేటాయింపు ఈనెల 20న జరగనుందని తెలుస్తోంది. అలాగే కంపెనీ షేర్లు బీఎస్ఈ ఎస్ఎమ్ఈ కేటగిరీలో మార్చి 24న అరంగేట్రం జరగవచ్చని తెలుస్తోంది. కంపెనీ ఐపీవోలో 45.78 లక్షల షేర్లను జారీ చేయాలని ప్లాన్ చేసింది. కంపెనీ తాజా ఐపీవో ద్వారా సమీకరించిన మొత్తాన్ని వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ఖర్చుల కోసం వినియోగించాలని నిర్ణయించింది. ఆవిష్కరణలలో పెట్టుబడితో పాటు సేవలను విస్తరించటానికి ఉపయోగించాలని నిర్ణయించింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐపీవోలో బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లలో షేర్లు పొందని వ్యక్తులకు సొమ్ము వాపసు మార్చి 21న ఉండొచ్చని తెలుస్తోంది. వాస్తవానికి 2000 సంవత్సరంలో స్థాపించబడిన కంపెనీ ఒడిశా కేంద్రంగా పనిచేస్తోంది. కంపెనీ కార్గో హ్యాండ్లింగ్, పోర్ట్ కార్యకలాపాలు, ఇంటర్ పోర్ట్ రవాణా, దిగుమతి కార్గో నిర్వహణ మొదలైన సేవలను అందిస్తోంది. 2014ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.211 కోట్లఆదాయం,రూ.15 కోట్ల నికరలాభాన్ని సాధించింది.




# యూట్యూబ్ నుంచి కంటెంట్ తొలగించనున్న జియోస్టార్!

**న్యూఢిల్లీ, మార్చి 14:** ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియోస్టార్ తన యూజర్లను పెంచుకొనే ప్రయత్నాలు మొదలుపెట్టింది. సబ్‌స్క్రైబర్ల సంఖ్య తగ్గకుండా చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా కీలక నిర్ణయం తీసుకోనుంది. వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ నుంచి తమ కంటెంట్‌ను తొలగించేందుకు సిద్ధమవుతోందని సమాచారం. సంబంధిత వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.సబ్‌స్క్రైబర్లను పెంచుకొనే వ్యూహంలో భాగంగా యూట్యూబ్ వేదికగా ఇప్పటివరకు అందించిన వినోదాత్మక కంటెంట్‌ను తొలగించాలని జియోస్టార్ చూస్తున్నట్లు తెలుస్తోంది. మే1 నుంచి ఈ నిర్ణయాన్ని అమలుచేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. అయితే ఈ విషయంపై సంస్థ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. జియో సినిమా, డిస్నీ+ హాట్‌స్టార్ విలీనం తర్వాత ఈ జాయింట్ వెంచర్ తీసుకోనున్న రెండో చర్య కానుంది. రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18, స్టార్‌ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విలీనం తర్వాత 'జియోస్టార్' పేరిట ఈ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేశాయి. వీటి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లైన జియో సినిమా, డిస్నీ+ హాట్‌స్టార్‌ను కూడా ఒకే వేదిక పైకి తీసుకొచ్చాయి. 'జియో హాట్‌స్టార్' పేరుతో సంయుక్త సేవల్ని అందిస్తున్నాయి. విలీనానికి ముందు రెండు సంవత్సరాల పాటు క్రీడలతో సహా ప్రీమియం కంటెంట్‌ను హాట్‌స్టార్ ఉచితంగా అందించేది. విలీనం తర్వాత ఆ సదుపాయాన్ని తొలగించింది. సబ్‌స్క్రిప్షన్ ప్లాన్లు తీసుకొచ్చింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.